ఆదివారం
గత వారం పత్రికలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం
fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam


5-8-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 187 పేజీలు: 12 వెల: 6.50

బంగ్లాదేశ్‌లో మళ్లీ కోటా మంటలు..

2029లోనూ అధికారం ఎన్డీయేదే: అమిత్‌షా

5లో

# అమరావతితో 4 రోడ్లకు లింక్



**● రాజధానిలోని ఇ-11, ఇ-13 రోడ్లు, చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారితో అనుసంధానం ● ఇ-5, ఇ-15 రోడ్లకు కూడా జాతీయ రహదారితో లింక్: సిఎం చంద్రబాబు ● కబ్జాదారులు ఎంతటి వారైనా అణచివేస్తాం ● ప్రజలిచ్చే ప్రతి ఫిర్యాదుపై స్పందిస్తాం**

**విజయవాడ, ఆగస్టు4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి రాజధానితో జాతీయరహదారులతో నాలుగు రోడ్లను అనుసంధానం చేయనున్నట్లు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.రాజధాని అమరావతి నిర్మాణం,అభివృద్ధి విషయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం అమలు చేసే దిశలో తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.రాష్ట్రంలో పలు చట్టాల ద్వారా ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తామన్నారు. సిఎం చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అధికారి కంగా ఎక్స్ వేదికగా ప్రజలకు తెలియజేస్తు న్నారు. ఆయన ప్రజలతో కూడా మమైకమయ్యే దిశలో వారి నుంచి నేరుగా వినతలు తీసుకుని పరిష్కరిస్తున్నారు.ఈ క్రమంలో ఆయనకు భారీగా వినతులు వస్తున్నాయి. ఆయన నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నాయకులు, గత ప్రభుత్వంలో కీలక వ్యవహరించిన నేతల భూకబ్జాల బాధితులు, తమపై మోపిన అక్రమ కేసులు ఎదుర్కొంటున్న వారు, దీర్ఘకాల వ్యాధులతో బాధ పడుతున్న వారు, పింఛన్ అందని వృద్ధులు వస్తున్నారు.వారి నుంచి వచ్చిన ఆయా అంశాలకు సంబంధించిన సంగతులను సిఎం చంద్రబాబు అప్డేట్ చేస్తున్నారు. ఇదే సందర్భంలో రాష్ట్ర రాజధానికి రవాణా సదుపాయాలు మెరుగుపర్చే దిశలో ఈ రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు.

రాజధాని అమరావతిలోని ఇ-11, ఇ-13 రోడ్లను చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారితో అనుసంధా నించాలని మొదట నిర్ణయించిన సిఆర్‌డిఎ, ఇప్పుడు మరో రెండు రహదారుల్ని జతచేయాలనే సూచన దిశలో నిర్ణయాన్ని తీసుకున్నామన్నారు. ఇ-5,ఇ-15 రోడ్లను కూడా జాతీయ రహదారితో అనుసంధానించనున్నారు. వాటిలో మొదటి ప్రాధాన్యతగా ఇ-11, ఇ-13 రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ ఆధ్వర్యంలో వాటి నిర్మాణం జరుగుతుంది. ఈ రహదారుల అలైన్‌మెంట్ నిర్ణయించేందుకు ఎడిసి కన్సల్టెంట్‌లను నియమించనుంది. ఆ రెండు రహదారుల్ని పొడిగించే ప్రాంతం కొండల్ని ఆనుకుని వెళుతుంది కాబట్టి పెద్దగా భూసమీకరణ సమస్య కూడా ఉండదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.ఇ-11 రహదారి పొడవు మొదట నిర్ణయించిన ప్రకారం 7.5 కి.మీ.లు. ఇది నీరుకొండ గ్రామం పక్క నుంచి కురగల్లు వరకు నిర్మించాలన్నది ప్రతిపాదన. దీన్ని ఇప్పుడు మరో నాలుగు కి.మీ.లు పొడిగిస్తారు. ఎయిమ్స్ ముందు నుంచి తీసుకెళ్లి జాతీయ రహదారికి కలుపుతారు. ఇ-13 రహదారిని నీరుకొండ గ్రామానికి మరో పక్క నుంచి నవులూరు వరకు 7.5 కి.మీ.ల మేర నిర్మించాలన్నది మొదటి ప్రతిపాదన. ఇప్పుడు దానిని మరో 2.5 కి.మీ.లు పొడి >>2



## పెండింగ్ కేసులున్నా ఉద్యోగాలనుంచి తొలగించవద్దు

## హైకోర్టు సంచలన తీర్పు

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి హైకోర్టు ఎసిబి కేసుల్లో నిందితులుగా ఉన్నవారిని ఉద్యోగాలనుంచి తొలిగించడం సరికాదని స్పష్టం చేసింది. వారిపై నమోదైన పెండింగ్ కేసుల కారణంగా పూర్తిగా సర్వీసుల నుంచి పక్కకు తప్పించడం పద్ధతి కాదని వ్యాఖ్యానించింది. ఎసిబి కేసును కారణంగా చూపుతూ అంగన్‌వాడీ వర్కర్‌గా పనిచేస్తున్న ఓ మహిళను ఉద్యోగం నుంచి తొలగించడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. నేరనిరూపణ కానంత వరకు ఆరోపణలు ఎదుర్కొనే వారిని అమాయకులుగానే భావించాలనే సూత్రాన్ని అధికారులు విస్మరించకూడదని పేర్కొంది. క్రిమినల్ కేసు పెండింగ్‌లో ఉందన్న కారణంతో ఆమెను ఉద్యోగం నుంచి తొలగించడం సరికాదని పేర్కొంది. తొలగించాల్సి వస్తే ముందుగా షోకాజ్ నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలని స్పష్టం చేసింది. సదరు మహిళను నాలుగువారాల్లో విధుల్లోకి తీసుకుని, సర్వీసు ప్రయోజనాలన్నీ కల్పించాలని ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ ఇటీవల తీర్పు ఇచ్చారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రామతీర్థం గ్రామానికి చెందిన ధనలక్ష్మి 1998లో అంగన్‌వాడీ కార్యకర్తగా నియమితులయ్యారు.

తర్వాత సూపర్‌వైజరన్ గ్రేడ్-2గా ఎంపికయ్యారు. 2008 డిసెంబరులో ఆమెపై ఎసిబి కేసు నమోదు కావడంతో అధికారులు తాత్కాలికంగా ఉద్యోగం నుంచి తొలగించారు. దీనిపై ఆమె వ్యాజ్యం, ఆ తర్వాత కోర్టుదిక్కరణ పిటిషన్ వేయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో విధుల్లోకి తీసుకున్నారు. అనంతరం కోర్టుధిక్కరణ వ్యాజ్యం వేశారన్న కారణంతో ఎసిబి కేసును సాకుగా చూపి ఆమెను ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగిస్తూ 2011లో అధికారులు ఉత్తర్వులిచ్చారు. వాటిని అదే ఏడాది ఆమె హైకోర్టులో సవాలు చేయగా న్యాయస్థానం తీర్పును వెలువరించింది.ఈ వివరాలను అంగన్‌వాడీ కార్యకర్తల సంఘం ప్రకటన రూపంలో విడుదల చేసింది.

## పంట నష్టపోయిన రైతులకు 80% రాయితీపై విత్తన పంపిణి



### - వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు

**సచివాలయం. ఆగస్టు 4. ప్రభాతవార్త:** అధిక వర్షాల కారణంగా ముంపుకు గురై పంటలు నష్టపోయిన రైతులకు 80 శాతం రాయితీపై విత్తన పంపిణి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్దక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రైతు మేలు కోరుకునే ప్రభుత్వం కాబట్టే రైతుల కష్టాలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని మంత్రి అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో జూన్ మరియు జూలై నెలలో సాధారణానికి మించి 48.6 శాతం అధిక వర్షపాతం నమోదు కావడం వలన ఇప్పటికే వరి ఊడ్పుల కోసం సిద్ధంగా ఉన్న సుమారు 1406 హెక్టర్ల నారుమళ్లు మరియు 33 వేల హెక్టర్లలో నాట్లు పూర్తైన వరి పంట ముంపునకు గురైందన్నారు.

ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు మంత్రుల బృందం ముంపు ప్రాంతాల్లో పర్యటించామన్నారు. మంత్రుల బృందం, రాష్ట్ర స్థాయి అధికారులు, వివిధ జిల్లాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమీక్షలు నిర్వహించి ముందస్తుగానే రైతుల అవసరాలకు తగినట్టుగా ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలను తయారు చేస్తున్నామన్నారు. ముంపుకు గురై పంటలు దెబ్బతిన్న రైతులకు సత్వర సహాయంగా, వెనువెంటనే విత్తు కొనుటకు 80 శాతం రాయితీపై వరి పంట విత్తనాలను పంపిణి చేయటానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఇందులో భాగంగా సుమారు 6356 క్వింటాళ్ల వరి విత్తనాలను సంబంధిత జిల్లాలైన తూర్పు గోదివరి, పశ్చిమ గోదివరి, ఏలూరు, కాకినాడ, అనకాపల్లి జిల్లాల్లో గల ప్రతి రైతు సేవా కేంద్రాల వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా పంపిణి చేయడానికి సిద్ధం చేశామన్నారు.

అధిక వర్షాల వల్ల నారుమళ్లు మరియు నాటిన వరి పంటలు దెబ్బ తిన్న రైతులుకు 80 శాతం రాయితీపై తమతమ గ్రామాల పరిధిలోని రైతు సేవా కేంద్రాల ద్వారా రాయితీ పొంది మంచి సాగు యాజమాన్య పద్దతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

## నేడు, రేపు కలెక్టర్లతో సిఎం భేటీ

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఈ నెల 5,6 తేదీల్లో జిల్లా కలెక్టర్లు సమావేశాలు జరుగుతాయి, ముఖ్యమంత్రి అధ్యక్షతన ఈ సమావేశాలో పలు కీలక నిర్ణయాలు తీసుకుం టారు. సిఎం చంద్రబాబు ప్రభుత్వ కార్యక్రమాల అమలు వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లుకు దిశా నిర్దేశం చేస్తారు.సమావేశానికి సంబంధించి రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీసో డియా ఇప్పటికే ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. రానున్న 100 రోజుల కార్యాచరణపై జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేసేలా ప్రజంటేషన్ ఉండా లని ఆయా శాఖల కార్యదర్శులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సూచిం చారు. ఇప్పటికే ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో సమావేశమవుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరగ నున్న కలెక్టర్ల సమావేశానికి సంబంధించి. శాఖలవారీగా రూపొందించిన ప్రజంటేషన్లపై సమీక్షించారు. సోమవారం ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభమవుతుంది. 10:30 నుంచి 11 గంటల వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తారు. అంతకుముందు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్ మాట్లాడతారు. 'విజన్ ఆంధ్రప్రదేశ్ -2047'ను ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్ వివరిస్తారు. అనంతరం వివిధ శాఖల కార్యదర్శుల ప్రజంటేషన్ ఉంటుంది అని తెలిపారు.





## వక్ఫ్‌బోర్డు చట్టానికి కత్తెర

### వచ్చేవారం పార్లమెంటులో ప్రత్యేక బిల్లు

**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** వక్ఫ్‌బోర్డు చట్టానికి అనేక సవరణలు కోరుతూ కేంద్రం పార్లమెంటులో బిల్లును తీసుకువస్తోంది. వక్ఫ్‌చట్టంలో దాదాపు 40 సవరణలకు మంత్రివర్గం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఈ క్రమంలో వక్ఫ్‌చట్ట సవరణ బిల్లును వచ్చేవారంలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ప్రస్తుత వక్ఫ్‌బోర్డులు కలిగి ఉన్న ఏకపక్ష అధికారాలను తగ్గించే లక్ష్యంతో చట్టంలోని కొన్ని క్లాజులను రద్దుచేయాలని బిల్లుప్రతిపాదించింది. ఏదైనా ఆస్తిని, వక్ఫ్ ఆస్థిగా పిలవడానికి, మహిళలకు ప్రాతినిధ్యాన్ని నిర్ధా రించడానికి దాని అపరిమిత అధికారాలను తగ్గించే వీలుంటుంది. వక్ఫ్‌బోర్డుపెట్టే వాదనలు తరచూ వివాదాలకు దారితీస్తున్నాయి.

2013లో కేంద్రంలోని యుపిఎ ప్రభుత్వం వక్ఫ్‌చట్టాన్ని సవరించి వక్ఫ్‌బోర్డులకు మరింత అధికారం కల్పించింది. తద్వారా బోర్డునుంచి భూమిని తిరిగి పొందడం అసాధ్యం. అప్పటినుంచి ఈ సవరణలే వివాదం అవుతున్నాయి. 2022 సెప్టెంబరులో తమిళనాడు వక్ఫ్‌బోర్డు మొత్తం తిరుచెందురై గ్రామం యాజమాన్యాన్ని క్లెయిమ్ చేసింది. అందులో శతాబ్దాలుగా ఎక్కువ మంది హిందువులు నివసిస్తున్నారు. ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందితే వక్ఫ్ >>2



## హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని విశ్వవిద్యాలయానికి డాక్టర్ ఎన్టీఆర్ పేరును ఎపి ప్రభుత్వం పునరుద్ధరించింది. ఇందుకు సంబంధించి అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఎపి ఆరోగ్య విశ్వవిద్యాలయానికి చంద్ర బాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు 1998 ప్రాంతంలో >>2

## మహానందిలో దారుణ హత్య

**నంద్యాల క్రైం, ఆగస్టు 4, ప్రభాతవార్త:** మహానంది మండలం సీతారామపురం గ్రామంలో సుబ్బరా యుడు అనే వ్యక్తి అతిదారుణంగా హత్యకు గురయ్యారు. గత రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా ఆదివారం తెల్లవారుజామున దుండగులు ఇంట్లోకి ప్రవేశించి కత్తులతో, రాళ్లతో దాడిచేసి అక్కడి నుంచి పరార్ అయ్యారు. సుబ్బరాయుడు ఎన్నికల్లో వైఎస్సార్సీకి సపోర్టు చేశారనే నేపంతో అదే గ్రామానికి చెందిన బుడ్డా శ్రీనివాసరెడ్డి అతని అనుచరులు దారుణానికి ఒడిగట్టారని కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసు పికెట్ ఉండగానే ఈదారుణం జరిగింది. తీవ్రంగా గాయ పడిన సుబ్బరాయుడు అక్కడికక్కడే >>2

## కోర్బా-విశాఖ ఎక్స్‌ప్రెస్ దగ్ధం

### విశాఖ స్టేషన్‌లో దట్టమైన పొగలు

### ఆగిన రైలుతో తప్పిన ముప్పు

### దర్యాప్తునకు ఆదేశించిన డిఆర్ఎం



**విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త:** విశాఖ రైల్వే స్టేషన్‌లో మంటలు ... అగ్నికి ఆహుతైన బోగీలు ... మంటలతో దట్టంగా పొగ వ్యాపించడంతో స్టేషన్‌లో ఏమీ జరుగుతుందో అర్థంకాని పరిస్థితి. స్టేషన్‌లో నిలిచిఉన్న రైల్లో ప్రమాదం జరగడంతో ఊపిరిపీల్చుకున్న అధికారులు ... ఇదే తిరుమల వెళ్లే మార్గంలో అగ్ని ప్రమాదం ఏర్పడితే వందలాది మంది అగ్ని ఆహుతులయ్యేవారన్న భయం ప్రయాణికుల్లో వ్యక్తమవుతోంది. రైల్వే స్టేషన్ అధికారుల నిర్లక్ష్య వైఖరితోనే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రయాణికులు చెబుతున్నారు. ఉదయం వచ్చిన రైలు తిరిగి తిరుమల వెళ్లేందుకు మధ్య రైల్వే సిబ్బంది ఈ రైలును ఎందుకు పరీక్షించలేదన్న వాదన తెరమీదకొస్తుంది. >>2

## 'మిషన్ లైఫ్' అమలులో మార్గదర్శిగా ఎపి

2లో

5-8pg2exHMNWJQE.qxdo/p:5-8pg2exHMNWJQE.qxd 1/1/02 6:40 AM Page 1





ఆడి అమావాస్య సందర్భంగా కన్యాకుమారిలో యాత్రికులు పవిత్ర స్నానాలు ఆచరిస్తున్న దృశ్యం

# వక్ఫ్‌బోర్డు చట్టానికి కత్తెర

>> బోర్డు అధికారాలు తగ్గిపోతాయి. తర్వాత వక్ఫ్‌బోర్డు ఎలాంటి ఆస్తిని తన సొంత ఆస్తిగా ప్రకటించడం వీలుకాదని చెపుతున్నారు. ప్రస్తుతం ఎన్డీయే సర్కారు ప్రతిపాదించినప్రధాన సవరణల్లో వక్ఫ్‌బోర్డుల పునర్నిర్మాణం, బోర్డుల నిర్మాణాన్ని మార్చడం బోర్డు వాటిని ప్రకటించేముందు వక్ఫ్ ఆస్తుల ధృవీకరణను నిర్ధారించడం వంటివి ఉన్నాయి. వక్ఫ్ చట్టంలోని సెక్షన్ 9, సెక్షన్ 14లను సవరించి కేంద్రవక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డుల నిర్మాణాన్ని మార్చాలన్నారు. తద్వారా ఈ సంస్థల్లో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని బిల్లుప్రతిపాదించింది. రాష్ట్ర వక్ఫ్‌బోర్డులు క్లెయిమ్‌చేస్తున్న వివాదాస్పద భూమిని తాజాగా ధృవీకరించాలనికూడా మోడీ ప్రభుత్వ బిల్లు ప్రతిపాదిస్తోంది. ఢిల్లీ వక్ఫ్‌బోర్డు అధీనంలో 123 ఆస్తులపై కేంద్ర ప్రభుత్వం తనిఖీలు నిర్వహించేందుకువీలుగా ఢిల్లీ హైకోర్టు గత ఏడాదిమేనెలలో ఆదేశాలిచ్చింది ఆ తర్వాత ఆగస్టులో కేంద్ర పట్టణాభివృద్ధిమంత్రిత్వశాఖ ఈఆస్తులకు నోటీసులు జారీచేసింది. ప్రస్తుతం దేశంలో 28 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లో 30 వక్ఫ్‌బోర్డులు పనిచేస్తున్నాయి. ఈ బిల్లుతో వక్ఫ్‌బోర్డుల అధికారాన్ని అరికట్టాలని మోడీప్రభుత్వం భావిస్తోంది. వక్ఫ్‌బోర్డుల అధికారాన్ని తగ్గించడం గురించి ఈ బిల్లువివరిస్తుంది. వక్ఫ్‌బోర్డు క్లెయిమ్‌ను ధృవీకరించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. బోర్డు, యజమానుల మధ్య వివాదం ఉన్న ఆ ఆస్తులను కూడా ధృవీకరించవచ్చు. వక్ఫ్‌బోర్డుకు దేశవ్యాప్తంగా 8.7 లక్షలకు పైగా ఆస్తులున్నాయి. ఇవి 9.4 లక్షల ఎకరాల్లో విస్తరించాయి. వక్ఫ్‌చట్టం 1954లో ఆమోదించారు. 1995లో వక్ఫ్ చట్టాన్ని సవరించడంద్వారా వక్ఫ్‌బోర్డుకు అపరిమిత అధికారాలిచ్చారు. దీఅనిప్రకారం వక్ఫ్‌బోర్డు ఏ ఆస్తిపైన అయినా దావావేస్తే ఆమొత్తం వక్ఫ్ ఆస్తిగానే పరిగణించబడుతుంది. అయితే అప్పటినుంచి అనేకసార్లు సవరణలు కూడా తెచ్చారు.

# ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ

>> ఎన్టీఆర్ ఆరోగ్యవైద్యవిశ్వవిద్యాలయంగా పేరును పెట్టారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ విశ్వవిద్యాలయం పేరును డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్యవిశ్వవిద్యాలయంగా మార్పు చేసారు. వైఎస్ జగన్ ప్రభుత్వంలో 2022లో ఈ విశ్వవిద్యాలయం పేరును డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్య విశ్వవిద్యాలయంగా మార్చారు. అప్పట్లో ఇది తీవ్ర వివాదాలకు దారి తీసింది. ఈ నేపథ్యంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ తిరిగి ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరును ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంగా చేయాలని నిర్ణయించింది. మంత్రివర్గంలో ఆ మేరకు తీర్మానం చేసింది. తాజా అసెంబ్లీ సమావేశాల్లో ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరు మార్పుకు ఏకగ్రీవ ఆమోదం లభించింది. దాంతో విశ్వవిద్యాలయం పేరును డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీగా మార్పు చేసేందుకు మార్గం సుగమం అయింది, ఇప్పుడు అధికారికంగా విశ్వవిద్యాలయం పేరు మార్పు చేస్తూ వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముద్వా తిరుమల కృష్ణబాబు అమలు ఉత్తర్వులు జారీ చేసారు.

# అమరావతితో 4 రోడ్లకు లింక్

>> గించి ఎయిమ్స్‌కు వెనుకవైపు నుంచి జాతీయ రహదారికి అనుసంధానిస్తారు. ఇ-5, ఇ-15 రహదారుల్ని పొడిగించాలని ప్రాథమికంగా నిర్ణయించినా, వాటిని ఎటు తీసుకెళ్లి జాతీయ రహదారితో కలపాలన్న అంశంపై సిఆర్‌డిఎ, ఎడిసిలు చర్చిస్తున్నాయి. పులివెందులలో తనకున్న ఐదెకరాల పొలాన్ని మాజీ సీఎం జగన్ బంధువు మనోహర్‌రెడ్డి, ఆయన అనుచరులు కబ్జా చేసినట్లు ఫిర్యాదు సిఎం చంద్రబాబుకు అందింది. తమ. పొలంలో అడుగుపెడితే నరికేస్తామని బెదిరిస్తున్నారని బాధితులు సిఎం చంద్రబాబుకు తెలిపారు. వారికి భయపడి బాపట్ల వచ్చి బంధువుల వద్ద ఆశ్రయం పొందుతున్నామని వివరించారు.. దీనిపై గతంలో వైఎస్సార్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదు. నా కుటుంబానికి ఆధారమైన పొలాన్ని తిరిగి ఇప్పించండి అని బాధితురాలు కర్రెద్దుల విజయ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించింది. ఈ విషయంలో సత్వరమే చర్య తీసుకోవాల్సిందిగా ఆదేశించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఇక ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎమ్మార్పీఎస్, మాదిగ ఉపకులాల నేతలు చంద్రబాబును కలిశారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ల్యాండ్‌టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయడం ద్వారా పౌరుల ఆస్తిమొత్తం దోచుకునే ప్రయత్నాన్ని అడ్డుకున్నామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఎన్నో రోజులుగా న్యాయ వాదులు ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ఎక్కడికక్కడ ఆందోళనలు చేశారు. ఈ చట్టం కనుక వచ్చి ఉంటే పౌరుల ఆస్తి హక్కును మొత్తం మింగేసే పరిస్థితి వస్తుంది. రాష్ట్రంలో ఎప్పుడూ లేనంత ఈ భూవివాదాలు పెరిగిపోయాయి. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో తాను గతంలో ముఖ్యమంత్రి ఉన్న రోజుల్లో ఎటువంటి భూవివాదాలు రాలేదు. అయిదేళ్ళ చీకటి రాజ్యం తరువాత గమనిస్తే తన నియోజకవర్గంలో ఎక్కువ కంప్లైంట్‌లు భూవివాదాలు పైన వచ్చాయన్నారు. మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు వచ్చిన సిఐటియూ ప్రతినిధులు ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసీ, అంగన్‌వాడీ, మున్సిపల్ అవుట్ సోర్సింగ్, ఆశా తదితర రంగాల కార్మికులు, ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించాలని చంద్రబాబును కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఎంకు, వారికి మధ్య ఆసక్తికర సంభాషణ సాగింది. వైఎస్సార్సీ అరాచకాల్ని ప్రశ్నించిన తనను జగన్‌మోహన్‌రెడ్డి 52 రోజులు రాజమహేంద్రవరం కేంద్ర కార్యాలయంలో ఉంచారని చంద్రబాబు తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి సొంత గనులు సమకూర్చి, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లోవిలీనంచేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు చంద్రబాబును కోరారు.

### హైదరాబాద్‌లో దుర్ఘటన
# ఫ్లైఓవర్‌పైనుంచి పడి ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు మృతి
### ఎపికి చెందినవారుగా గుర్తింపు



బాలప్రసన్న (ఫైల్)



కందుల రోహిత్ (ఫైల్)

**హైదరాబాద్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** అతివేగంగా ఫ్లైఓవర్‌పై బైకు నడుపుతూ అదుపుతప్పడంతో ఫ్లైఓవర్‌పై నుంచి కిందపడి ఇద్దరు యువకులు మృతిచెందారు. ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో కొత్తగూడ ఫ్లైఓవర్ వద్ద చోటుచేసుకున్న ఈఘటన వివరాలు గచ్చిబౌలి పోలీసులు తెలిపిన ప్రకారం ఇలావున్నాయి. గుంటూరు జిల్లా రొంపిచెర్ల మండలం, విప్పరాల గ్రామానికి చెందిన ఉడతల బాలప్రసన్న(24) హైదరాబాద్ నగరంలోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తూ కొండాపూర్ మజీద్‌బండ ప్రాంతంలో నివాసముంటున్నాడు.
ఇతను స్థానికంగా హాఫీజ్‌పేట్‌లో నివాసముంటూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేసే గుంటూరు జిల్లా రొంపిచెర్ల మండలం మర్రిచెట్టుపాలెంకు చెందిన తన స్నేహితుడు కందుల రోహిత్(26)తో కలిసి ఆదివారం తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో తన బజాజ్‌డోమినర్ బైకుపై మజీద్‌బండ నుంచి హాఫీజ్‌పేట్ వైపు వెళ్తున్నారు. రోహిత్ బైకు నడుపుతుండగా ప్రసన్న వెనకాల కూర్చున్నాడు. బొటానికల్ గార్డెన్ ముందు కొత్తగూడ ఫ్లైఓవర్ ఎక్కగా బైకు అతివేగంగా ఉండడంవల్ల అదుపుతప్పి ఫ్లైఓవర్ రెయిలింగ్ గోడకుఢీకొట్టింది. ఈఘటనలో బైకుపై ఉన్న ఇద్దరు యువకులు గోడపైనుంచి ఎగిరి కిందిరోడ్డుపై పడ్డారు. ఇరువురికి తలకు బలమైన గాయాలై అపస్మారక స్థితిలోకి చేరుకోగా స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనాస్థలానికి చేరుకున్న గచ్చిబౌలి పోలీసులు బాలప్రసన్నను కొండాపూర్ ఏరియా ఆసుపత్రికి, రోహిత్‌ను మాదాపూర్ యశోద ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ నాలుగున్నర గంటల ప్రాంతంలో రోహిత్ మృతిచెందగా ఐదు గంటల ప్రాంతంలో బాలప్రసన్న మృతిచెందాడు.



ఆదివారం బీచ్‌రోడ్డులో హ్యాండ్లూమ్ సారీ వాక్‌లో పాల్గొన్న హోంమంత్రి వంగలపూడి అనిత

# చేనేత కార్మికులను ఆదుకుంటాం
### హోంమంత్రి వంగలపూడి అనిత

**విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త:** భారతదేశం అంటే గుర్తుకు వచ్చేది చీరకట్టు, సాంప్రదాయమని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. దిస్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులో హ్యాండ్లూమ్ సారీ వాక్ ను హోం మంత్రి ప్రారంభించి వాక్ లో పాల్గొన్నారు. వేలది మంది మహిళలు సారీవాక్ లో పాల్గొని సందడి చేశారు. చీరకట్టడం అనాదిగా వస్తున్న సాంప్రదాయమని చీరలో అమ్మతనం, కమ్మతనం ఉంటుందని హోంమంత్రి అనిత అన్నారు. చీర అంటే గుర్తుకు వచ్చేది అమ్మ అని భావితరాలు ఈ సాంప్రదాయాన్ని కొనసాగించాలన్నారు.
చేనేత కార్మికులు ఇప్పటికి చాలా ఇబ్బందులు పడుతున్నారని చేనేత కార్మికులను ఆదుకుంటామన్నారు. నిర్వాహకులకు మంత్రి అనిత ప్రత్యేక అభినందనలు తెలిపి మహిళలకు జ్ఞాపికలు అందజేశారు. ది స్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ సభ్యులు దొరబాబు, డాక్టర్ పద్మ వినయ్ శేఖర్ లలిత శ్రీనువాస్ హోంమంత్రి వంగలపూడి అనితని ఘనంగా సత్కరించారు.

### 'మిషన్ లైఫ్' అమలులో
# మార్గదర్శిగా ఎపి
### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** మిషన్ లైఫ్ అమలులో దేశంలోనే ట్రెండ్ సెట్ చేసే దిశగా ఏపీ మర్గాదర్శిగా మారనుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్ స్పష్టం చేశారు. మిషన్‌లైఫ్ నివేదికను యూటీ మీడియా అడ్వైజర్ ఎ.చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి సిఎస్ నీరభ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుస్థిర జీవన ప్రమాణాలు పెంపొందించడంతో పాటు ఇంధన సామర్థ్యంలో సరికొత్త కొత్త ప్రమాణాలను నెలకొల్పేందుకు భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ అమలు చేస్తున్న మిషన్ లైఫ్ కార్యక్రమంతో ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది.
అత్యంత ప్రతిష్టాత్మక కమిషన్ స్థిరమైన జీవన విధానాలను పెంపొందించడం, ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం, ఇంధన భద్రతను నిర్ధారించడం మరియు ప్రజల మొత్తం జీవన నాణ్యతని పెంపొందించేందుకు సిద్ధమవుతోంది. బిఇఇ, విద్యుత్ మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వం తరపున ఎపిలో మిషన్ లైఫ్ అమలు చేసేందుకు అనుసరించాల్సిన ఉత్తమ పద్ధతులపై సమగ్ర నివేదికని బిఇఇ అందించిందన్నారు. ఇది నాణ్యమైన విద్యుత్తును ప్రజలకు అందించడానికి సహకరిస్తుందని తెలిపారు. ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న ఎపిలో ఇంధన సామర్థ్య నిర్వహణ, అన్ని రాష్ట్రాలకు ఎపి ఆదర్శంగా నిలుస్తుందన్నారు.
సిఎం చంద్రబాబు నాయుడు ఈ విషయంలో తీసుకుంటున్న చొరవతో మంచి ఫలితాలు సాధిస్తామన్నారజి జిడిపి వృద్ధి రేటు పెరగడంతో పాటు జీవన ప్రమాణాలు మరింతగా మెరుగు పర్చడానికి అవకాశం చిక్కుతుందన్నారు. పునరుత్పాదక ఇంధనవనరులు, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ హిత పర్యాటక రంగం. ఇంధన సామర్థంలో ఉపాధి అవకాశాలు సృష్టిస్తే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఇంధన శాఖ కార్యదర్శి కె.విజయానంద్ సహకారం అందించారు.

## వారం - వర్జ్యం

తేది : 05-08-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
పాడ్యమి సా.6.04
ఆశ్లేష మ.3.20
వర్జ్యం తె.4.32-6.17
దు.మ.12.48-1.39, 2) మ.3.22-4.13
శుభసమయం : ఉ.6.20-7.20
సా.4.15-5.00
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** పట్టుదలతో ముందుకు సాగుతారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**వృషభం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. కోర్టు కేసుల నుండి బయటపడతారు.

**మిథునం:** పెట్టుబడులకు అనుకూలమైన కాలం. సంతానానికి అరుదైన ఆహ్వానాలు అందుతాయి,

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలలో లాభాల పొందుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**సింహం :** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఇంటా బయటా మీదే పై చేయిగా వుంటుంది.

**కన్య :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి అరుదైన అవకాశాలు లభిస్తాయి. ధనలాభం.

**తుల :** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును.

**వృశ్చికం:** అనూహ్యమైన అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. వాహన సౌఖ్యం.

**ధనుస్సు:** దీర్ఘకాలిక రుణాలు తీరుతాయి. ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**మకరం:** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**కుంభం :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. ముఖ్యమైన పనుల సకాలంలో పూర్తి.

**మీనం :** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించు కొంటారు. సాంకేతిక విద్యలపట్ల ఆసక్తి చూపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కోర్బా-విశాఖ ఎక్స్‌ప్రెస్ దగ్ధం

>> రైల్వే అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా ఉందని పలువురు చెబుతున్నారు. ఏది ఏమైనా రైల్వే అధికారులు దర్యాప్తు చేస్తుండగా, సిటీ పోలీస్ కూడా దీనిపై దర్యాప్తు జరుపుతుంది. వివరాలిలా ఉన్నాయి. ఆదివారం ఉదయం సుమారు 8.30 గంటలకు కోర్బా నుంచి విశాఖ వచ్చిన (18517) రైలు స్టేషన్‌లో పట్టాలపై నిలిచిఉంది. సుమారు 09.40 గంటలకు మూడో శ్రేణి శీతలీకరణ బోగీలో (ఏసీ) మంటలను రాము అనే వ్యక్తి గుర్తించి సిఆర్‌పిఎఫ్ అధికారులకు సమాచారం అందించినట్టు తెలుస్తుంది. హుటాహుటిన రైల్వే అదికార యంత్రాంగమంతా స్టేషన్‌కు వచ్చేసరికి బి6, బి7, ఎం1 బోగీలు మంటల్లో కాలుతున్నాయి. అప్పటికే అగ్నికీలలు వెలువడటంతో రైల్వే అగ్నిమాపకదళంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఆగ్నిమాపక యంత్రాలు కూడా మంటలను అదుపులోకి తెచ్చేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేశాయి.

**ప్రమాదానికి కారణాలేంటో ?**

స్టేషన్‌లో నిలుచున్న రైలులో ఎలా ప్రమాదం జరిగింది. మానవ తప్పిదమా ... సాంకేతిక లోపమా ... ఒక స్టేషన్ నుంచి వచ్చిన రైలు మరో స్టేషన్‌కు వెళ్లే సమయంలో సామర్థ్య పరీక్షలు ఎందుకు నిర్వహించలేదన్న ప్రశ్నకు రైల్వే సమాదానం చెప్పాల్సి ఉంది. ఉదయం స్టేషన్‌కు చేరిన కోర్బా ఎక్స్‌ప్రెస్‌లో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు ఎగిసిపడినట్టు రైల్వే ప్రాథమికంగా గుర్తించినట్టు తెలుస్తుంది. వందలాది కిలోమీటర్ల దూరం నుంచి స్టేషన్‌కు చేరిన రైలును సిబ్బంది పరీక్షించి ... ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేసిన తర్వాత రైలును మరో గమ్యస్థానానికి విడిచి పెట్టాల్సి ఉంది. ఈ ప్రమాదంలో రైల్వే సిబ్బంది ఎసి బోగీలో విద్యుత్ పరికరాలను నిలపకుండా ఉంచేశారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు ఇంతలా ఎగిసి పడతాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**డిఆర్ఎం వివరాలు వెల్లడించాలి ...**

విశాఖ మహానగరం మరోసారి దేశ వ్యాప్తంగా వార్తల్లో నిలిచింది. స్టేషన్‌లోనే మూడు బోగీలు మంటలకు ఆహుతైన సంఘటన నగరంలో సంచలనమైంది. దీనిపై డిఆర్ఎం సౌరబ్ ప్రసాద్ ఎలాంటి వివరణ ఇవ్వకపోవడం కూడా పలు అనుమానాలకు తావిస్తోంది. సాధారణంగా వచ్చే రైల్వే సమాచారం మినహా పూర్తిస్థాయి సమాచారం రైల్వే వెలువరించకపోవడంతో సమాచారం గోప్యత ఎందుకనే ప్రశ్న ఏర్పడుతుంది.
ఈస్ట్‌కోస్ట్ రైల్వే నిపుణుల కమిటీ దర్యాప్తు చేయనుందన్న సమాచారం మినహా ఇతర సాంకేతిక కారణాలేవీ వెల్లడించలేదు. ప్రమాద కారణాలపై ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసిఎఫ్), ఆర్‌డిఎస్‌ఒ (లక్నో) రాష్ట్ర ఫోర్సినిక్ బృందాలకు సమాచారం ఇచ్చామని వారి దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడిస్తామని చెబుతున్నారు.

# మహానందిలో దారుణ హత్య

>> మృతిచెందాడు. పోలీసులు ఘటన స్థలానికిచేరుకొని పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. మృతుడు శిల్పా చక్రపాణిరెడ్డి అనుచరుడిగా ఉన్నారు.

**వైఎస్సార్సీ కార్యకర్తను హత్యచేయడం అమానుషం: మాజీ ఎమ్మెల్యేలు**

వైఎస్సార్సీ కార్యకర్త టిడిపి గుండాల చేతిలో దారుణంగా చంపడడం అమానుషమని మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిలు పేర్కొన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చి రెండు నెలలకు వైఎస్సార్సీ కార్కకర్తలపై నాయకులపై దాడులు అధికమయ్యాయని ఎన్నికల్లో వైఎస్సార్సీ సపోర్టు చేశారనే నేపంతో టిడిపి నాయకులు ఈదారుణానికి ఒడిగట్టడం అమానుషమని పేర్కొన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో టిడిపి నాయకులపై గానీ, కార్యకర్తలపై గానీ ఎక్కడా నాయకులు దౌర్జన్యం, హత్యలకు పాల్పడలేదని తెలిపారు. ఆదివారం హత్యకు గురైన సుబ్బరాయున్ని కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వెళ్లారు. మృతదేహాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. వైఎస్సార్సీ నాయకులకు, కార్యకర్తలకు తాము ఎల్లవేళల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గ్రామంలో ప్రశాంతవాతరణం నెలకొల్పేందుకు టిడిపి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఓడినా, గెలిచినా ఇటువంటి ఘటనలకు పాల్పడడం సమంజసం కాదన్నారు. మాజీ ఎమ్మెల్యే శిల్పారవి మాట్లాడుతూ 20 సంవత్సరాల కాలంలో తన తండ్రి శిల్పా మోహన్‌రెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డిలు ఎమ్మెల్యేగా ఉన్నారని ఎన్నడు ఇటువంటి హత్యారాజకీయాలకు తావులేకుండా ప్రజలకే సేవలు అందించారని తెలిపారు.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 04/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 110011
2nd Prize Rs.7000/- 31042
3rd Prize Rs.3500/-
01883 08922 20685 41787 52241
53929 54663 58980 72544 95438
4th Prize Rs.200/-
0744 2806 3230 3300 4785
5044 5508 6640 7190 9599
5th Prize Rs.100/-
1426 2103 3464 3919 4701
6072 6954 8043 8538 8682
6th Prize Rs.50/-
0042 1039 2299 3767 6049 7742
0188 1066 2311 3971 6110 7772
0206 1070 2331 3992 6155 8035
0257 1292 2521 5085 6160 8078
0267 1335 2556 5215 6527 8192
0310 1372 2737 5356 6688 8547
0324 1488 2740 5372 6690 8633
0380 1581 2824 5466 6710 8635
0471 1610 2830 5550 6752 8660
0473 1627 2876 5561 7026 8741
0663 1726 2907 5581 7144 9206
0679 1728 3012 5831 7219 9254
0717 1936 3265 5840 7283 9514
0740 2182 3399 5895 7323 9531
0780 2210 3579 5917 7453 9616
0990 2211 3756 5951 7670
1027 2265 3757 5983 7675

KUIL SERIES Dr No:5
1st Prize Rs.100000/- 944655
2nd Prize Rs.7000/- 54750
3rd Prize Rs.3500/-
01854 02742 09246 14978 27571
29608 31096 48870 49156 68922
4th Prize Rs.200/-
1017 1229 2180 4453 4625
5179 6778 7145 7627 9167
5th Prize Rs.100/-
2226 2439 2467 5491 6610
7729 7957 7960 8655 9184
6th Prize Rs.50/-
0297 2174 3539 5502 7433 8899
0402 2248 3578 5636 7514 9020
0568 2280 3606 5678 7560 9189
0576 2316 3696 5693 7645 9245
0616 2429 3726 6020 7669 9291
1148 2530 4060 6051 7818 9321
1153 2620 4119 6151 7925 9453
1189 2675 4215 6184 8037 9473
1213 2748 4272 6282 8289 9565
1267 2807 4412 6304 8311 9584
1282 2827 4768 6329 8318 9698
1452 3248 4837 6723 8368 9744
1489 3284 4958 6908 8416 9818
1611 3350 5019 7091 8686 9914
1666 3375 5065 7295 8742 9996
1937 3427 5195 7342 8849
2137 3526 5450 7350 8873

ROSA SERIES Dr No:5
1st Prize Rs.100000/- 511357
2nd Prize Rs.7000/- 38113
3rd Prize Rs.3500/-
17581 22881 23324 35058 62644
68675 82083 84779 86755 98453
4th Prize Rs.200/-
0255 0428 0668 2277 4081
4872 5535 5713 7204 9079
5th Prize Rs.100/-
1473 3688 4843 5573 5997
6022 6187 6699 9053 9798
6th Prize Rs.50/-
0000 1838 3513 5067 6789 8719
0044 1921 3616 5074 6791 8758
0175 2024 3898 5119 6863 8944
0225 2133 3964 5129 6872 9123
0376 2320 4064 5207 7540 9162
0406 2366 4317 5227 7561 9173
0414 2414 4319 5249 7599 9215
0421 2426 4350 5325 7662 9408
0774 2446 4409 5449 7890 9438
0857 2493 4530 5708 7930 9550
0995 2592 4559 5862 7954 9654
1015 2726 4619 5880 7980 9689
1071 2902 4797 5898 8308 9864
1266 2960 4824 6449 8354 9924
1306 2967 4974 6495 8507 9990
1362 3025 5006 6605 8590
1657 3457 5049 6728 8598

DEAR SERIES Dr No:5
1st Prize Rs.100000/- 742803
2nd Prize Rs.7000/- 41676
3rd Prize Rs.3500/-
10874 20272 34889 39653 42211
48560 61951 71841 77727 87839
4th Prize Rs.200/-
0213 5371 5863 6140 6362
6518 6733 7494 8497 9146
5th Prize Rs.100/-
1673 1743 2115 2800 5651
5865 5941 6048 7945 8453
6th Prize Rs.50/-
0075 2008 3220 4895 6798 8059
0091 2223 3252 4915 6869 8185
0187 2237 3353 4987 6921 8210
0209 2277 3620 4996 7041 8317
0407 2302 3891 5014 7047 8477
0663 2337 3904 5235 7061 8548
0689 2339 3996 5432 7155 8818
0693 2386 4043 5439 7305 8953
0823 2481 4248 5502 7362 9311
0933 2513 4267 5645 7456 9375
1067 2543 4286 5677 7545 9392
1219 2623 4313 5860 7777 9684
1571 2746 4349 6069 7893 9707
1686 2788 4406 6077 7960 9811
1761 2816 4537 6096 7995 9847
1835 2832 4647 6530 8047
1922 2863 4837 6720 8055

THANGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 432754
2nd Prize Rs.7000/- 15645
3rd Prize Rs.3500/-
04202 17290 24794 28808 38039
51305 52981 53474 56674 76270
4th Prize Rs.200/-
0152 0702 2400 3771 3808
5280 6470 6521 7510 7513
5th Prize Rs.100/-
0056 0368 1434 4671 5442
5760 6530 6880 7200 8643

NALLANERAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 321968
2nd Prize Rs.7000/- 74824
3rd Prize Rs.3500/-
03552 06249 09739 44044 59085
71973 72742 73769 77313 96391
4th Prize Rs.200/-
0583 3082 3873 5808 6165
6924 7008 8426 8645 9036
5th Prize Rs.100/-
1465 3440 4223 4247 4962
7204 7516 8390 8430 8506

## THE GOVERNMENT OF BODOLAND
Results of 04/08/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:5
1st Prize Rs.100000/- 657851
2nd Prize Rs.7000/- 40807
3rd Prize Rs.3500/-
24416 28704 36940 39279 41477
44601 75244 77607 80266 89874
4th Prize Rs.200/-
3563 5092 5502 6702 7259
7382 7569 7914 8308 8877
5th Prize Rs.100/-
0248 0252 3484 3959 5498
6737 8006 8469 9667 9800
6th Prize Rs.50/-
0014 1757 3969 5804 7281 8257
0069 1842 4015 5880 7286 8292
0199 1847 4065 6025 7319 8402
0296 2259 4088 6065 7497 8507
0352 2278 4157 6208 7500 8703
0355 2413 4748 6276 7550 8835
0640 2431 4758 6304 7585 8979
1011 2432 4792 6595 7595 8987
1047 2718 5033 6601 7603 9044
1086 3009 5321 6645 7820 9095
1093 3136 5349 6786 7888 9285
1136 3180 5365 6800 7913 9302
1428 3184 5395 6840 8005 9378
1471 3194 5536 6851 8034 9663
1498 3678 5640 7071 8140 9962
1643 3895 5708 7145 8143
1708 3963 5762 7193 8246

VISHNU SERIES Dr No:5
1st Prize Rs.100000/- 942473
2nd Prize Rs.7000/- 34852
3rd Prize Rs.3500/-
01138 09676 26962 50410 57540
61972 63974 68192 90157 97926
4th Prize Rs.200/-
0871 1418 2617 4414 5916
7327 8249 8748 9078 9639
5th Prize Rs.100/-
0019 2894 2940 3592 7634
7687 8474 8524 8722 9437
6th Prize Rs.50/-
0022 1645 3443 5051 6229 7720
0082 1755 3545 5222 6395 7831
0184 1770 3669 5223 6442 8111
0306 1877 3844 5247 6497 8170
0395 1891 3860 5263 6558 8284
0412 2077 3915 5396 6560 8398
0491 2085 3936 5409 6607 8456
0769 2101 3938 5526 6825 8509
0823 2301 4047 5558 6853 8600
1090 2416 4147 5592 6990 8659
1165 2605 4306 5755 7104 9073
1168 2813 4409 5771 7169 9156
1225 2861 4489 5878 7225 9498
1292 2876 4633 5905 7272 9958
1322 2936 4755 5987 7479 9993
1472 3108 4762 6113 7500
1560 3363 4857 6125 7619

SWARNALAXMI SERIES Dr No:5
1st Prize Rs.100000/- 218303
2nd Prize Rs.7000/- 75625
3rd Prize Rs.3500/-
18750 29657 29910 31756 42171
53699 86162 86535 97469 97806
4th Prize Rs.200/-
0455 2799 3310 4919 4929
5688 7032 7194 8611 8667
5th Prize Rs.100/-
1155 1784 3085 3297 4847
5377 6006 6864 6890 7653
6th Prize Rs.50/-
0093 2027 3331 5049 6254 7727
0159 2048 3437 5070 6255 8031
0197 2057 3444 5126 6320 8145
0311 2107 3741 5175 6330 8328
0691 2149 3792 5226 6689 8362
0753 2156 4116 5261 6798 8858
0909 2160 4191 5426 6987 8888
1003 2474 4219 5449 7046 8900
1021 2529 4289 5507 7105 9124
1043 2580 4364 5558 7147 9125
1116 2600 4446 5603 7175 9398
1124 2612 4451 5795 7361 9483
1326 2780 4554 5888 7427 9561
1390 2965 4684 5955 7448 9602
1425 3031 4794 6022 7467 9821
1748 3156 4877 6094 7570
1942 3267 5040 6195 7590

LION SERIES Dr No:5
1st Prize Rs.100000/- 241661
2nd Prize Rs.7000/- 63678
3rd Prize Rs.3500/-
17168 17925 28946 41917 52272
63343 74309 85448 85931 96529
4th Prize Rs.200/-
0443 0943 2258 2815 3115
4215 4263 4700 7526 8020
5th Prize Rs.100/-
0422 2506 2571 2977 3462
5157 5354 5606 5751 8312
6th Prize Rs.50/-
0100 1768 3736 5553 7424 8601
0291 1966 3759 5648 7450 8620
0452 2012 3783 5688 7455 8656
0466 2115 4004 5715 7477 8698
0520 2271 4023 5718 7624 8727
0636 2641 4156 6105 7670 8788
0664 2669 4167 6150 7715 9064
0831 2672 4487 6191 7827 9123
0946 2750 4562 6411 7886 9233
1017 3051 4655 6422 7931 9262
1176 3271 4675 6458 8117 9303
1355 3296 5016 6579 8174 9381
1449 3309 5212 6912 8306 9457
1554 3318 5366 7005 8412 9463
1582 3470 5398 7022 8502 9568
1741 3503 5408 7086 8506
1757 3603 5437 7308 8538

6th Prize Rs.50/- (THANGAM SERIES)
0046 1533 3040 5630 6890 8496
0065 1746 3466 5697 7006 8645
0153 1821 3527 5825 7152 8840
0222 1855 3614 5830 7613 8938
0293 1864 3633 5863 7643 9177
0708 2029 4124 5918 7815 9289
0766 2041 4397 6014 7997 9357
0912 2240 4642 6026 8038 9377
0987 2255 4900 6071 8118 9564
1013 2509 4909 6137 8134 9585
1041 2528 5102 6180 8148 9625
1081 2544 5173 6221 8180 9627
1125 2571 5344 6276 8208 9786
1221 2600 5483 6357 8225 9842
1225 2739 5560 6375 8286 9998
1296 2869 5592 6632 8371
1502 2956 5595 6658 8421

6th Prize Rs.50/- (NALLANERAM SERIES)
0024 2223 3944 5429 7049 8784
0048 2314 4145 5595 7152 9008
0090 2390 4184 5711 7411 9117
0424 2421 4194 5927 7562 9317
0540 2429 4325 5951 7586 9328
0543 2629 4400 5960 7677 9371
0960 2755 4755 6184 7842 9413
1079 2767 4847 6186 7908 9417
1149 2768 4913 6189 7967 9502
1154 2995 5003 6226 8026 9572
1258 3144 5075 6446 8133 9602
1267 3312 5081 6497 8248 9740
1314 3403 5254 6528 8286 9763
1734 3545 5289 6658 8340 9819
1966 3631 5299 6678 8471 9826
2152 3852 5312 6801 8619
2204 3853 5423 6825 8741

4-8Pg3exHMNWJQE.qxd:4-8Pg3exHMNWJQE.qxd 1/1/02 6:44 AM Page 1



# ఇండస్ట్రియల్ జోన్లలో సమస్యల పరిష్కారానికి చర్యలు: మంత్రి భరత్

**విజయవాడ ఆగస్టు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని ఇండస్ట్రియల్ జోన్లలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏపీ పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో పారిశ్రామికంగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే రాష్ట్రీయ,జాతీయ,అంతర్జాతీయ సంస్థలకు మన ఇండస్ట్రీయల్ పాలసీపై అవగాహన కల్పించారు. ఎటువంటి సదుపాయాలు పరిశ్రమల రంగంలో ప్రభుత్వం అందిస్తోందో తెలపాలన్నారు. ఏపీఐఐసీ కార్యాలయంలో పరిశ్రమల శాఖ సెక్రటరీ యువరాజు, కమిషనర్ శ్రీధర్‌తో పాటు అన్ని శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని ఇండస్ట్రియల్ జోన్ల గురించి మంత్రి ఆరా



మంత్రి టి.జి.భరత్

తీశారు. భూములు విలువ, నీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు, ల్యాండ్ అలాట్‌మెంట్ల గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇండస్ట్రియల్ జోన్‌లలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ముందుకు వెళ్లాలని చెప్పారు. అన్ని జిల్లాల్లో ఉన్న పాత ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఇండస్ట్రియల్ పార్క్ స్థలాలు నగరాల్లో కలిసిపోయింటే వాటి ద్వారా రెవెన్యూ జనరేట్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదే సమయంలో ఆక్రమణకు గురవ్వకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తుండాలన్నారు. సీఎం చంద్రబాబు నాయుడుకు ఉన్న బ్రాండ్ ఇమేజ్‌తో పారిశ్రామికవేత్తలకు పాజిటివ్ సంకేతం ఇప్పటికే వెళ్లిందన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఎంతో మంది పెట్టుబడిదారులు చర్చలు జరుపుతున్నారని ఇండస్ట్రియల్ జోన్లలో అన్ని సమస్యలు పరిష్కరించి వారికి అనుకూల వాతావరణం కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అధికారులకు తెలియజేశారు. ల్యాండ్ రేట్లు, ఇతర మౌలిక సదుపాయాల సమస్యలన్నీ ఒక కొలిక్కి తీసుకురావాలన్నారు. శ్రీసిటీ తరహాలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంతో అధికారులు పనిచేయాలని మంత్రి టి.జి భరత్ సూచించారు. త్వరలోనే విజయవాడ, విశాఖతోపాటు ఇతర ఇండస్ట్రియల్ జోన్లను సందర్శిస్తానని చెప్పారు. ఇండస్ట్రియల్ జోన్ల అభివృద్ధిలో కింది స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో జెడ్.ఎంలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# త్వరలో మహిళా మూర్తులకు శుభవార్త

## 16 ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన రవాణా మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**కడప కార్పొరేషన్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** గత జగన్‌పాలనలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్వీర్యమైందని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విమర్శించారు. సీఎం నారా చంద్రబాబునాయుడు సుమారు 1400 బస్సులు ఏపీఎస్ ఆర్టీసీ పరిధి లోకి తెచ్చారని, సుమారు 400 బస్సులు రోడ్ల మీదికి వచ్చాయన్నారు. ఏ ఉద్దేశ్యంతో ఏపీఎస్ ఆర్టీసీ స్థాపించారో గత ఐదేళ్లలో నిర్వీర్యమైన సంస్థను గాడిలో పెట్టేందుకు సీఎం చర్యలు చేపడుతున్నారు. ఆదివారం కడప ఆర్టీసీ బస్ డిపోలో 16 నూతన ఆర్టీసీ బస్సులను రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కడప ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులురెడ్డి, ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర



రవాణా సంస్థ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నదన్నారు. మన జీవనంలో ఆర్టీసీ బస్సు ఒక భాగమని గ్రామాలకు కూడా ఆర్టీసీ బస్సులు వెళ్లడం జరుగుతోందన్నారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అతి త్వరలోనే మహిళా మూర్తులకు ఒక శుభవార్త చెబుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉన్నతాధికారులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మరో 400 మంది నోటరీలు

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్‌లో మరో 400మంది నోటరీలను నియమించుకునే అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 1300 మంది నోటరీలు ఉన్నారు.తాజా కేంద్రం కల్పించిన అవకాశంతో 1700మంది నోటరీలు అందుబాటులోకి రానున్నారు.ప్రస్తుతం నోటరీలు ఉన్న చోట కాకుండా తక్కువగా ఉన్న,అసలులేని చోట నోటరీలుగా పనిచేసేందుకు అనుమతులు ఇవ్వనున్నారు.న్యాయవాది వృత్తిలో ఉన్న వారి అనుభవం, ఇతర అంశాల ప్రాతిపదికన నోటరీలను రిజిస్ట్రేషన్ శాఖ ఎంపిక చేస్తోంది.అనేక కీలక ధృవీకరణ పత్రాలను నోటరీ చేయడం ఇప్పుడు తప్పని సరి అంశంగా మారింది.దీంతో నోటరీలు కోసం పలు సందర్భాల్లో ప్రజలు వెళ్ళాల్సి ఉంది.కొన్ని పట్టణాలు,మండల కేంద్రాల్లో నోటరీలు అస్సలు లేని పరిస్థితి ఉంది.ఈ పరిస్థితుల్లో అదనంగా 400 మంది నోటరీల ఏర్పాటుక9 కేంద్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది.ఇది న్యాయవాదులకు.ప్రజలకు మంచి కబురులాంటిది.నోటరీలను కచ్చితంగా వారు లేని చోటనే నియమించాలనే దిశలో ఏపీ ప్రభుత్వం భావిస్తున్నట్లు కీలక సమావేశం,కీలకంగా గిరిజన ప్రాంతాల్లో, శివారు మండలాల్లో నోటరీలను అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో ఆలోచన చేస్తోంది.త్వరలోనే నోటరీల నియామకానికి నోటిఫికేషన్ జారీ కానున్నది.

# గృహ నిర్మాణంలో అవినీతికి పాల్పడితే చర్యలు

## ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్

**సచివాలయం. ఆగస్టు 4. ప్రభాతవార్త:** పేదల ఇళ్ల స్థలాల కోసం భూముల కొనుగోళ్ల, గృహ నిర్మాణంలో అవినీతికిపాల్పడ్డ ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ స్పష్టం చేశారు. లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేసిపనులు నిలిపి వేసిన కాంట్రాక్టర్లకు రెండు వారాల గడువు ఇస్తున్నామని, తక్షణమే పనులు ప్రారంభించాలని మంత్రి మనోహార్ ఆదేశించారు. పలు ప్రాంతాల్లో పేదల కోసం ఉద్దేశించిన లే అవుట్లను, అక్కడి ఇళ్ల నిర్మాణాలను మంత్రి పరిశీలించారు. కొందరు లబ్ధిదారులు తమకు మంజూరు చేసిన స్థలం ఎక్కడుందో కూడా తెలియదని చెప్పడంతో మంత్రి విస్తుపోయారు. లబ్ధిదారులకు వారి స్థలాలు తెలిసే విధంగా బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. గృహ నిర్మాణ శాఖ నుంచి లబ్ధిదారులకు రావాల్సిన బకాయిలు వారం రోజుల్లో విడుదలయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల నిర్మాణానికి ఇస్తున్న ఆర్థిక సాయాన్ని త్వరలో పెంచుతామని మంత్రి నాదెండ్ల మనోహార్ తెలిపారు.



# తాడేపల్లిలో యువతిపె ఉన్మాది బ్లేడుతో దాడి

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** తాడేపల్లిలో దారుణం చోటుచేసుకుంది. వైద్య కళాశాల ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తున్న యువతిపై ఉన్మాది దాడికి పాల్పడ్డాడు. వడ్డేశ్వరంలోని హాస్టల్ వద్ద బ్లేడుతో దాడి చేశాడు. ఈ ఘటనలో యువతికి గాయాలయ్యాయి. ఘటనాస్థలాన్ని తాడేపల్లి పోలీసులు పరిశీలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణా జిల్లాకు చెందిన యువతి ఓ ప్రైవేటు వైద్యకళాశాలలో మూడేళ్లుగా నర్సుగా పనిచేస్తోంది. వైద్యకళాశాలకు చెందిన హాస్టల్‌లోనే ఉంటూ విధులకు హాజరవుతోంది. ఆదివారం సెలవు కావడంతో చర్చికి వెళ్లి హాస్టల్‌కు చేరుకుంది. ఈ క్రమంలో యువతితో మాట్లాడేందుకు బందరు సమీపంలోని క్రోసూరుకు చెందిన క్రాంతి మౌళి యత్నించాడు. తాను ప్రేమిస్తున్నాని పెళ్లి చేసుకోవాలని కోరాడు. దీనికి ఆమె నిరాకరించింది. దీంతో ఆగ్రహించిన క్రాంతి మౌళి తన వద్ద ఉన్న బ్లేడుతో యువతి మెడపై దాడి చేశాడు. భయంతో ఆ యువకుడిని పక్కకు నెట్టే క్రమంలో ఆమె చేతిపైనా గాయాలయ్యాయి. యువకుడు పారిపోయేందుకు యత్నించగా స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. యువతిని చికిత్స ఆస్పత్రికి పంపించారు. తాడేపల్లి సెంటర్‌లో ఈ తరహా నేరాలు అధికంగానే జరుగుతున్నాయి.గతంలోనే యువతులపై ఉన్మాద యువకులు దాడులు చేసిన ఘటనలు చోటు చేసుకున్నాయి.ఈ పరిస్థితుల రీత్యా ఈ కూడలిపై పోలీసులు గట్టి నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దడానికి కృషి

## మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి

**పలమనేరు, ఆగస్టు 4 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీ విజయం సాధించిన తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం సిఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంను అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తోందని మాజీ ముఖ్యమంత్రి, బిజెపి నాయకులు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమరనాధరెడ్డి ఆదివారం తన నివాసంలో ఇచ్చిన తేనీటి విందుకు మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా 15 వేల కోట్లరూపాయలు ఇవ్వడానికి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. అలాగే దేశంలోనే పెద్ద ప్రాజెక్టుపోలవరం అని ఈ ప్రాజెక్టు పూర్తయితే 7.20 లక్షలఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు, గోదావరిలో 10లక్షల ఎకరాల స్థిరీకరణ, కృష్ణా బేసిన్ కింద 13లక్షల ఎకరాలు స్థిరీకరణ మొత్తంగా 23 లక్షల ఎకరాల స్థిరీకరణ జరుగుతుందన్నారు. అలాగే 960 మెగావాట్ల హైడ్రో విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే కరెంటు ఉత్పత్తి యూనిట్ 10 నుండి 15 పైసలకే ఉత్పత్తి చేయ వచ్చునన్నారు. అలాగే కృష్ణానదీ జలాలు రాయలసీమకు అందుతాయన్నారు. రాష్ట్రం గత ప్రభుత్వ హయాంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నదని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ సమస్యలను సమర్థ వంతంగా పరిష్కరించి పాలనను గాడిలో పెడ్తుందన్నారు. ఎమ్మెల్యే ఎన్.



మీడియాతో మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే అమరనాధరెడ్డిలు

అమరనాధరెడ్డి మాట్లాడుతూ కీలపట్ల దేవస్థానం తిరుపతి–తిరుమలదేవస్థానం పరిధిలోకి తీసుకురావడంతో మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి పాత్రవుందని, ఆయన సిఎంగా వున్నప్పుడే కీలపట్ల దేవస్థానం టిటిడి పరిధిలోకి తీసుకువచ్చామన్నారు. ప్రస్తుతం కీలపట్ల దేవస్థానం ఏ విధంగా అభివృద్ధి చెందిందో మనందరికి కన్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా విలేకరులు కీలపట్ల రహదారి సింగిల్‌రోడ్డుగా వుందని దీనిని డబుల్ రోడ్డుగా మార్పు చేస్తే ప్రాచీన దేవస్థానం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన దృష్టికి తీసకురాగా కచ్చితంగా ఈ రోడ్డును వెడల్పు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అమరనాధరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్‌వి బాలాజీ, రామచంద్రనాయుడు, ఆర్‌బిసి కుట్టి, గిరి, ఖాజా పీర్, సోమశేఖర్‌గౌడ్, విజయభాస్కర్‌రెడ్డి, బిజెపి నాయకులు విజయ్, శరవణ, జనసేన నాయకులు దిలీప్, పూలచైతు, నాగరాజు, చందు, శివ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శివయ్య సేవకు పోటెత్తిన భక్త జనం

## 30వేల మంది దర్శనం

**శ్రీకాళహస్తి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** ఆదివారం అమావాస్య అరుదుగా వస్తుంది. ఈ నేపథ్యంలో ఈ అమావాస్యకు శివయ్య సేవలకు భక్తులు పోటెత్తారు. ఇక అభిషేకాలు రికార్డు. ఆలయ చరిత్రలోమొదటి సారి రాహుకేతుదోష నివారణ పూజలు పదివేలకుచేరాయి. ఆలయ ఆదాయం రూ. కోటి 95వేలు.గతంలో ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు 7597 కాగా ఆ రికార్డును అధిగమించి ఆదివారం సుమారు పదివేల పూజల రికార్డు నెలకొల్పింది.అయితే ఇటీవల శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పలు సంస్కరణలను సూచించారు. వాటిని అమలు చేయటంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్‌వియస్‌ఎన్‌మూర్తి పట్టుదలగా అమలు చేసారు.దాంతో ఆలయం రికార్డు సాధించింది. రికార్డు స్థాయిలో 143మంది అభిషేకాలు



జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్ర భిషేకాలు 53 జరిగాయి.అర్చనలు 146, గోపూజలకు 65మంది దీపారాధన 37 హోమాలు 18 జరిగినట్లు అధికారులు వివరించారు. ఆలయంలో వచ్చిన ప్రతి భక్తునికి సుదర్శనం, సత్వర దర్శనం కోసం డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఒ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం నాయుడు,ఎస్‌ఓ నాగభూషణం యాదవ్ పక్కా ప్రణాళికతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

# మాడవీధుల్లో వాహనసేవలు సాఫీగా సాగేలా చూద్దాం

## గ్యాలరీల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు ఉండాలి

## తనిఖీల్లో అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఏడాదిలో తొమ్మిదిరోజులు జరిగే బ్రహ్మోత్సవాల్లో స్వామివారి వాహనసేవలు మాఢవీధుల్లో సాఫీగా సాగేలా చూద్దామని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో ఆలయ మాఢవీధుల్లో భక్తులు సాఫీగా గ్యాలరీల్లోకి చేరుకోవడానికి, ప్రవేశ నిష్క్రమణ మార్గాలను గమనించారు. భక్తులు వాహనసేవలు వీక్షణకు గ్యాలరీల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు ఈ సారి నభూతోనభవిష్యతి అనేరీతిలో ఉండాలని అన్నారు. అక్టోబర్‌లో జరగనున్న ఏడుకొండల వెంకన్న బ్రహ్మోత్సవాల వాహనసేవలు,



మాఢవీధుల్లో హారతి పాయింట్లు, భక్తులకు కల్పించే సౌకర్యాలు, ఏర్పాట్లుపై ఆదివారం ఉదయం అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్‌ఒ నందకిశోర్, ఆలయ ఏవిఎస్‌ఒ మనోహర్‌తో కలసి వాహనమండపం, ఆలయం ముందు భాగం, మాఢవీధులు, తిరుమలనంబి ఆలయం వద్ద కదిలే వంతెన, గ్యాలరీలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. భక్తులు ప్రశాంతంగా స్వామివారి వాహనసేవలు వీక్షణతోబాటు మూలవిరాట్టు దర్శనం చేసుకునేలా చూడాలని సూచించారు.

# శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

## రాష్ట్రమంత్రి శ్రీనివాస్



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఉదయం ఆయన స్వామివారిని దర్శించు కున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తిరుమల సమాచారం

# 15 నుంచి శ్రీవారి పవిత్రోత్సవాలు

## 14న అంకురార్పణ

**తిరుమల, ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మూడురోజులు పవిత్రోత్సవాలు వేడుకగా జరగనున్నాయి. ప్రతి ఏటా శ్రావణమాసంలో శుక్లపక్షంలో వచ్చే ఏకాదశి, ద్వాదశి, త్రయోదశిరోజు మూడు రోజులు శ్రీవారి ఉత్సవమూర్తులకు పవిత్రోత్సవాలను నిర్వహిస్తారు. సంవత్సరంలో ప్రతి రోజూ స్వామివారి ఆలయంలో జరిగే పూజలు, అర్చనలు, ప్రత్యేక ఆరాధన సమయంలో భక్తుల నుండిగానీ, ఆలయ అర్చకులు, సిబ్బందివల్లగానీ కొన్ని పొరబాట్లు జరిగే అవకాశం ఉంటుంది. దీనివల్ల శ్రీవారి ఆలయానికి ఉన్న పవిత్రతకు ఏదైనా లోపం జరిగే అవకాశం ఉందని ప్రతి ఏటా ఈ పొరబాట్లు తొలగిపోవాలని



ఆగ మోక్తంగా నియమాలను అనుసరించి పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఈ పవిత్రోత్సవలకు ఆగస్టు 14వతేదీ బుధవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహిస్తారు.

## ఈనెలలో రెండు గరుడసేవలు

# 9న గరుడపంచమి, 19న పౌర్ణమి



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్ప గరుడసేవకు ఎంతో విశిష్టత ఉంది. గరుడసేవలో స్వామివారు లక్ష్మీకాసుల హారం, పచ్చులహారం, మరిన్ని అమూల్యమైన ఆభరణాలు ధరించి ఆలయ మాఢవీధుల్లో భక్తులకు కటాక్షిస్తారు. ఏటా బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు లక్షలాదిమంది భక్తులు ఆంధ్ర, తమిళనాడు,కర్నాటక రాష్ట్రాల నుండి భారీగా తరలిరావడం పరిపాటి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుమలలో ప్రతినెలా పౌర్ణమి రోజున గరుడసేవ నిర్వహిస్తారు. ఆగస్టునెలలో రెండుసార్లు గరుడసేవ జరగ నుంది. 108 వైష్ణవదివ్యదేశాలలో గరుడసేవకు విశిష్టత ఉంది. ఈ కారణంగా ఈనెల 9వతేదీ శుక్రవారం గరుడపంచమి పర్వదినం కావడంతో ఆరోజు శేషాద్రి వాసుడు గరుడవాహనంపై ఊరేగుతారు. ఆరోజు సాయంత్రం7గంటలకు మలయప్ప వాహనంపై అధిరోహించి భక్తులకు అభయ మిస్తారు. కాగా ఈనెల 19వతేదీశ్రావణ పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆరోజు రాత్రి గరుడసేవ జరుగుతుంది. భక్తులు ఈ విషయం తెలుసుకుని గరుడసేవ వీక్షించాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

# వయోవృద్ధుల శ్రీవారి దర్శనంపై అపోహాలు నమ్మొద్దు

## ఆన్‌లైన్‌లోనే టిక్కెట్లు బుకింగ్

**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ప్రత్యేక దర్శనంలో వయోవృద్ధులకు, దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విధానంలో ఎలాంటి మార్పుచేయలేదని టిటిడి తెలిపింది. వయోవృద్ధుల దర్శనాలకు సంబంధించి తప్పుదోవ పట్టించే కొన్ని దుష్ప్రచారాలు అవాస్తవమని పేర్కొంది. ప్రతిరోజూ వెయ్యిమందికి వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం టిటిడి ప్రతినెల23వతేదీ మధ్యాహ్నం 3గంటలకు మూడునెలల ముందుగానే ఆన్‌లైన్ కోటాను విడుదల చేస్తుంది. టిక్కెట్ పొందిన వ్యక్తికి 50రూపాయలు లడ్డూ ఒకటి ఉచితంగా లభిస్తుంది. తిరుమలలో తిరుమలనంబి ఆలయానికి ఆనుకుని ఉన్న సీనియర్ సిటిజన్/



పిహెచ్‌సి లైన్‌ద్వారా ప్రతిరోజూ మధ్యాహ్నం 3గంటలకు శ్రీవారి దర్శనానికి అనుమతినిస్తారు. అయితే సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలుప్రచారం చేస్తున్నారని, నమ్మవద్దని టిటిడి విజ్ఞప్తి చేసింది. టిటిడి అధికారిక వెబ్ సైట్ "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తిరుమల.ఓఆర్‌జి, హెచ్‌టిటిపిఎస్://టిటిదేవస్థానమ్స్.ఎపి.ఇన్"ను మాత్రమే సంప్రదించాలని పేర్కొంది.

# ఇళ్ల నిర్మాణాలు యేడాదిలో పూర్తి

## లబ్ధిదారులకు అందజేయాలనేది సిఎం లక్ష్యం: మంత్రి పార్థసారథి



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అల్పాదాయవర్గాలకు చెందినపేదప్రజలకు ,జర్నలిస్టులకు తక్కువ ధరతో ఇల్లు అం దించాలని సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్రసమాచార పౌరసంబంధాలు, గృహనిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. రాష్ట్రంలో టిడ్కో ఇల్లు, పిఎంఎవైక్రింద పురోగతిలో ఉన్న ఇల్లు, పెండింగ్‌ఇళ్ళ నిర్మాణాలను ఒకప్రణాళిక బద్ధంగా లక్ష్యాలను నిర్ధేశించుకుని, ఒక సంవత్సరంలో పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేసేలా ముఖ్యమంత్రి చేసిన సూచనలు అమలు చేస్తామన్నారు. గృహనిర్మాణాల్లో లక్ష్యసాధన పూర్తిచేయాలని ఉన్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రజల సంక్షేమం,అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్‌కు, మంత్రి నారా లోకేశ్‌కు దేవదేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు మంత్రి పార్థసారధి తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో మంత్రి ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. మంత్రి వెంట తిరుపతి జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి బాలకొండయ్య, జిల్లా గృహనిర్మాణ అధికారి వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

# భక్తులకు చక్కటి దర్శన ఏర్పాట్లు

## కేంద్ర సహాయమంత్రి శ్రీనివాసవర్మ

**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న ప్రతి భక్తునికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం సంతోషంగా చేసుకునేలా టిటిడి అధికారులు చక్కటి ప్రణాళిక అమలు చేస్తున్నారని కేంద్ర ఉక్కుభారీ పరిశ్రమల సహాయమంత్రి శ్రీనివాసవర్మ తెలిపారు. తిరుమలలో భక్తులు సౌకర్యాల మెరుగు, అన్నప్రసాదాలు, లడ్డూప్రసాదం నాణ్యత ఎంతో పెంపొందిందని అన్నారు. ఆదివారం ఉదయం ఆయన విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వ రస్వామిని దర్శనం చేసుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట బిజెపి



రాష్ట్ర అధికారప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.

# అందరికీ మంచి జరగాలని ప్రార్థించాం

## అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని, ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ తెలిపారు. ఆదివారం ఉదయం ఆయన నియోజకవర్గ ముఖ్య అనుచరులతో కలసి తిరుమలకు వచ్చారు. గాజుల ఆదెన్న, మురళీదర్, రాయల్ మురళి, అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిశీలకుడు లక్ష్మీనారాయణ, కొండవీటి సుధాకర్‌నాయుడు, కూచీ హరిప్రసాద్, తొండపునాటి రమేష్,సుధాకర్ యాదవ్, మార్కెట్ శ్రీహరి, చంటి, లక్ష్మీ నరసింహా, నరసింహులుతో కలసి ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు.

4-8Pg6exHMNWJQE.qxd:4-8Pg6exHMNWJQE.qxd 1/1/02 6:45 AM Page 1





ఆదివారం దుర్గమ్మకు ఆషాఢం సారె సమర్పించేందుకు వస్తున్న ఇఒ కెఎస్‌రామారావు దంపతులు, ఆలయ సిబ్బంది

# 23న శ్రావణ వరలక్ష్మీ వ్రతాలు

## దుర్గమ్మకు ఆలయ సిబ్బంది ఆషాఢం సారె

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఆషాడమాసం చివరి రోజు ఆదివారం అమావాస్య రోజున ఆలయ సిబ్బంది, వేదపండితులు అర్చకులతో సహా కూడి ఆషాడం సారెను అందించారు. అర్చక స్వాములు ఆషాడం సారెకు పూజలు నిర్వహించి వారికి వేదాశీర్వచనాలు అందించారు. అలాగే శ్రావణమాసం సందర్భంగా 23వ తేదీన ఆలయంలోసామూహికవరలక్ష్మివ్రతాలు రూ.1500/-లు ఆర్జితసేవగాను, ఉచిత సేవగాను నిర్వహించనున్నారు. **నిత్యాన్నదాన పథాకానికి విరాళం :** దుర్గమ్మ ఆల యంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి ముస్తఫా నగర్, చీరాలకు చెందిన మద్దుల నాగేశ్వరరావు కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం రు.1,00,000ల విరాళాన్ని ఈవో కెఎస్ రామా రావుకు అందించారు. ఆయనకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపం డితులు వేదాశీర్వచనం పలికారు. ఆలయంలో లోక సంరక్షణార్ధం ప్రతి ఆదివారం లాగానే సూర్యారాధన నిర్వహించారు.

**అలరించిన నృత్యవైభవం:**

దుర్గమ్మ ఆలయంలో ధర్మపథంలో భాగంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం విజయవాడకు చెందిన శ్రీ భాగవతుల వెంకట రామశర్మ బృందం నృత్యం హృద్యంగా ప్రదర్శించి భక్తుల మన్ననలందుకున్నారు.



# వాండర్సే వండర్స్..రెండో వన్డేలో శ్రీలంక విజయం

## 32 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి



**కొలంబో, ఆగస్టు 4:** పొట్టిసిరీస్‌లో శ్రీలంకను అల్లాడించిన భారత జట్టు వన్డే సిరీస్‌లో తేలిపోతోంది. తొలి వన్డేను అనూహ్యంగా టైతో ముగించిన టీమిండియా రెండో వన్డేలో స్పిన్‌ఉచ్చులో వణికిపోయింది. కెప్టెన్ రోహిత్‌శర్మ 62తో మెరుపు ఆరంభం ఇచ్చినా లంక లెగ్ స్పిన్నర్ జెఫ్రీ వాండర్స్ 33 పరుగులిచ్చి ఆరు వికెట్లు తీసి ఒంటిచేత్తో మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. ప్రేమదాస స్టేడియంలో భారత టాపార్డర్, మిడిలార్డర్‌ను డగౌట్‌కు పంపి లంకను గెలిపించాడు. అయితే అక్షర్‌పటేల్ 44, వాషింగ్టన్‌సుందర్‌లు 15 పరుగులతో మొండిగా పోరాడి ఆశలు రేపారు. కానీ గత మ్యాచ్‌లో చివరి రెండు వికెట్లు తీసిన లంక సారథి చరిత అసలంక(3/20) టెయిలెండర్ల పని పట్టాడు. దాంతో ఆతిథ్య జట్టు 32 పరుగులతో గెలిచి మూడు వన్డేల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. వన్డే సిరీస్‌లో బోణీ కొట్టేందుకు సిద్ధమైన భారత్ రెండో వన్డేలో లంకను స్వల్ప స్కోరుకే కట్టడిచేసింది. ఆతిథ్య జట్టు నిర్దేశించిన ఒక మోస్తరు ఛేదనలో భారత కెప్టెన్ రోహిత్‌శర్మ దూకుడు చూపించాడు. లంక బౌలర్లను ఉతికేస్తూ వరుసగా రెండో 50తో దూసుకుపోయాడు. కమిండ్ మెండిస్ వేసిన 10వ ఓవర్ నాలుగో బంతిని సిక్సర్‌గా మిలిచినరోహిత్ అర్ధసెంచరీ పూర్తిచేసుకున్నాడు. దాంతో పవర్‌ప్లేలో టీమిండియా పవర్‌ప్లేలో 76పరుగులు చేసింది. ఆదశలో రోహిత్‌సేన ఆడుతూ పాడుతూ గెలుస్తుందని భావించారు. కానీ ఒకే ఒక్కడు మ్యాచ్‌ను మలుపు తిప్పేసాడు. గాయపడిన హసరంగ స్థానంలో ఛాన్స్ సాధించిన లెగ్ స్పిన్నర్ జెఫ్రీ వాండర్సే 33 పరుగులిచ్చి ఆరు వికెట్లు తీసాడు. అతి విజృంభణతో ఒకదశలో 97తో పటిష్టస్థితిలో ఉన్న భారత్ ఒక్కసారిగా పడిపోయింది హసరంగ స్థానంలో వచ్చిన వాండర్సే 50 పరుగుల వ్యవధిలోనే ఆరువికెట్లు తీసి టీమిండియాను పీకల్లోతు కష్టాల్లోకి నెట్టాడు. తొలుత రోహిత్ వికెట్ తీసిన వాండర్సే ఆ తర్వాత వరుసగా శుభ్‌మన్‌గిల్ 35పరుగులవద్ద, విరాట్‌కోహ్లీ 14, శ్రేయస్ అయ్యర్ ఏడు పరుగులవద్ద ఔటచేసాడు. అలాగే శివందూబే, కెఎల్‌రాహుల్‌ను పరుగులే చేయనీయలేదు. స్టార్ ఆటగాళ్లంతా డగౌట్‌కు చేరినవేళ అక్షర్‌పటేల్ 44, వాషింగ్టన్ సుందర్15లుఅసమాన పోరాటంచేసారు. ఈ ఇద్దరూ స్వల్ప వనయవధిలో వెనుదిరగడంతో ఓటమి దాదాపు ఖరారయింది. కుల్దీప్ యాదవ్ ఏడు, సిరాజ్ 4పరుగులతో కాసేపు ప్రతిఘటించినా అసలంక ధాటికి చేతులెత్తేసారు. దాంతో టీమిండియా 32 పరుగుల ఓటమిని చవిచూసింది. టాస్ గెలిచిన శ్రీలంక రెండో వన్డేలో సమిష్టి పోరాటంతో మోస్తరు స్కోరు చేసింది. భారత బౌలర్ల ధాటికి 200 లోపే ఆలౌట్ అయ్యేలా కనిపించిన లంక 240 పరుగులుచేసింది. ఓపెనర్ అవిష్క ఫెర్నాండో 40, కమిందు మెండిస్40 పరుగులతో రాణించగా గత మ్యాచ్‌హీరో దునిత్ వెల్లలాగే 39 పరుగులు చేసిమరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మెండిస్‌తో కలిసి వెల్లలాగే ఏడో వికెట్‌కు 76 పరుగులు జోడించి పరువు నిలిపాడు. చివరిలో అకిల ధనంజయ 15 పరుగులుచేసి ఝళిపించడంతో ఆతిథ్య జట్టు భారత్‌కు 241 పరుగుల లక్ష్యం నిర్దేశించింది. భారత బౌలర్లలో సుందర్‌మూడు, కుల్దీప్‌యాదవ్ రెండు వికెట్లుతీసారు.

# ఎరువుల్లో రూ.2 కోట్లుపైగా స్వాహా

### తెలంగాణ మార్క్‌ఫెడ్ అక్రమాలు

### ఎరువుల విక్రయం, లెడ్జర్లలోనూ తప్పుడు లెక్కలు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** తెలంగాణ మార్క్ ఫెడ్‌లో అక్రమాలు తీగ లాగితే డొంక కదిలి నట్ల యింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, నల్లగొండ, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో ఎరువుల అమ్మకాలకు సంబంధించిన సొమ్ము స్వాహా చేసినట్లు వెల్లడవుతోంది. ఇవే కాకుండా ఈ అక్రమాలు మరిన్ని జిల్లాల్లో జరిగినట్లు గుర్తించారు. పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్లా జిల్లాల్లో కూడా ఎరువుల అమ్మకాల్లో అవకతవకలు జరిగినట్లు తెలియవచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల సొమ్ము దాదాపు 2 కోట్ల రూపాయల వరకూ పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే ఈ అక్రమాలపై ఉన్నతాధికారులు విచారణ చేస్తు న్నట్లు సమాచారం. 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మార్క్‌ఫెడ్ ప్రధాన కార్యాలయ అధికారి నేతృత్వంలోని బృందం కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్ల, సిద్దిపేట్, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్కర్నూలు, నారాయణపేట్ జిల్లాల్లో తనిఖీలు చేసి ఎరువుల విక్రయానికి సంబంధించిన రికార్డులు, బ్యాంకు ఖాతాల్లో ఉన్న సొమ్మును విచారించింది. ఈ విచారణలో 76.77 లక్షల రూపాయల సొమ్మును పక్కదారి పట్టించినట్లు వెల్లడైంది. గతంలో ఖమ్మం జిల్లాలో 40 లక్షల రూపాయలు, నల్లగొండ జిల్లాలో 60 లక్షల రూపాయలు, ఆదిలాబాద్ జిల్లాలో 50 లక్షల రూపాయల మేర పక్కదారి పట్టించి విషయంలో వెలుగు చూసింది. దీనికి బాధ్యులైన అధికారిని ఇప్పటికే సస్పెండ్ చేశారు. మార్క్‌ఫెడ్ ద్వారా జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీల (డీసీఎంఎస్)ల ద్వారా ఏర్పాటు చేసిన సేల్ పాయింట్లలో ఈ అక్రమాలు జరిగినట్లు సమాచారం. సేల్ పాయింట్లలో ఎరువుల అమ్మకాల్లో రికార్డుల నిర్వహణలో తప్పుడు లెక్కలు చూపడం ద్వారా కోట్ల రూపాయలను కొల్లగొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. మరోపక్క మార్క్‌ఫెడ్ అధికారులు ఈ అక్రమాలపై విచారణ జరుపుగుతున్నారు. కరీంనగర్ జిల్లాలో 60 లక్షల రూపాయల మేర ఎరువుల అమ్మకం సొమ్ము దుర్వినియోగం అయినట్లు విచారణ అధికారి అయిన మార్క్‌ఫశ్రీడ్ ఛీఫ్ ఫెర్టిలైజర్ మేనేజర్ గుర్తించినట్లు తెలియవచ్చింది.



# విభజన సమస్యల పరిష్కారానికి కమిటీలు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న విభజన సమస్యలను ఒక కొలిక్కి తీసుకు వచ్చేందుకు రెండు ప్రభుత్వాలు అధికారుల స్థాయి కమిటీలను ఏర్పాటు చేశాయి. తెలంగాణ తరపున రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ముగ్గురు అధికారులు ఉండగా, వీరిలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు (విభజన సమస్యల కోసం ఏర్పడిన వివాదాల పరిష్కార కమిటీ బాధ్యులు), ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యాదర్శి శేషాద్రి ఉన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ తరపున కూడా ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు అయిన కమిటీలో ఆ రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి సభ్యులుగా ఉన్నారు. త్వరలోనే ఈ రెండు కమిటీలు తమ తొలి సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించేందుకు సిద్ధమవుతున్నాయి. దీనికి సంబంధించిన ఎజెండాపై సంబంధిత అధికారులు కసరత్తు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విదేశీ పర్యటనలో ఉన్నందున దాన్ని ముగించుకుని వచ్చిన తర్వాత ఈ రెండు కమిటీల మధ్య మొదటి సమావేశం జరగనుంది. కాగా మరోవైపు మంత్రుల స్థాయిలోనూ కమిటీలు ఏర్పాటు కావాల్సి ఉంది. తెలంగాణ తరపున డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉండగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైపు నుండి కమిటీలో ఎవరు ఉంటారనేది ఇంకా నిర్ధిష్టత లేకుండా ఉంది.

# 14న చెన్నై తాగునీటిపై కెఆర్ఎంబి నిర్ణయం

### సీతారామ ప్రాజెక్టు డిపిఆర్‌పై చర్చించనున్న జిఆర్ఎంబి

### ఎన్‌డబ్ల్యుడిఎ చైర్మన్ భూపాల్‌సింగ్ నేతృత్వంలో

### 9న గోదావరి, కావేరి అనుసంధాన సమావేశం

### 13న జిఆర్ఎంబి, 14న కెఆర్ఎంబి సమావేశాలు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** గోదావరి నది యాజమాన్య బోర్డు, కృష్ణానది యాజమాన్య బోర్డులు, జాతీయ జలాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గోదావరి కావేరి అనుసంధానం సమావేశాలు ఈ నెలలో వరుసగా జరగబోతున్నాయి. కృష్ణానది యాజమాన్య బోర్డు 14న ఉదయం 11 గంటలకు ఆన్‌లైన్ విధానంలో జరుగ బోతున్నది.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో కృష్ణానది యాజమాన్య బోర్డు సమావేశమై చెన్నై నగరానికి తాగునీరు అందించేందుక నిర్ణయం తీసుకోనున్నది. ఈ మేరకు మెంబర్ సెక్రటరీ రాయ్‌పురే ఒక పత్రికా ప్రకట నలో తెలిపారు. 13న జిఆర్ఎంబి కూడా సమావేశం కాబోతున్నది. గోదావరి యాజమాన్య బోర్డుకు సీతారామ ఎత్తిపోతల పథకం సీతారామా బహుళార్థక సాధక ప్రాజెక్టు సంపూర్ణ ప్రణాళిక నివేదికను తెలంగాణ ప్రభుత్వం సమర్పించనున్నది. దీనిపై ఈనెల 6న సమావేశం జరుగాల్సి ఉండగా తెలంగాణ అభ్యంతరం మేరకు వాయిదా వేశారు.

అయితే ఈ నెల 13న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు హాజరుకావాలని జిఆర్ఎంబి కోరింది. మరో వైపు గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై తెలం గాణ ప్రభుత్వం అభ్యంతరాలను చర్చించేందుకు జాతీయ జలాభివృద్ధి సంస్థ ఈ నెల 9న ప్రత్యేక సమావేశం నిర్వహించనుంది. ఎర్రమంజిల్‌లోని జలసౌధలో జాతీయ జలాభివృద్ధి అథారిటీ చైర్మన్ భూపాల్‌సింగ్ నేతృత్వంలో సమావేశం కొనసాగనుంది. ఎన్‌డబ్ల్యుడిఎ అధికారులు తెలంగాణ అధికారులకు సమాచారం ఇచ్చారు. గోదావరి కావేరి రివర్ లింక్ ప్రాజెక్టు ఎక్కడ చేపట్టాలనే అంశంపై చాలాకాలంగా చర్చ జరుగుతుంది. ముందుగా సమ్మక్క సాగర్, ఇచ్చంపల్లి ప్రాజెక్టుల ప్రతిపాదనలు తెలంగాణ తిరస్కరిస్తున్నది. ఇంద్రావతి గోదావరిలో కలిసిన ప్రదేశం తరువాత కొత్త ప్రాజెక్టు తరలింపునకు తీసుకోవాలని తెలంగాణకు ఎన్‌డబ్ల్యుడిఎ సూచిస్తున్నది. తెలంగాణ అనుమానాలు, భయాలు సందేహాలకు పరిష్కారం చూపే దిశగా ఈ సమావేశం ఉండబోతుంది.

# కేరళ వయనాడ్ బాధితులకు తెలుగు సినీపరిశ్రమ అండ

### చిరంజీవి, రామచరణ్, అల్లు అర్జున్ విరాళం

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ప్రకృతి విలయతాండవంలో దెబ్బతిన్న కేరళ లోని వయనాడ్ బాధితులకు తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఆపన్న హస్తం అంది స్తోంది. మేమున్నాం అంటూ బాధితులకు అండదండలు అందచేస్తోంది. ఇందులో భాగంగా మెగాస్టార్ చిరంజీవి, రామచరణ్ ఇరు వురు కేరళ సిఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయనిధి)కి కోటి రూపాయలు విరాళం అందిస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. ఈ ప్రకృతి విపత్తులో వందలాది మంది ప్రాణాలు కోల్పోవడం కలచి వేసిందన్నారు. బాధిత కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. కాగా కేరళ వయనాడ్ బాధితుల సహాయార్థం అల్లు అర్జున్ 25 లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. వయనాడ్‌లో ఇటీవలి భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడటం పట్ల తాను చాలా బాధపడ్డానని పేర్కొన్నారు. కేరళ ఎల్లప్పుడూ తనకు చాలా ప్రేమను ఇస్తోందన్నారు. పునరావాస పనులకు మద్దతుగా కేరళ ముఖ్యమంత్రి సహాయ నిధికి 25 లక్షల రూపాయలను విరాళంగా ఇవ్వడం ద్వారా నా వంతు కృషి చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. వయ నాడ్ బాధితుల భద్రత, బలం కోసం దేవుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఆరేళ్లలో ఆరు కి.మీ కారిడార్ పూర్తి చేయలేరా?

### కెసిఆర్, కెటిఆర్ సిగ్గుపడాలి : అధికారులపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్ (ఉప్పల్), ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ పనుల ఆలస్యంపై రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరేళ్ల అయిన ఉప్పల్ కారిడార్ పూర్తి చేయకపోవడం గత ప్రభుత్వం తప్పిదమేనని ఆయన విమర్శించారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ పనులను మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఆర్అండ్‌బి ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్‌రాజ్, సెక్రటరీ హరిచందన, ఈఎన్‌సి గణపతిరెడ్డి, ఎంఒఆర్‌టి హెచ్ రీజనల్ ఆఫీసర్ రజాక్‌కుష్వా, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు ఎం.పరమేశ్వర్‌రెడ్డి, వజ్రేష్‌యాదవ్ తదితరులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా నారపల్లిలో జరి గిన విలేకరుల సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉండి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేస్తున్నామని చెప్పారని, ఆరు సంవత్సరాలు గడిచినా ఉప్పల్ ఫ్లైఓవర్ పూర్తి చేయలేదన్నారు. ఉప్పల్ ఫ్లైఓవర్ గురించి ఎంపిగా రేవంత్‌రెడ్డి పార్లమెంట్‌లో పదిసార్లు అడిగారని తెలిపారు. ఉప్పల్, నారపల్లి కారిడార్ పూర్తి చేసేందుకు మరో రూ.500 కోట్లు అధనపువ్యయంగాఅంచనాఅవుతుందని తెలిపారు.



ఉప్పల్, నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులపై అధికారులతో సమీక్ష చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి, ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు

**పది రోజుల్లో పనులు చేపట్టాలి : మంత్రి**

పది రోజుల్లో ఉప్పల్ చౌరస్తా నుంచి ఘట్‌కేసర్ ఒఆర్ఆర్ వరకు రోడ్డు పనులు చేపట్టాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశించారు. ఉప్పల్ ఫ్లైఓవర్ పనులు దసరా నాటికి ప్రారంభిస్తామని తెలిపారు. 18 నెలల్లో ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తి కావాలని నేషనల్ హైవే అథారిటీ, ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. ఉప్పల్ ఫ్లైఓవర్ నిర్మించే విషంలో గత ప్రభుత్వం చేసిన అశ్రద్ధ, ఆలసత్వం వల్ల పనులు పూర్తి కాలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్దతో పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. డిసెంబర్‌లో మూసీ ప్రక్షాళన పనులు చేపడుతామని పేర్కొన్నారు. నవంబర్ ఒకటో తేది నుంచి అంబర్‌పేట ఫ్లైఓవర్ ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని తెలిపారు. మూడు నెలలో విజయవాడ, హైదరాబాద్ జాతీయ రహదారి ఆరు లైన్ల రోడ్డు పూర్తి చేస్తామని తెలిపారు.

**అప్పులకు రూ.7వేల కోట్లు వడ్డీ కడుతున్నాం**

గత ప్రభుత్వం చేసిన అప్పులకు రూ.7 కోట్ల వడ్డీ కడుతున్నామని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సబితా ఇంద్రారెడ్డికి మంత్రి పదవి ఇస్తే ఆ తర్వాత మంత్రి పదవి కోసం పార్టీ మారారని పేర్కొన్నారు. సభలో మహిళలు కంటతడి పెట్టలేదని, నవ్వుకున్నారని తెలిపారు. కెసిఆర్ ప్రతిపక్ష హోదాలో ఉంటే ఉండాలి లేదా ఎమ్మెల్యేపదవికిరాజీనామా చేయాలన్నారు.

**అధికారులపై మంత్రి కోమటిరెడ్డి అగ్రహం**

ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు ఆలస్యం కావడంపై మంత్రి కోమటిరెడ్డి అర్అండ్‌బి, జాతీయ రహదారుల శాఖ అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే పనులు పూర్తి కాలేదని, పది రోజుల్లో కలర్టు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు కాంట్రాక్టర్ల మీద సాకు చూపి తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. 2018 నుంచి పనులు చేస్తున్నా పూర్తి కాకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి సిగ్గుచేటని, వర్షాకాలంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నామని, తక్షణమే మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా ఈనెల 7వ తేది నుంచి పనులు ప్రారంభిస్తామని ఆర్వో పుష్ప మంత్రికి వివరించారు.

# హిందూ కార్పొరేట్ దేశ నిర్మాణ లక్ష్యంగా గిరిజనులపై మారణకాండ

### మావోయిస్టు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** హిందూ కార్పొరేట్ దేశ నిర్మాణ లక్ష్యంగా గిరిజనులపై మారణకాండను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొనసాగి స్తున్న దని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(మావోయిస్ట్) దండ కారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ఒక ప్రకటనలో విమర్శించింది. దేశ సహజ వనరు లను కొల్లగొడుతున్న స్వదేశి, విదేశి కార్పొరేట్ దిగ్గజాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆదివాసీలను, జనాదరణ పొందిన వారి నాయకత్వంను నిర్మూలిం చడానికి ఆపరేషన్ కగార్ పేరుతో మారణహోం సృష్టిస్తున్నారని ఆరోపించారు.

సుక్మా, బిజాపూర్ జిల్లాలోని గిరిజన అటవి ప్రాంతాలలో ఉన్న పోలీ సు శిబిరాల్లో యుద్ధ ట్యాంకులను మోహరించి గ్రామాలపై ఐదు కి.మి పరిధిని చేధించే రాకెట్లను అటవీగ్రామాలపై ప్రయోగిస్తున్నారని స్పెషల్ జోనల్ కమిటి పత్రికా ప్రకటనలో పేర్కొంది. డ్రోన్స్, విమానాల ద్వారా బాంబు దాడులు చేస్తున్నారని దండకారణ్య స్పెషల్ జోన్ తెలిపింది.

చత్తీస్ గఢ్‌లో జనవరి 1న బీజాపూర్ జిల్లా ముదవెండిలో డిఆర్‌జి జవాన్ విచక్షణా రహితంగా కాల్చడంతో తల్లి ఒడిలోని బాలిక మృతిచెందిందని దండకారణ్య స్పెషల్ జోన్ పత్రికా ప్రకటనలో తెలపింది. అదే జిల్లాలో ఏప్రిల్ 2న ఐదు వేల మంది పోలీసులు 14 మంది పిఎల్‌జిఏ దళాలను చుట్టుముట్టి భీకర దాడిని మొదలు పెట్టాయని ఆరోపించింది. కర్చోలి గ్రామంలో ఆశ్రయ మిచ్చి న ఏడుగురు పౌరులను బలవంతంగా ఇళ్లనుంచి తీసుకెళ్లి చంపివేశారని పేర్కొంది.

కంకేర్ జిల్లా అప్టోలా కల్పర్ అడ వుల్లో పిఎల్‌జిఏ దళంను వెయ్యిమంది పోలీసులు ఏప్రిల్ 16న చుట్టుముట్టి 29 మందిని చంపారని, మే10న పిడియాలో అడవిలో ఉత్పత్తులు సేకరించే సాధరణ ప్రజలను విచక్షణ రహితంగా కాల్చిచంపి మావోయిస్టులని ఆరోపించారు.

# ఒలింపిక్స్‌కు వెళ్లేందుకు పంజాబ్ సిఎంకు అనుమతి నిరాకరణ

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** పారిస్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఒలింపిక్స్ క్రీడలకు వెళ్లేందుకు పంజాబ్ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర చీఫ్ భగవంత్ మాన్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతిని నిరాకరించింది. భారత్ హాకీ జట్టు క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ వీక్షించేందుకు భగవంత్ మాన్ ఆదివారం ప్యారిస్ వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్యారిస్‌లో హాకీ జట్టు ఫైనల్ మ్యాచ్‌ను తిలకించేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా కేంద్రానికి విజ్ఞప్తిచేశారు. అయితే జెడ్ ప్లస్ కేటగిరీ సెక్యూరిటీ ఉన్న ముఖ్యమంత్రికి ఇంత తక్కువ సమయంలో అంతర్జాతీయంగా భద్రత కల్పిండంసాధ్యం కాదని కేంద్రం స్పష్టం చేసింది. ఈఅనుమతి నిరాకరణ విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయానికి సమాచారం పంపించింది. కాగా సీనియర్ నేతలు విదేశాలకు వెళ్లాలంటే విదేశీ వ్యవహారల మంత్రిత్వ శాఖ నుండి పొలిటికల్ క్లియరెన్స్ తప్పనిసరి అవసరం ఉంది.

# పారిస్ ఒలింపిక్స్‌కు తెలంగాణ అధికార బృందం

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** పారిస్‌లో జరుగుతున్న ఒలంపిక్స్‌ను సందర్శించేందుకు తెలంగాణ అధికార బృందం ఆదివారం బయలు దేరింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె.శివసేనారెడ్డి నేతృత్వంలో ప్రభుత్వ సలహాదారులు (క్రీడలు)జితేందర్‌రెడ్డి, శాసనమండలి సభ్యుడు మహేశ్‌కుమార్‌గౌడ్, విసిఅండ్ఎండి ఎ సోని బాలా దేవి, ఎన్.ప్రకాశ్‌రెడ్డి కేంద్ర మాజీమంత్రి ఎస్ వేణుగోపాలచారి, ఎం రవీం దర్‌రెడ్డిలతో కూడినబృందం వెళ్లారు. భారతీయ క్రీడాకారులకు నైతి మద్దతు ఇవ్వడంతోపాటు తెలంగాణలో స్పోర్ట్ పాలసీని మెరుగైన పద్దతితో ఆచరించ డానికి ఈ పర్యటన అనుభవాలను ఉపయోగించుకుంటామని శివసేనారెడ్డి తెలిపారు. క్రీడా స్టేడియంలను సందర్శించడం, ఒలపంపిక్ పోటీల ఏర్పాటు, భవిష్యత్‌లో ఒలంపిక్స్ నిర్వహణకు ఉన్న అవకాశాలు పరిశీలన వివిధ దేశాలు క్రీడలోలన అభివృద్ధి సాధించడానికి అనుసరిస్తున్న విధానాలు పతకాల పట్టికలో వివిధ దేశాలు ముందజలో ఉండానికి దోహదం చేసిన పరిశీలిస్తామని తెలిపారు.

# 2029లో కూడా అధికారం ఎన్డీయేదే

## మళ్లీ మోడీయే ప్రధాని


### చండీఘడ్‌లో హోంమంత్రి అమిత్‌షా



**చండీఘడ్,ఆగస్టు 4:** విపక్షాలు ఎంతచేసినా కూడా 2029లో మళ్లీ ఎన్డీయే అధికారంలోకి వస్తుందని మళ్లీ నరేంద్రమోడీయే ప్రధాని అవుతారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పష్టం చేసారు. గడచిన మూడు సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుచుకున్న స్థానాలకంటే బిజెపికి ఈ ఎన్నికల్లో అధిక స్థానాలు లభించాయనే విషయం వారికి తెలియదని ఎద్దేవాచేసారు. అస్థిరతను కోరుకుంటున్న ఈ నాయకులు పదేపదే ఈ ప్రభుత్వం ఎక్కువ కాలం కొనసాగదని ప్రచారంచేస్తున్నారని, తమ ప్రభుత్వం వచ్చే ఐదేళ్ల పదవీకాలం పూర్తిచేయడంతోపాటు రానున్న ఎన్నికల్లోను విజయం సాధించి మరలి ఎన్డీయే ప్రభుత్వం కొలువు తీరుతుందని పేర్కొన్నారు. చండీఘడ్‌లో ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న అమిత్‌షా ప్రసంగిస్తూ మళ్లీ ఎన్డీయేదే అధికారం అని ఖరాఖండిగా తేల్చిచెప్పారు. 24 గంటల మంచి నీటిసరఫరా ప్రాజెక్టును కేంద్ర హోంమంత్రి ప్రారంభించిన అనంతరం సభలో మాట్లాడారు. విపక్ష ఇండియా కూటమి మళ్లీసారి విపక్షంలో కూర్చునేందుకు సిద్ధపడాలని అన్నారు. విపక్ష పాత్రపోషించడం ఎలా అనేది వారు నేర్చుకోవాలని ఆయన హితవు పలికారు. విపక్షం ఎం చేసినా అధికారంలోకి రావడం అసాధ్యం అని, కాంగ్రెస్ విపక్షాల కలలు కనడం సహజమని ఆయన ఎద్దేవా చేసారు. ప్రతిపక్ష పార్టీలు ఏం చెప్పదలుచుకున్నా బిజెపి కేడర్ ఎన్డీయే కేడర్ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో కొంత విజయంతోనే ఎన్నికల్లో గెలిచినట్లు భావిస్తున్నారని, కాంగ్రెస్ కంటే బిజెపి ఎక్కువ సీట్లు గెలుచుకుందని ఆయన ప్రస్తావించారు. గత మూడు ఎన్నికల్లోను బిజెపికే అత్యధిక సీట్లు దక్కించుకుందన్నారు. కొన్ని సీట్ల విజయంతోనే మేం ఎన్నికల్లో విజయంసాధించ చేసామని విపక్షాలు భావిస్తున్నాయని ఎద్దేవా చేసారు. గడచిన మూడు ఎన్నికల్లో కాంగ్రెస్ కంటే బిజెపికి ఎక్కువ సీట్లు వచ్చినట్లు బహుశా వారికి తెలియదని అమిత్‌షా ఎద్దేవా చేసారు.

# 370కి పెరిగిన వయనాడు మృతులు

## ఇప్పటికీ 216 మంది ఆచూకీ గల్లంతు



**వాయనాడు, ఆగస్టు 4:** కొండచరియలు విరిగిపడి విషాదం చోటుచేసుకున్న వాయనాడులో ఆరోరోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మరింతమంది సహాయక సిబ్బంది భారీ యంత్రసామగ్రితో ఆప్రాంతంలో సహాయ పనుల్లో నిమగ్నం అయ్యారు. ఇప్పటివరకూ మృతుల సంఖ్య 370కి పెరిగింది. చాలియార్‌నదిలో ఇప్పటికీ గాలింపు చర్యలు జరుగుతూనే ఉన్నాయి. మాలాప్పురం, కోజికోడ్ జిల్లాల్లోనే ఎక్కువ ప్రాణనష్టం జరిగినట్లు తెలుస్తోంది. నీలాంబూర్ ప్రాంతం నుంచిఎక్కువ మృతదేహాలను రికవర్ చేసారు. విషాదం జరిగిన ప్రాంతంలో పర్యాటక మంత్రి పిఎ మహ్మద్ రియాస్ అక్కడే ఉండి పర్యవేక్షణ చేస్తున్నారు. ఇప్పటికీ 216 మంది ఆచూకీ గల్లంతయిందని చెప్పారు. అధునాతన రాడార్లు, డ్రోన్లు, భారీ యంత్రాలతో రక్షణ చర్యలు చేపట్టారు. చాలియార్ నది 40 కిలోమీటర్ల వరకూ గాలింపు జరుగుతోందని, ఈ నది వయనాడు, మాలాప్పురం, కోజికోడ్ జిల్లాలమీదుగా వెళుతున్నందున ఎక్కువ మృతదేహాలు ఆప్రాంతంనుంచే వస్తున్నట్లుచెప్పారు. ఇప్పటికీ నేవీ, పోలీస్, ఫైర్, ఎయిర్‌ఫోర్స్ రక్షణ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటూనే ఉన్నాయి. ఈ నదినుంచే 13 మృతదేహాలు ఛిద్రమైన భాగాలనుకూడా స్వాధీనం చేసుకున్నారు. దీనితో ఒక్క చాలియార్ నదిలోనే 73 మృతదేహాలు, 132 శరీరభాగాలు లభించినట్లయింది. ఒక్క చాలియారునదిలోనే 215 వరకూ మృతదేహాలు ఉన్నాయని మంత్రి రియాస్ తెలిపారు. వీరిలో 98 మంది పురుషులు, 87మంది మహిళలు, ముగ్గురు బాలురు, నలుగురు బాలికలు ఉన్నారు. గాలింపు చర్యల్లో నైపుణ్యం ఉన్న ప్రైవేటు ఏజెన్సీల బృందాలను కూడా నియమించారు. కొండచరియలు ప్రాంతంలో వీరుసైతం గాలింపు చర్యలుచేపట్టారు. ముండక్కై, చూరల్‌మలా ప్రాంతాల్లోనే కొండ చరియలు ఎక్కువ విరిగిపడ్డాయి. వీటిని ఆరు జోన్లుగా విభజించి బృందాలు గాలిస్తున్నాయి. ముఖ్యమంత్రి పినరయి విజయన్ సహాయక చర్యల్లో పాల్గొంటున్న అన్ని విభాగాలను అభినందించారు. ధైర్యసాహసాలతో ప్రజలను తరలిస్తున్న బృందాలను ఆయన ప్రత్యేకించి అభినందించారు. కేరళలోనే సంభవించిన అతిపెద్ద ఉపద్రవమని ముఖ్యమంత్రి అన్నారు. చూరల్ మల, ముండక్కై ప్రజలు ఇప్పటికీ సర్వం కోల్పోయిన స్థితిలో ఉన్నారని, ప్రకృతి వైపరీత్యంతో ప్రజలకు అపారనష్టం వాటిల్లిందన్నారు. కాగా ఈ ఉపద్రవంలో కలతింగల్ నౌషిబా కుటుంబానికి చెందిన 11 మంది కూడా ఈ కొండ చరియలు విరిగిపడిన ఘటనలో చనిపోయారు. వీరిలో తండ్రి, తల్లి, అన్నయ్య, ఇద్దరుకోడళ్లు, ఆరుగురు మేనల్లుళ్లు, మేనకోడళ్లు ఉన్నారు. వీరంతా ముండక్కైలోని పాత ఇంట్లోనే ఉంటున్నారు. దీనితోపాటు నౌషిబా భర్త కుటుంబానికి చెందిన ఐదుగురు కూడా కొండచరియలు విరిగిపడి మృతిచెందారు. వీరిలో అత్త, ఇద్దరు కోడళ్లు వారిద్దరు పిల్లలు ఉన్నట్లు అంచనా. శిథిలాల నుంచి కొత్తశరీరం తీసినవుడల్లా సిబ్బంది కళ్లల్లో భయం కనిపిస్తోంది. కాళ్లు, చేతులు, ఒళ్లు పోయిన ముఖాన్ని బట్టి గుర్తించాల్సి వస్తోందని బాధితుల కుటుంబాలు వాపోతున్నాయి. చేతి కున్న మెహందీ చూసిన ఒక మహిళ తన మేన కోడలుగా భావించి పొరబడింది.

# బంగ్లాదేశ్‌లో మళ్లీ కోటా మంటలు

## 35 మంది మృతి, 100 మందికిపైగా గాయాలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** బంగ్లాదేశ్‌లో తలెత్తిన ఘర్షణల కారణంగాడా 35 మంది చనిపోయారు. అధికార అవామీ లీగ్‌కు చెందిన మద్దతుదారులు, నిరసనకారులమధ్య ఎక్కువ ఘర్షణలు చోటు చేసుకోవడంతో తాజాగా 35 మంది చనిపోయారు. దీనితో భారత విదేశాంగశాఖ బంగ్లాదేశ్‌లో ఉంటున్న భారతీయులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించింది. సిల్‌హెట్‌లోని భారత అసిస్టెంట్ హైకమిషన్‌కు అందుబాటులో ఉండాలని అలాగే అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేయాలంటూ నిరసనకారులు మళ్లీ ఆందోళనకు దిగారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటా రిజర్వేషన్ డిమాండ్లపైనే ఈనిరసనకారులుమళ్లీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారు. కొన్నిరోజుల క్రితమే సుమారు 200మంది వరకూ ఈ హింసలో చని పోయారు. పోలీసులు, నిరసనకారుల మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు చెలరేగుతున్నాయి. బంగ్లాదేశ్ విముక్తికి జరిగిన యుద్ధంలో పాల్గొన్న వీరుల కుటుంబీకులకు 30శాతం రిజర్వేషన్ కోటాను నిర్ణయించడంపై తీవ్రనిరసన వ్యక్తం అవుతోంది.




1971లో బంగ్లాదేశ్ విమోచనోద్యమానికి యుద్ధం జరిగిన సంగతి తెలిసిందే. కొద్దిరోజుల పాటు సద్దుమణిగిన అల్లర్లు, నిరసనలు మళ్లీ చెలరేగాయి. షేక్ హసీనా రాజీనామాకు అధికారఅవామిలీగ్ ససేమిరా అంగీకరించలేదు. ఛాత్రా లీగ్, జుబో లీగ్ కార్యకర్తలనుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురయింది. బంగ్లాదేశ్ హోంశాఖ దేశవ్యాప్తంగా ఆదివారం సాయంత్రంనుంచి నిరవధిక కర్ఫ్యూ విధించాలని నిర్ణయించింది. దేశంలో విద్రోహక చర్యలకు పాల్పడుతున్న వారిని ఉపేక్షించేదిలేదని, నిరసనకారులు విద్యార్థులు కాదని, ఉగ్రవాదులని ప్రజలు వారిని కఠినంగా అణిచివేయాలని పిలుపునిచ్చింది. ప్రధాని షేక్ హసీనా ఇందుకోసం భద్రతా వ్యవహారాల కమిటీతో సమావేశం అయ్యారు. అంతేకాకుండా నిరసనకారులను కఠినంగా అణిచివేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, పోలీస్ ఇతర దర్యాప్తు సంస్థల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రంగ్‌పూర్‌లో నలుగురు ఆవామి లీగ్ మద్దతుదారులు చనిపోగా వందమందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. మరో ఇద్దరు బోగ్రా, మాగురా ప్రాంతాల్లో చనిపోయారు. వీరిలో ఛాత్రాదళ్ నేత కూడా ఉన్నారని స్థానిక మీడియా వెల్లడించింది. యాంటీ డిస్క్రిమినేషన్ స్టూడెంట్స్ మూవ్‌మెంట్‌గా బయలుదేరిన ఉద్యమంలో హసీనా రాజీనామా చేయాలంటూ నినాదాలు పెరిగాయి. ఇటీవలి హింసలో చనిపోయిన వారి కుటుంబాలకు న్యాయం జరగాలని, కోటా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. బంగబంధు షేక్ ముజీబ్ మెడికల్ యూనివర్సిటీలో అనేక వాహనాలను గుర్తుతెలీని దుండగులు ధ్వంసంచేసారు. కర్రలు చేతపట్టుకుని కార్లు, అంబులెన్సులు, మోటారుసైకిళ్లు, బస్సులను ధ్వంసం చేస్తున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. హసీనా నిరసనకారులు చర్చలకు రావాలని ఇచ్చిన పిలుపునుకూడా నిరసనకారులు వ్యతిరేకించారు. వారు మాత్రం ప్రభుత్వం వెంటనే రాజీనామాతో దిగిపోవాలనే డిమాండ్ చేస్తున్నారు.



# మందిరం పక్కనే కూలిన గోడ

## పలువురు చిన్నారులు సహా తొమ్మిది మంది మృతి

**భోపాల్, ఆగస్టు 4:** రాష్ట్రంలోని సాగర్ జిల్లాలో ఒక గోడ కూలిపోయిన సంఘటనలో తొమ్మిది మంది చిన్నారులు మృతిచెందగా మరికొందరు తీవ్ర గాయాలపాలయ్యారు. షాపూర్‌లోని హర్‌దౌల్ బాబా మందిరం వద్ద ఈసంఘటన చోటు చేసుకుంది. గాయాలపాలయిన చిన్నారులను సురక్షితంగా బయటకు తీసి ఆసుపత్రిలో చేర్చారు. మందిరంలో జరిగే ఒక ఆధ్యాత్మిక కార్య క్రమం కోసం శివలింగాలు తయారు చేస్తున్నారని ఈ తరుణంలోనే పక్కనే ఉన్న ఇంటి గోడ వారిపై కూలిపడిందని స్థానికులు తెలిపారు. 50ఏళ్ల కాలంనాటి పాత ఇల్లు కావడంతో భారీ వర్షాలకు ఈ ఇంటిగోడ కూలిపడిందని అధికారులు చెపుతున్నారు. పోలీసులు స్థానికులు సహాయక కార్యక్రమాల్లో పాల్గొని బాధితులను బయటికి తెచ్చారు. అలాగే ఒక ఎర్త్ మూవర్‌ను కూడా తీసుకువచ్చి శిథిలాలను పెకలిస్తున్నారు. ఉన్నతాధికారులు కూడా స్పాట్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ పిల్లలందరూ 10 నుంచి 15 ఏళ్లలోపువారేనని జిల్లా అధికారులు తెలిపారు. ఈ సంఘటన తనను ఎంతో బాధించిందని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ అన్నారు. మృతుల కుటుంబాలకు నాలుగు లక్షలు చొప్పున పరిహారం అందచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ కూడా చిన్నారులు మృతి చెందడంపై తీవ్ర కలవరం వ్యక్తం చేసారు. ఈ సంఘటనతనను కలిచివేసిందని, బాధితులు సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించారు. రేవాజిల్లాలో ఒక గోడకూలి నలుగురు చిన్నారులు చనిపోయిన సంఘటన మరుసటి రోజే ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఒక స్కూలు నుంచి తిరిగి ఇళ్లకు వస్తుండగా గోడకూలి ఈ సంఘటన చోటుచేసుకుంది. ఇంటియజమానిని పోలీసులు అరెస్టు చేసారు. భారీ వర్షాల కారణంగా గోడలు కూలిపోతున్న సంఘటనలు మధ్యప్రదేశ్‌లో ఎక్కువ నమోదవుతున్నాయి. వర్షాలకు సంబంధించిన సంఘటనల్లో 200 మంది చనిపోయారు. సుమారు 206ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. 2403 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి.



# డబుల్‌డెక్కర్ బస్సును ఢీకొన్న కారు

## ఏడుగురు మృతి, 46 మందికి గాయాలు

**లక్నో,ఆగస్టు 4:** ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా లక్నో ఎక్స్‌ప్రెస్ హైవేపై జరిగినరోడ్డు ప్రమాదంలో ఏడుగురుచనిపోయారు.మరో 46మంది ప్రయాణీకులకు తీవ్ర గాయాలయ్యాయి. అటుగా ప్రయాణిస్తున్న డబుల్‌డెక్కర్ బస్సు కారును ఢీకొనడంతో ఈప్రమాదంజరిగిందని అంచనా. ప్రమాదానికి ముందు కారుడ్రైవరు నిద్రావస్తలో ఉండి స్టీరింగ్ అదుపు తప్పడంతోనే అటుగా వెళుతున్న డబుల్ డెక్కర్ బస్సును ఢీకొట్టిందని చెపుతున్నారు. మృతిచెందిన వారిని ప్రద్యుమన్, మను,అతని తల్లి చందా వీరంతా కన్నౌజ్ ప్రాంతానికి చెందినవారేనని చెపుతున్నారు. బస్సు ప్రయాణీకుల్లో లఖింపూర్‌ఖేరికి చెందిన ప్రకాష్, అమేథికి చెందిన రాజుషా, మరో ఇద్దరు వ్యక్తులుచనిపోయినట్లు తెలిపారు. డబుల్ డెక్కర్ బస్సు రాయ్‌బరేలినుంచి ఢిల్లీకి వెళుతోంది. ఈక్రమంలోనే రాత్రి 12.30 గంటలప్రాంతంలో ఒక కారును ఢీకొట్టిందని బస్సులో 60 మందికిపైగా ప్రయాణీకులుంటే వారిలోనలుగురుచనిపోయారని 25 మందికి గాయాలయినట్లు పోలీసులు తెలిపారు. వీరందరినీ ఆసుపత్రికి తరలించామన్నారు. కారులో ఉన్న ముగ్గురుచనిపోయినట్లు తేలింది. మొత్తంగా ఏడుగురు మృతిచెందినట్లు ఎస్ఎస్‌పి ఇట్టావా సంజయ్‌కుమార్ వర్మ తెలిపారు. మొత్తంగా గాయపడినవారు 46 మందివరకూ ఉన్నారు. వీరందరిని యుపి మెడికల్ యూనివర్సిటీకి తరలించారు. ఇట్టావా సీనియర్ఎస్ఎస్‌పి, అదనపు జిల్లామేజిస్ట్రేట్ అభినవ్ రంజన్ శ్రీవాస్తవ ఇతర పోలీసు అధికారులు ఆప్రాంతానికి హుటాహుటిన చేరుకుని సహాయ చర్యలను పర్యవేక్షించారు.

# సెల్ఫీ తీసుకుంటూ వంద అడుగుల లోయలో పడిన మహిళ

**పూణె, ఆగస్టు 4:** సెల్ఫీ తీసుకుంటూ లోయలోకి జారిపడిన 29 ఏళ్ల యువతి ఉదంతం వెలుగులోకి వచ్చింది. మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఈసంఘటన చోటుచేసుకుంది. పూణె నుంచి సతారా జిల్లాలోని బోర్నేఘాట్‌ప్రాంతానికి ఈ మహిళ వచ్చింది. ఆమెతోపాటు కొందరు స్నేహితులు కూడా వచ్చారు. తోషేఘార్ జలపాతం వద్ద ఆమె సెల్ఫీతీసుకుంటూ వంద అడుగులలోయలోకి పడిపోయింది. అయితే హోంగార్డు, కొందరు పర్వతారోహకుల సాయంతో ఆమె సురక్షితంగా పైకి చేరుకోగలిగింది. సోషల్‌మీడియాలో ఆమెను సురక్షితంగాపైకి తీసుకువస్తున్న ఉదంతం మొత్తం వైరల్ అయింది. వెంటనే ఆమహిళనను ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. కొన్ని రోజులక్రితమే 26 ఏళ్ల ఇన్‌స్టా ఇన్‌ఫ్లూయెన్సర్ ఒకరు మహారాష్ట్రలోని రాయ్‌గడ్‌వద్ద కుంభే జలపాతం వద్ద రీల్స్‌చేస్తూ అందులో పడి చనిపోయిన సంగతి తెలిసిందే. ఆన్వి కాందర్ తన ఏడుగురు స్నేహితులతో కలిసి గతనెల 16వ తేదీ టూరిస్టు ట్రిప్‌గా వచ్చాడు. ఆన్వి విడియో చేస్తుండగానే 100 అడుగుల కిందకు లోయలోకి పడిపోయాడు. ఈసంఘటనలతో స్థానిక అధికారులు ఎవ్వరూ కూడా విడియోలు, సెల్ఫీలు తీయకూడదని ఆంక్షలు కఠిన నిబంధనలు అమలుచేస్తున్నారు. కేవలం ప్రకృతి అందాలు చూసేం దుకు అయితే అపాయం లేదని, ఇన్‌స్టా రీల్స్, సెల్ఫీల పేరుతో దుస్సాహసాలు చేస్తూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అధికారులు కఠిన నిబంధనలు అమలుచేస్తున్నారు.



# తీహార్‌జైలు నుంచే గ్యాంగ్‌స్టర్ ఫొటోలు అప్‌లోడ్

**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** తీహార్ జైలులో ఉంటున్న పేరు మోసిన గ్యాంగ్‌స్టర్ నవీన్ బాలి తన మొబైల్‌ఫోన్ ద్వారా జైలు ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నాడు. తన ఇన్‌స్టా ఖాతా నుంచి పలుమార్లు జైలుకు సంబంధించిన ఫోటోలను ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేసాడు. ఈ విషం తెలుపుతూ హర్యానా ఇంటెలిజెన్స్ విభాగం తీహార్‌జైలు డైరెక్టర్ జనరల్‌కు, ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు లేఖలు పంపింది. దాంతో ఈ ఘటనపై విచారణ జరపాలని స్పెషల్‌సెల్ పోలీసులకు, క్రైమ్‌బ్రాంచ్ పోలీసులకు కమిషనర్ ఆదేశాలు జారీచేసారు. జైలులో ఉన్న నవీన్ బాలిపై హత్య, దోపిడి, హత్యాయత్నం తదితర కేసులున్నాయి. అతడు నీరజ్ బవానా గ్యాంగ్‌లో ముఖ్యమైన సభ్యుడు. చాలా ఉదంతాల్లో నీరజ్‌కు ఆతడు సహచరుడిగా కొనసాగాడు. 2021 రోహిణి కోర్టులో జితేంద్ర గోగిని హత్యచేసిన కేసులో కూడా నవీన్ బాలి నిందితుడిగా ఉన్నాడు. హర్యానా పోలీసులు ఈమధ్య నేరస్తుల సోషల్‌మీడియా ఖాతాలను స్కాన్ చేస్తున్నారు. ఈ సమయంలో నవీన్‌బాలి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో జైలు చిత్రాలను పోస్టు చేసినట్లు వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి హర్యానా ఇంటెలిజెన్స్ శాఖ అదనపు డైరెక్టర్ అశోక్ మిట్టల్ తీహార్ జైలు డైరెక్టర్ జనరల్ సతీష్ గోల్చా ఢిల్లీ కమిషనర్‌కు లేఖ రాసారు. మే,జూన్‌లో మూడు సార్లు ఫోటోలు అప్‌లోడ్‌చేసినట్లు లేఖలో వివరించారు. చివరి సారిగా జులై 8న బాలి ఇన్‌స్టాలో జైలు ఫోటోను అప్‌లోడ్‌చేసాడు. ఢిల్లీ ఎన్సీఆర్‌లోని చాలా మంది నేరస్థులు తమ సోషల్‌మీడియా ఖాతాల్లో ఫోటోలు అప్‌లోడ్ చేస్తున్నారు. వాటిని జైలు నుంచి కాకుండా బయట ఉన్న వారి అనుచరులు పోస్టుచేస్తారు. కోర్టులో హాజరుపరిచే సమయంలో వారి విడియోలను తీసి సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లో పెడుతున్నారు. కానీ నవీన్ బాలి పెడుతున్న ఫోటోలు జైలు లోపలి నుంచే అప్‌లోడ్ అవుతుండటం గమనార్హం.



# తప్పుడు కేసులో కేజ్రీవాల్‌ను జైలుకు పంపిన మోడీ!

**న్యూఢిల్లీ, ఆగస్టు 4 :** ఢిల్లీలో ప్రభుత్వ స్కూళ్ల పరిస్థితి మెరుగు =పరిచి, మొహల్లా క్లినిక్‌లను ఏర్పాటు చేసి ఉచితన విద్యుత్‌ను అందంచిన ఘనత ఢిల్లీ సీఎ, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ దేనని ఆయన భార్యసునీతా కేజ్రీవాల్ అన్నారు. హరియాణలోని సోహ్నలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సునీతా కేజ్రీవాల్ మాట్లాడారు. దేశంలో ఈ తరహా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కేజ్రీవాల్ ఒక్కరే చేయగలిగారని ప్రధాని మోడీ ఇలాంటి అభివృద్ధి పనులుచేపట్టలేదని ఆమె పేర్కొన్నారు. అరవింద్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నిలిపివేసేందుకు ప్రధాని మోడీ కుట్రపూరితంగా తప్పుడు కేసులో కేజ్రీవాల్‌ను జైల్లో పెట్టించారి ఆరోపించారు.హరియాణ బిడ్డ కేజ్రీవాల్ ఎన్నటికీ ప్రధాని మోడీ ముందు తలవంచబోరని ఆమె స్పష్టం చేశారు. 2014లో నరేంద్రమోడీ ప్రధాని అయిన సమయంలో గుజరాత్ ప్రజలు ఆయనకు అండగా నిలిచారని గుర్తు చేశారు. ఇక దేశంలోనే హరియాణకు గర్వకారణంగా నిలిపిన కేజ్రీవాల్‌కు రానున్న హరియాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆదరిస్తారని, బీజేపీకి ఒక్కఓటు కూడా వేయరని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.



# భార్యను హత్యచేసి భర్త ఆత్మహత్య

**ముంబయి,ఆగస్టు 4:** ఒక వ్యక్తి తన ఇంట్లో భార్య గొంతునొక్కి హత్యచేసి ఆ తర్వాత అపార్టుమెంట్ బిల్డింగ్ పైనుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. అంతకుముందు వేరే ప్రాంతంలో పనిచేస్తున్న కుమారుడి కోసం విమాన టికెట్లు కూడా బుక్ చేసాడు. మహారాష్ట్ర రాజధాని ముంబయిలో ఈ సంఘటన జరిగింది. గోరేగావ్ అపార్ట్‌మెంట్ బిల్డింగ్ ముందున్న రోడ్డుపై 58 ఏళ్ల వ్యక్తి శవమయి కనిపించాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆసుపత్రికి తరలించగా ఆతడు అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. మృతుడు కిషోర్ పెడ్నేకర్‌గా పోలీసులు గుర్తించారు. జిమ్ సామగ్రి సేల్స్ మాన్‌గా పనిచేస్తున్నట్లు తేలింది. ఆతడి మరణంగురించి భార్యకు చెప్పేందుకు పలుమార్లు ఆమెకు ఫోన్ చేసారు. ఆమె ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో ఆ ఫ్లాట్‌కు పోలీసులు చేరుకున్నారు. లోపలినుంచి డోర్ లాక్ చేసి ఉన్నట్లు గ్రహించారు. మృతుడి మెడలో లాకెట్‌గా ఇంటి తాళం చెవి ఉన్నట్లు గుర్తించిన పోలీసులు తలుపులు తెరిచి చూస్తే థెరపిస్టు అయిన కిశోర్ భార్య 57ఏళ్ల రాజశ్రీ మృతదేహాన్ని చూసి షాక్ అయ్యారు. మనస్థాపంలో ఉన్న భర్త కిషోర్ తన భార్య గొంతునొక్కి చంపి ఆ తర్వాత అపార్టుమెంట్ బిల్డింగ్ పైనుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దీనికి ముందు ఢిల్లీలో పనిచేస్తున్న కొడుకు కోసం ఢిల్లీనుంచి ముంబైకి విమాన టికెట్‌ను బుక్ చేసాడని అతడి బ్యాంకు ఖాతాల వివరాలను వాట్సాప్‌ద్వారా దగ్గరి బంధువుకు పంపినట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఈ సంఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



# జాతీయ విపత్తుగా వయనాడుకు గుర్తింపు!

## కేంద్ర మంత్రి సురేష్‌గోపి

**వయనాడ్, ఆగస్టు 4 :** వయనాడ్ విషాదాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని వివిధ వర్గాల నుంచి డిమాండ్ వస్తుండటంతో ఈ విషయాన్ని కేంద్రం పరిశీలిస్తుందని కేంద్ర మంత్రి సురేష్ గోపి అన్నారు. కేరళలోని వయనాడ్‌లో సంభవించిన ప్రకృతి విపత్తు వందలాది మందిని బలి తీసుకొంది. ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనను జాతీయ విపత్తుగా పరిగణించాలని వివిధ వర్గాల నుంచి డిమాండ్లు వస్తుండటంతో నిబంధన ప్రకారం ఈ ఘటనను జాతీయ విపత్తుగా గుర్తించడం సాధ్యపడుంతో లేదో కేంద్రం పరిశీలించనుంది. అని కేంద్ర మంత్రి సురేష్ గోపీ తెలిపారు. కొండ చరియలు విరిగి పడిన ప్రాంతాల్లో కొనసాగుతునన సహాయకచర్యలను ఆయన పరిశీలించారు. కొండ చరియుల విరిగి పడడంతో ముండక్కై, చూరాల్‌మల్ ప్రాంతాల్లో వందలాది ఇళ్లు తుడిచి పెట్టుకుపోయాయి. దీంతో వయనాడ్‌వచ్చిన కేంద్ర మంత్రి రెస్క్యూ సిబ్బందితో సంభాషించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ విపత్తు సంభవించిన ప్రాంతాలను సందర్శించిన ప్రతి విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచుతానని, రాష్ట్ర ప్రభుత్వం విపత్తుపరిణామాల్ని వివరిస్తూ కేంద్రానికి సమాచారం తెలియజేయాలన్నారు. తద్వారా కేంద్రం నుంచి వీలైనంత సాయం లభిస్తుందని తెలిపారు. ఈ ఘటన జాతీయ విపత్తుగా ప్రకటించాలన్న డిమాండ్ కేంద్ర ప్రభ్తువ పరిశీలించనుందన్నారు. విపుత్తు నుంచి ప్రాణాలతో బయటపడిన వారికి పునరావాస కల్పించడంతోపాటు వారిక కౌన్సిలింగ్ అందించాలని గోపీ అన్నారు. ప్రస్తుతం సహాయాక చర్యలను వేగవంతం చేశారు. జిల్లా యంత్రాంగం విడుదల గణాంకాల ప్రకారం ఇప్పటికి 200కు పైగా మృతదేహాలను వెలికితీశారు. సహాయాక చర్యలు కొనసాగుతున్నాయి. ఇంకా కొందరి ఆచూకి తెలియరాలేదు.




# ఢిల్లీ మెట్రోలో ప్రయాణించిన మాజీ ప్రధాని

**న్యూఢిల్లీ, ఆగస్టు :**జనతాదళ్ పార్టీ అధినేత, మాజీ ప్రధాని దేవగౌడ ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆదివారం ఢిల్లీ మెట్రోలో ప్రయాణించారు. మాజీ ప్రధాని తమతో ప్రయాణించడం ప్రయాణికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దేవగౌడ అధికారులతో ముచ్చ టిస్తూ మెట్రో సేవల గురించి తెలుసు కున్నారు. కాగా ఢిల్లీలో ప్రధాని మోడీ ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రుల మ్యూజియాన్ని దేవ గౌడ సందర్శించారు. దీనికి సంబంధించిన విష యాలు సోషల్ మీడియాలో పంచుకున్నారు. 'ఢిల్లీలోని ప్రధాన మంత్రుల మ్యూజియాన్ని సందర్శించారు. ఇది ఒక అపూ ర్వమైన అనుభవం మన ప్రధానులు దేశ అభివృద్ధికి అం దించిన సహకారాన్ని, వారి భిన్న నేపథ్యాలను తెలియజేస్తూ ఈ మ్యూజియం ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఆయన పేర్కొన్నారు. కర్ణాటకలోని మారుమూల గ్రామం లోని పేద రైతు కుటుంబాలనికి చెందినతాను దేశ ప్రధాని కావడానికి ఈ మ్యూజియంలో చోటు దక్కించుకోవడానికి ప్రజలే అండగా నిలిచారని తెలిపారు.



# 'మీ సేవలకు బిగ్‌సెల్యూట్ట్ ఆర్మీకి బాలుడు లేఖ

**తిరువనంతపురం, ఆగస్టు 4:** వయనాడ్‌లో వందలాది ప్రజల ప్రాణాలను కాపాడుతున్న ఆర్మీ అధికారులకు ఓ బాలుడు లేఖ రాశాడు. ఈ లేఖను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది. కేరళలోని వయనాయడ్‌లో ప్రకృతి సృష్టించిన పెను విపత్తు ఎన్నో కుటుంబాలను చిదిమేసింది. వెంటనే సహాయక చర్యల్లోకి దిగిన భారత ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, అటవీశాఖ బృందాలు మట్టి దిబ్బల్లో, కొండ చరియల్లో చిక్కుకుపోయిన వారిని తమ ప్రాణాలు తెగించి కాపాడుతున్నారు.వీరికి దేశంపై ఉన్న ప్రేమ, పనిలో నిబద్ధతను చూసి ఓ చిన్నారి లేఖ రాశాడు. ఈ లేఖకు ఆర్మీ కూడా స్పందించడంతో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వయనాడ్‌కు చెందిన 3వ తరగతి విద్యార్థి ఆర్మీకి లేఖ రాస్తూ, ప్రియమైన ఇండియన్ ఆర్మీ.. నా జన్మస్థలం వయనాడ్‌లో ప్రకృతి విలయం విధ్వంసం సృష్టిం చింది. శిథిలాల కింద చిక్కుకున్న ఎంతో మంది ప్రజలను మీరు ప్రాణాలకు తెగించి కాపాడటం చూశాను. ఆహారం లేక పోయినా బిస్కెట్లు తింటూ సరిపెట్టుకుంటున్నారు. బాధితులు కాపడడానికి వంతెనలు నిర్మిస్తున్నారు. ప్రజల కోసం మీరు శ్రమిస్తున్న తీరు చూస్తుంటే గర్వంగా వుంది. నేను కూడా ఏదో ఒక రోజు సైన్యంలో చేరి మీలాగా దేశాన్ని రక్షిస్తాన్ను అని రాసుకొచ్చాడు.



## భారతదేశం అంటే గుర్తుకు వచ్చేది చీరకట్టు, సంప్రదాయం

విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

భారతదేశం అంటే గుర్తుకు వచ్చేది చీరకట్టు, సంప్రదాయమని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. దిస్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులో హ్యాండ్లూమ్ సారీ వాక్‌ను హోంమంత్రి ప్రారంభించి వాక్‌లో పాల్గొన్నారు. వేలది మంది మహిళలు సారీవాక్‌లో పాల్గొని సందడి చేశారు. చీరకట్టడం అనాదిగా వస్తున్న సాంప్రదాయమని చీరలో అమ్మతనం, కమ్మతనం ఉంటుందని హోంమంత్రి అనిత అన్నారు. చీర అం టే గుర్తుకు వచ్చేది అమ్మ అని భావితరాలు ఈ సాంప్రదాయాన్ని కొనసాగించాలన్నారు. చేనేత కార్మికులు ఇప్పటికి చాలా ఇబ్బందులు పడుతున్నారని చేనేత కార్మికులను ఆదుకుంటామన్నారు. నిర్వాహకులకు మంత్రి అనిత ప్రత్యేక అభినందనలు తెలిపి మహిళలకు జ్ఞాపికలు అందజేశారు. ది స్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ సభ్యులు దొర బాబు, డాక్టర్ పద్మ వినయ్ శేఖర్ లలిత శ్రీనివాస్ హోం మంత్రి వంగలపూడి అనితని ఘనంగా సత్కరించారు.

## మోదమాంబ అమ్మవారిని దర్శించుకున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సాయికృష్ణ

పాడేరు, ఆగస్టు 4, ప్రభాతవార్త

పాడేరులో వెలసిన శ్రీమోదమాంబ అమ్మవారిని ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ దర్శించుకున్నారు. దర్శనానంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు ఐటిడిపి పాడేరు నియోజకవర్గం అధ్యక్షుడు జ్యోతి కిరణ్ సాయికృష్ణని సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని సాయికృష్ణకి అందజేశారు. సాయికృష్ణ వెంట పెంటకోట విజయ్, విల్లురి సాయిరామ్, పెంటకోట శ్రీరామ మూర్తి, ఆడారి కన్నారావు వేగి దేవత నాయుడు, పెంటకోట కళ్యాణ్ విల్లూరి నాయుడు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2024

గాజువాక, ఆగస్టు 4, ప్రభాతవార్త

గాజువాక బానోజీతోట అగ్నికుల క్షత్రియ కళ్యాణమండపంలో అమర పిన్ని యాన్షెంట్ సోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో అమర పిన్ని శ్రీనివాసరావు 3వ జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2024 పోటీలు విజయవంతంగా జరిగాయి. కటా, కుమ్మేటే, టీమ్ కటా క్యాటగిరాలో బాల, బాలికలకు వేరువేరుగా వివిధ వయస్సు విభాగలలో జరిగిన పోటీలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, చత్తీస్గడ్, తదితర 9 రాష్ట్రల నుంచి సుమారు 900మంది కరాటే క్రీడాకారులు ఈ పోటీలలో తలపడ్డారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఆంధ్రషోటో ఖాన్ ప్రథమ స్థానం దక్కించుకోగా తెలంగాణ నుంచి డ్రాగన్ ఫోటోకాన్ కరాటే దూ స్పోర్ట్స్ ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పొల్గొన్న కిక్ బాస్సింగ్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు చేతుల మీదుగా గెలుపొందిన రాష్ట్ర క్రీడాకారులకు ట్రోఫీలను అందజేసి అభినందించారు. మొదట గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి 65వ వార్డు మాజీ కార్పొరేటర్ నరసింహ పాత్రుడు గాజువాక కోర్టు ఏపీపివాణి తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా స్వర్గీయ అమర పిన్ని శ్రీనివాసరావు మార్షల్ ఆర్ట్స్ పితామహులు మల్ల సూర్యారావుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ మనుగడ ఉన్నంతవరకు స్వర్గీయ అమర పిన్ని శ్రీనివాస్ చిరస్మరణీయులని పలువురు వక్తలు కీర్తించారు. మార్షల్ ఆర్ట్స్ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తు చేశారు. అమర పిన్ని తనయులు నరేంద్ర (నాని), అమర పిన్ని మనోహర్ సాయిలు తండ్రి జ్ఞాపకార్థం చేపడుతున్న కార్యక్రమాలు కీర్తించదగ్గవి అన్నారు. అనంతరం ముఖ్య అతిధుల చేతల మీదుగా విజేతలకు మోడల్స జ్ఞాపికలు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో పోటీల నిర్వాహకులు అమర పిన్ని నాని, అమర పిన్ని వెంకట్రావు విశాఖ జనబేరి ఎడిటల్ సునీల్, రైట్ చాయిస్ ఎడిటర్ గిరిబాబు, జర్నలిస్టు అండ్ టైక్వాండో కోచ్ బి ఆనంద్‌రావు, కాయ్ రాష్ట్ర కార్యదర్శిఆనందబాలు, మజ్జి సోమేష్ పోలరావు, ప్రేమ, సలీం తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ రైల్వేస్టేషన్‌లో అగ్నిప్రమాదం

జ్ఞానాపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త

విశాఖ రైల్వే స్టేషన్‌లో మంటలు ... అగ్నికి ఆహుతైన బోగీలు ... మంటలతో దట్టంగా పొగ వ్యాపించడంతో స్టేషన్‌లో ఏమీ జరుగుతుందో అర్థంకాని పరిస్థితి. స్టేషన్‌లో నిలిచిఉన్న రైల్లో ప్రమాదం జరగడంతో ఊపిరిపీల్చుకున్న అధికారులు ... ఇదే తిరుమల వెళ్ళే మార్గంలో అగ్ని ప్రమాదం ఏర్పడితే వందలాది మంది అగ్ని ఆహుతులయ్యేవారన్న భయం ప్రయాణికుల్లో వ్యక్తమవుతోంది. రైల్వే స్టేషన్ అధికారుల నిర్లక్ష్య వైఖరితోనే ఈ ప్రమాదం జరిగినట్టు ప్రయాణికులు చెబుతున్నారు. ఉదయం వచ్చిన రైలు తిరిగి తిరుమల వెళ్ళేందుకు మధ్య రైల్వే సిబ్బంది ఈ రైలును ఎందుకు పరీక్షించలేదన్న వాదన తెరమీదకొస్తుంది. రైల్వే అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా ఉందని పలువురు చెబుతున్నారు. ఏది ఏమైనా రైల్వే అధికారులు దర్యాప్తు చేస్తుండగా , సిటీ పోలీస్ కూడా దీనిపై దర్యాప్తు జరుపుతుంది. వివరాలిలా ఉన్నాయి. ఆదివారం ఉదయం సుమారు 830 గంటలకు కోర్బా నుంచి విశాఖ వచ్చిన (18517) రైలు స్టేషన్‌లో పట్టాలపై నిలిచిఉంది. సుమారు 09.40 గంటలకు మూడో శ్రేణి శీతలీకరణ బోగీలో (ఏసీ) మంటలను రాము అనే వ్యక్తి గుర్తించి సిఆర్‌పిఎఫ్ అదకారులకు సమాచారం అందించినట్టు తెలుస్తుంది. హుటాహుటిన రైల్వే అధికార యంత్రాంగమంతా స్టేషన్‌కు వచ్చేసరికి బి6, బి7, ఎం1 బోగీలు మంటల్లో కాలుతున్నాయి. అప్పటికే అగ్నికీలలు వెలువడటంతో రైల్వే అగ్నిమాపకదళంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అగ్నిమాపక యంత్రాలు కూడా మంటలను అదుపులోకి తెచ్చేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేశాయి.

### ప్రమాదానికి కారణాలేంటో ?

స్టేషన్‌లో నిలుచున్న రైలులో ఎలా ప్రమాదం జరిగింది. మానవ తప్పిదమా ... సాంకేతిక లోపమా ... ఒక స్టేషన్ నుంచి వచ్చిన రైలు మరో స్టేషన్‌కు వెళ్ళే సమయంలో సామర్థ్య పరీక్షలు ఎందుకు నిర్వహించలేదన్న ప్రశ్నకు రైల్వే సమాధానం చెప్పాల్సి ఉంది. ఉదయం స్టేషన్‌కు చేరిన కోర్బా ఎక్స్‌ప్రెస్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు ఎగిసిపడినట్లు రైల్వే ప్రాథమికంగా గుర్తించినట్లు తెలుస్తుంది. ఎందుకంటే కిలోమీటర్ల దూరం నుంచి స్టేషన్‌కు చేరిన రైలును సిబ్బంది పరిశీలించి ... ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేసిన తర్వాత రైలును మరో గమ్యస్థానానికి విడిచిపెట్టాల్సి ఉంది. ఈ ప్రమాదంలో రైల్వే సిబ్బంది ఏసీ బోగీలో విద్యుత్ పరికరాలను నిలుపకుండా ఉంచేశారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు అంటుకుంటే ఏసి పరికరాలు అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రయాణికులు ఏవైనా పేలుడు పదార్థాలు రవాణా చేస్తూ మరచిపోయారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా ప్రమాదాన్ని గురించి సకాలంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన రైల్వే సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. కోర్బా నుంచి వచ్చిన రైలును ఎందుకు సిబ్బంది పరిశీలించలేదు, ఒకవేళ పరిశీలిస్తే తూతూ మంత్రంగా పని చేశారా అనేది కూడా పరిశీలించాల్సి ఉంది. అలాకాకుండా స్టేషన్‌కు వచ్చిన బోగీలను ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండానే తిరుమలకు పంపుతున్నారా అనేది కూడా తేలాల్సి ఉంది. ఈ భారీ అగ్నికీలలు ఏర్పడేంత ప్రమాదానికి కారణాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

### డిఆర్ఎం వివరాలు వెల్లడించాలి ...

విశాఖ మహానగరం మరోసారి దేశ వ్యాప్తంగా వార్తల్లో నిలిచింది. స్టేషన్‌లోనే మూడు బోగీలు మంటలకు ఆహుతైన సంఘటన నగరంలో సంచలనమైంది. దీనిపై డిఆర్ఎం సౌరబ్ ప్రసాద్ ఎలాంటి వివరణ ఇవ్వకపోవడం కూడా పలు అనుమానాలకు తావిస్తోంది. సాధారణంగా వచ్చే రైల్వే సమాచారం మినహా పూర్తిస్థాయి సమాచారం రైల్వే వెల్లడించకపోవడంతో సమాచారం గోప్యత ఎందుకనే ప్రశ్న ఏర్పడుతుంది. ఇన్వెస్టిగేషన్ రైల్వే నిఘాలు కమిటీ దర్యాప్తు చేయనుందన్న సమాచారం మినహా ఇతర సాంకేతిక కారణాలేవీ వెల్లడించలేదు. ప్రమాద కారణాల్ని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసిఎఫ్), ఆర్‌డిఎస్‌ఓ (లక్నో) రాష్ట్ర ఫోరెన్సిక్ బృందాలకు సమాచారం ఇచ్చామని వారి దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడిస్తామని చెబుతున్నారు. రైల్వే ముందస్తుగా సాంకేతికంగా పరిశీలన చేయలేదన్నది ప్రస్తుతానికి వున్న సమాచారం.

### పూర్తిగా దగ్ధమైన బి6 కోచ్ ..

కోర్బా ఎక్స్‌ప్రెస్ రైల్లో ముందుగా బి6 కోచ్‌లో మంటలు ఏర్పడ్డాయి. ఈ మంటలు ఒక్కసారిగా బి7, ఎం1 కోచ్‌లకు వ్యాపించాయి. మూడు బోగీలు మంటల్లో కాలుతూ అదుపులోకి తెచ్చేందుకు ఎంతో ప్రయత్నాలు చేయాల్సి వచ్చింది.

### ప్రయాణికులు లేకపోవడంతో తప్పిన ముప్పు

కోర్బా ఎక్స్ ప్రెస్ రైల్లో కోర్బా నుంచి విశాఖ ఉదయం చేరింది. అక్కడ నుంచి మరమ్మతులకు పంపకుండా అధికారులు ఈ రైలును పట్టాలపై వదిలేశారు. ఇదే రైలు మధ్యాహ్నం 2 గంటలకు విశాఖ నుంచి తిరుమల మీదుగా కడప వెళ్లాల్సి ఉంది. ఈ రైలు పట్టాలపై ఉండగా అగ్ని ప్రమాదం సంభవించడంతో పెను ప్రమాదం తప్పింది. ఇదే ప్రమాదం రైలు తిరుమల బయలుదేరిన సమయంలో ఏర్పడితే భారీగా ప్రాణ నష్టం ఏర్పడేదన్న భయాందోళనను ప్రయాణికులు వ్యక్తం చేస్తున్నారు.

### మూడు కొత్త బోగీలతో తిరుమల బయలుదేరిన రైలు ..

కోర్బా ఎక్స్‌ప్రెస్ రైలు విశాఖ నుంచి ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు తిరుమల ఎక్స్‌ప్రెస్ పేరుతో తిరుమల మీదుగా కడప వెళ్లాల్సి ఉంది. ఆదివారం ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంతో పాడైపోయిన బి6, బి7, ఎం1 కోచ్‌లను రైల్వే షెడ్‌కు అధికారులు పంపేశారు. వాటి స్థానంలో మరో మూడు కొత్త కోచ్‌లను ఏర్పాటు చేసి తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలును యధావిధిగా పట్టాలెక్కించారు. ప్రయాణికులు కొంత ఆందోళన వ్యక్తం చేస్తున్నా ... భారాన్ని శ్రీనివాసునిపై వేసి ప్రయాణాలు సాగిస్తున్నారు.

### రైళ్ళ ప్రయాణాలు సాగాయిలా ..

రైలు కోచ్‌లు అగ్ని ప్రమాదానికి గురికావడంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చిన అనంతరం ఆయా బోగీలను రైల్వే యార్డులోకి పంపించేశారు. కోర్బా రైలు విశాఖ వరకు కోర్బా పేరుతో రావడం , విశాఖ నుంచి తిరుమల ఎక్స్‌ప్రెస్ పేరుతో తిరుమల మీదుగా కడపకు వెళుతుంది. ఆదివారం జరిగిన సంఘటనతో కాలిపోయిన మూడు బోగీలను తొలగించి వాటి స్థానంలో మరో మూడు బోగీలను ఏర్పాటు చేయడం, ఈ రైలు తిరుమల బయలుదేరడం జరిగింది. మిగిలిన రైళ్ళు కూడా యదావిదిగా విశాఖ స్టేషన్ నుంచి నడిచాయి.

## సిఎంఆర్, ది స్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ

విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

మన సంస్కృతి సాంప్రదాయాన్ని ప్రతిబింబించే చీరకట్టు గురించి మన భావి తరాలకు తెలియజేసే ముఖ్య ఉద్దేశ్యంతో ఆగస్టు 7వ తేదీ చేనేత కార్మికుల దినోత్సవం పురస్కరించుకుని సీఎంఆర్ గ్రూప్, ది స్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆగస్టు 4వ తేదీన సాంప్రదాయ వస్త్రాలను ధరించి బీచ్ రోడ్డులో విశ్వప్రియ ఫంక్షన్ హాల్ నుంచి 3కిలోమీటర్లు వరకు వాక్ నిర్వహించారు. ఈ శారీ వాక్‌కు విశాఖ నగర మహిళలు సుమారు 15వేల మంది పాల్గొన్నారు. ఈ శారీ వాక్‌లో మహిళలు హ్యాండ్లూమ్ శారీలు ధరించి ఎంతో కోలాహలంగా ఆటపాటలతో వాక్ చేయటం జరిగింది. బీచ్ రోడ్డు విశ్వప్రియ ఫంక్షన్ హాలు నుంచి వైఎంసిఎ విశ్వప్రియ ఫంక్షన్ హాలు వరకు సిఎంఆర్ మహిళా ఉద్యోగులు శారీ వాక్‌లో ఈ చీరను ప్రదర్శించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆంధ్రప్రదేశ్ హోం శాఖామంత్రి వంగలపూడి అనిత తదితరులు పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాన్ని మహిళలను ఉద్దేశించి నిర్వహించటం అభినందనీయమని కొనియాడారు.

## ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

ఇండియన్ బ్యాంక్ 118వ సంస్థాపక దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో స్థానిక ఇండి యన్ బ్యాంక్ వారి జోనల్ కార్యాలయం ద్వార కానగర్ విశాఖ వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని అవధేష్‌కుమార్ పుర్బే, జోనల్ మేనేజర్ ప్రారంభించారు. స్థానిక ఇండియన్ బ్యాంక్ శాఖల మేనేజర్లు ప్రారంబించారు. బ్యాంక్ శాఖల మేనేజర్లు సిబ్బంది ఈకార్య క్రమానికి హాజరైనారు వారంతా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈసందర్భంగా అవిధేష్‌కుమార్ పుర్బే జోనల్ మేనేజర్ వారు మాట్లాడుతూ బ్యాంకు జోనల్ ఆఫీసు నిర్వహించిన మొక్కలు నీటటం (ప్లాంటేషన్) సిఎస్ఆర్ కార్యక్రమాలు ఇతర కార్యకలాపాలు గురించి తెలియజేశారు. సామాజిక ప్రయోజానాలు నిర్వహణ కోసం ఇండియన్ బ్యాంక్ ఎల్లప్పుడు ముందు నిలుస్తుందని ఈసందర్భంగా ఆయన తెలిపారు. బ్యాంక్ సంస్థాపక దినోత్సవం సందర్భంగా బ్యాంక్ సిబ్బందికి, వారి పిల్లల కోసం వివిధ రకాల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తు న్నట్లు ఆయన చెప్పారు. ఈకార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించడంలో సిబ్బంది చూపిన చొరవను, అందించిన ప్రోత్సాహాన్ని ఆయన ప్రశంసించారు.

## అవయవ తొలగింపు రహిత అవగాహన కై వాకథాన్

### వాస్కులర్ సొసైటీ ఆఫ్ ఇండియా

విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త



జాతీయ వాస్కులర్ డే సందర్భంగా అవయవ తొలగింపు నివారణ, రక్తనాళ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించుటం కోసం వాస్కులర్ సొసైటీ ఆఫ్ ఇండియా(విఎస్ఐ) విశాఖలో వాకథాన్‌ను నిర్వహించింది. ఈ వాక్‌థాన్‌లో 500మందికి పైగా నగరవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారరు. పామ్ బీచ్ హోటల్ రోడ్డు వద్ద ఈ వాక్ జరిగింది నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి ఐపీఎస్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించటంతో పాటుగా ఆవయవ తొలగింపును నివారించాల్సిన ఆవశ్యకత దానివల్ల సమాజంపై కలిగే ప్రభావం గురించి మాట్లాడారు. ఈ వాక్‌థాన్‌ను ప్రారంభించిన డాక్టర్ దివాకర్‌బెండి మాట్లాడుతూ మా ప్రభావవంతమైన వాక్‌థాన్ వాస్కులర్ వ్యాధుల గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ఆవయవాల విచ్ఛేధనకు ప్రధాన కారణం అంగవైకల్యం పొందిన వారిలో సగానికిపైగా మూడేళ్ళలోపు 50శాతం మరణాల రేటు కూడా జరుగుతుంది వాస్కులర్ సొసైటీ ఆఫ్ ఇండియా వాస్కులర్ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో అవయవ తొలగింపు రహిత ప్రపంచం యొక్క మా లక్ష్మాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కీలకమైన మద్దతును మేము అభివృద్ధిస్తున్నాము అని అన్నారు. విశాఖతో సహా 30నగరాల్లో నిర్వహించిన ఈ జాతీయ వాక్‌థాన్‌లో 15,000 మందికి పైగా పాల్గొన్నారు.

## స్నేహ మాధుర్యంను ఆటపాటలతో పంచుకున్న స్నేహితులు

విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

స్నేహ మాధుర్యంను ఆటపాటలతో పంచుకుంటూ ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహితులందరూ విశాఖ బీచ్‌కు చేరుకొని మహిళలు సందడి చేశారు. వివిద ప్రాంతాలనుంచి వయస్సుతో సంబంధంలేకుండా అందరు బీచ్‌లో కలుసుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆటపాటలతో ఉల్లాసంగా కేరింతలు కొడుతూ కెరటాల మధ్య చిన్ని పిల్లల్లా ఆనందంతో గడిపారు.

## మూడు మండలాల ప్రజానీక ఇబ్బందులను చూసి రహదారికి తాత్కాలిక మరమ్మత్తులు

**(( ప్రత్తిపాడు ఎమ్మెల్యేతో కలిసి ముఖ్యమంత్రి దృష్టికి రహదారి సమస్యను తీసుకువెళ్తాం )) : ఎమ్మెల్యే యం.శిరీషాదేవి**



రాజవొమ్మంగి / అడ్డతీగల, అగష్టు 4, ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలో మూడు మండలాల ప్రజానీకం అత్యవసరమైన ప్రమాదకర రహదారిని చూసి తాత్కాలిక మరమ్మత్తులతో గోతులను పూడ్చుతున్నట్లు ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. గొంటువానిపాలెం శివారున రహదారి మరమ్మత్తు పనులకు ఎమ్మెల్యే శిరీషాదేవి, భర్త విజయ్‌బాస్కర్ పూజలను చేసి పనులను ప్రారంబించారు. కాకినాడ జిల్లా జె.అన్నవరం నుండి ఏలేశ్వరం వరకూ 8 కి.మీ, ఆర్అండ్‌బి రహదారి మధ్యలో గోతులు చెరువులను తలపిస్తు న్నాయని అన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపసముఖ్యమంత్రిపవన్‌కళ్యాణ్ దృష్టికి ఈరహదారి సమస్యను తీసుకుని వెళ్తామన్నా రు. అనంతరం స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో పురోహితులు ఎమ్మెల్యే శిరీషాదేవి, భర్త విజయ్‌బాస్కర్‌లకు పూర్ణకుంబంతో స్వాగతం పలికి వేదమంత్రాలతో పూజలను చేసి ఆశీర్వదించి సత్కరించారు. కార్యక్రమంలో బూర్లె హరిబాబు, జర్తా వెంటకరమణారెడ్డి, బిజెపి నాయకులు స్వప్నకుమారి, దంతులూరి శివరామచంద్రరాజు, గొల్లపూడి పెద్దిరాజు, ఎడ్ల శ్రీను, నడిగట్ల రమేష్, అన్నేపల్లి పరమేష్, వేగు రాజారావు,రాజేశ్వరరావు,గొల్లబాబు, రాజవొమ్మంగి మండల నాయకులు గణజాల తాతారావు, ముప్పన కేశవ్, చీడిపల్లి అప్పారావు, మీనవల్లి సుబ్బారావు, బారంగి అనుదీప్, చెక్కా పండుబాబు, గురుజు ప్రతాప్, వాశంశెట్టి గంగాధర్, వూర వీరభద్రరావు, కొప్పిలి శ్రీనివాస్‌రెడ్డి, తోలాటి దుర్గాప్రసాద్, జెట్టి మధు, పులిమెట్ల వెంకటరమణ, కోపూరి రత్నం, సాగిన చిన్నమ్ములు,భారీ ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## టిడిపి కోసం కష్టాలను తట్టుకున్న వారికి ప్రత్యేక గుర్తింపు

అడ్డతీగల/ రాజవొమ్మంగి, అగష్టు 4, ప్రభాతవార్త



కష్టనష్టాలను తట్టుకుని టిడిపి పార్టీ విజయం కోసం పనిచేసిన వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవిఅన్నారు. ఆదివారం అడ్డతీగల మండలం గొంటువానిపాలెం గ్రామంలో మండల టిడిపి అద్యక్షులు జర్తా వెంకటరమణారెడ్డి అద్యక్షతన నాయకులు బూర్లె హరిబాబు ఆద్వర్యంలో సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఇబ్బందులు పడ్డ టిడిపి నాయకులు, కార్యకర్తలు తమకు తెలుసునని అన్నారు. అవసరాల కోసం జెండాలుమార్చేవారిని కూడా అదేస్థాయిలో గుర్తిస్తామన్నారు. తను ఎమ్మెల్యే కావడానికి ఎన్నికల్లో పనిచేసిన టిడిపి, బిజెపి, జనసేన పార్టీలవారిని ఎప్పుడూ మర్చిపోనని అన్నారు. నియోజకవర్గ తెలుగు యువత అద్యక్షులు విజయ్‌బాస్కర్‌మాట్లాడుతూ మేము సేవచేయడానికి వచ్చాం, పెత్తనం చేయలేమన్నారు. పార్టీ మండల అద్యక్షులు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఏలేశ్వరం రహదారి సరిగా లేక అనేక ప్రమాదాలు నిత్యం జరుగుతున్నాయన్నారు. రాజవొమ్మంగి మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు మాట్లాడుతూ ఏలేశ్వరం రహదారి ఎక్కువ గోతులు ఉన్న ప్రాంతాల్లో సిసి రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యేని కోరారు. కార్యక్రమంలో బూర్లె హరిబాబు, జర్తా వెంటకరమణారెడ్డి, బిజెపి నాయకులు స్వప్నకుమారి, రాజవొమ్మంగి మండలజనసేన అద్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, దంతులూరి శివరామచంద్రరాజు, గొల్లపూడి పెద్దిరాజు, ఎడ్ల శ్రీను, నడిగట్ల రమేష్, అన్నేపల్లి పరమేష్, వేగు రాజారావు, రాజేశ్వరరావు, గొల్లబాబు, రాజవొమ్మంగి మండల నాయకులు గణజాల తాతారావు, ముప్పన కేశవ్, చీడిపల్లి అప్పారావు, మీనవల్లి సుబ్బారావు, బారంగి అనుదీప్, చెక్కా పండుబాబు, గురుజు ప్రతాప్, వాశంశెట్టి గంగాధర్, వూర వీరభద్రరావు, కొప్పిలి శ్రీనివాస్‌రెడ్డి,తతోలాటి దుర్గాప్రసాద్, జెట్టి మధు, పులిమెట్ల వెంకటరమణ, కోపూరి రత్నం, చిన్నమ్ములు భారీ ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వంధ్యత్వం గురించి విజయవంతంగా అవగాహన కల్పించిన ఫెర్టీ9

ఆరిలోవ, ఆగస్టు 4, ప్రభాతవార్త

ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం 2024ను పురస్కరించుకుని ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభించిన వినూత్నమైన టుగెదర్ ఇన్ ఐవిఎఫ్ ప్రచారాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు వెల్లడించింది. ఏపీ, తెలంగాణా రాష్ట్రాలలో నిర్వహించిన ఈ ప్రచారం ద్వారా ప్రజలలో అవగాహన మెరగుపరచడం, ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ పట్ల అంగీకారాన్ని పెంచడం లక్ష్యంగా చేసుకుంది. అదే సమయంలో వంధ్యత్వానికి సంబంధించిన అపోహలను పోగొట్టడం, తమ సంతానోత్పత్తి చికిత్స గురించి తగిన సమాచారంతో నిర్ణయాలు తీసుకునేలా జంటలను ప్రోత్సహించటం చేసింది. ఈ ప్రచారం కింద, ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవ వారంలో భాగంగా ఏపీ, తెలంగాణా అంతటా 15 వేర్వేరు ప్రదేశాలలో వీధి నాటకాలు లేదా నుక్కడ్ నాటకాలను ప్రదర్శించింది. తద్వారా అధిక సంఖ్యలో ప్రజలకు చేరువైంది. సంగీతం మానసిక ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని నిరూపించబడింది. ఇది ఆందోళనను తగ్గిస్తుంది. ప్రశాంతత, విశ్రాంతి యొక్క భావాన్ని కలిగిస్తుంది. ఈ ప్రచారంలో భాగంగా, ఫెర్టీ9 మ్యూజిక్ ఆఫ్ హెూప్ను ప్రారంభించింది. ఇది వంధ్యత్వానికి చికిత్స చేసే ప్రయాణంతో సంపూర్ణత, ప్రశాంతతను అనుసంధానించడానికి రూపొందించడబడిన ఒక మధురమైన సంగీతం. ఈ ట్యూన్ విడుదల సమయంలో ప్రేక్షకులు శాంతియుత వాతావరణంలో ట్యూన్ని విన్నారు. దాని ప్రశాంతత ప్రభావాలను పూర్తిగా అనుభవించడానికి ఇది వీలు కల్పించింది. ఈ విశ్రాంతి సంగీతాన్ని జోడించడం ద్వారా, ఫెర్టీ9 తమ రోగులకు అదనపు సౌకర్యం, మద్దతును అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఏపీ, తెలంగాణ వ్యాప్తంగా ఒకేసారి 3000 మంది గైనకాలజిస్టులకు ఈ ట్యూన్ని చేరవేశారు.

## సీఎం చంద్రబాబును కలిసిన పంచాయితీరాజ్ రాష్ట్ర నేత వినోద్‌రాజు

నక్కపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిసిన పంచాయితీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు వినోద్‌రాజు మర్యాదపూర్వకంగా శనివారం రాష్ట్ర టిడిపి కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి 2014నుంచి 19వరకు జరిగిన ఉపాధి హామీ నీరు చెట్టు ఎస్డిఎఫ్ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఛాంబర్ రాష్ట్ర సర్పంచుల సంఘం నాయకులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పూర్తి స్థాయిలో వివరించారు. స్పందించిన ముఖ్యమంత్రి ఆర్థిక శాఖతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. వినోద్ రాజ్ తో పాటు కలిసిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతా పరెడ్డి గోగినేని వసుధ, పంచాయితీరాజ్ చిత్తూరు జిల్లా అధ్య క్షుడు చుక్క ధనుంజ య్‌యాదవ్ అనంత పూర్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంగమ నాయుడు, విశాఖ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు చింతకాయల ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## చెరగని ముద్ర వేసిన రిమ్లీరాయ్ 'రామావన్' సంగీత ప్రదర్శన

జగదాంబ, ఆగస్టు 4, ప్రభాతవార్త



సూరతి సంస్థ వ్యవస్థాపకులు రిమ్లీరాయ్ భారతీయ ఇతిహాస గాధలు నుండి ప్రేరణ పొంది, వాటి ఇతివృత్తంతో సంగీత సాహిత్య సాంస్కృతిక ప్రదర్శనలను అంతర్జాతీయ వేదికల పైన ప్రదర్శిస్తున్నారు. ఆదివారం స్థానిక ఎయు కన్వెన్షన్ సెంటర్‌లో రామాయణం కళాఖం డం నుండి ప్రేరణ పొంది'రామావన్' పేరిట ఒక సంగీత శాస్త్రీయ నృత్యప్రదర్శన నిర్వహించారు. ఈ ఇతిహాసం యొక్క సారాంశాన్ని మరో నూతన కోణంలో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో అంతర్జాతీయ వేదికల తారాగణం పాల్గొని విన్నూత్నంగా కార్యక్రమం నిర్వహించడం ప్రత్యేక విశేషం. రామాయణ అద్భుత కథాంశాన్ని అందంగా, వైవిద్యంగా పందేశా త్మకంగా మ్యూజికల్ థియేటర్, ఒపేరా, జాజ్ సమకాలీన సంగీత ప్రక్రియలతో సజీవంగా ప్రదర్శించారు. రామావన్ ప్రదర్శన సందర్భంగా సూరతి వ్యవస్థాపకులు బృందానికి నాయకత్వం వహిస్తున్న రిమ్లీ రాయ్ మాట్లాడుతూ మా ప్రదర్శనల పనితీరును ఐసిసిఆర్ గుర్తించటం భారత దేశంలో రామావన్ సంగీత ప్రదర్శన నిర్వహించటం చాలా ఆనందంగా ఉందన్నా రు. అందునా ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్ల లతో పనిచేయడానికి పునాది వేయడం సం తోషాన్ని కలిగించింది అన్నారు. జెఫ్ బ్రాకె ట్, జోనాథన్‌పవర్ కవంటి వారితో సహా యుఎస్ నుండి అత్య ంత ప్రతిభావంతులైన సంగీత థియేటర్ నటులు ప్రాచీన ఇతిహాసంలోనిమహోన్నత పాత్రలను సంగీతం నృత్యంతో బహుళజాతి కళాకారులు విభిన్న శైలులు ప్రదర్శించారు. రామాయణ కథాంశం భారతీయ సంస్కృతి చరిత్రకు సంబంధించినప్పటికి అందలి సందేశం మాత్రం ప్రపం వ్యాప్తమైన సజీవత కలిగినది అన్నారు.ఈ భారతీయ సంగీతం, శాస్త్రీయ నృత్యం ప్రసిద్ధ శైలులతోపాటు ఈనాటికి సంబంధించిన అనేక ప్రధాన సామాజిక సందేశాలలో పనిచేస్తుంది.ముందస్తు ఆలోచనలు,పక్షపాతాలు, వైవిద్యం, చేరిక,లింగం సమానత వంటి అనేక సామాజిక అంశాలు చేర్చారు. ఇవన్నీ ప్రేక్షకుల హృదయాలలో చెరగని ముద్రవేసాయి.

## ఘనంగా 'ఉదయ కిరణాలు' పుస్తకావిష్కరణ

### ఆకట్టుకున్న కామెడీక్లబ్ నాటికలు



జగదాంబ, ఆగస్టు 4, ప్రభాతవార్త

ఫ్రెండ్స్ కామెడీక్లబ్ ప్రతినెలా మొదటి ఆదివారం స్థానిక ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహించే వినోదాల విందులో భాగంగా 'ఉదయ కిరణాలు' (శతకం) పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. సభాధ్యక్షులు ఎయు జర్నలిజం మాజీ ప్రొఫెసర్ బాబీవర్ధన్, రచయిత మీగడ శశిభూషణస్వామి, ఆత్మీయ అతిధి చంద్రభూషణం, పుస్తక సమీక్షకులు జి.రాజేశ్వరరావు, నాగనబోయిన నాగేశ్వరరావు చేతుల మీదుగా జరిగింది. అనంతరం వినోదాల విందులో భాగంగా కామెడీస్కిట్స్, గొట్టంగాడు, నో వేకెన్సీ, రామాయాణం సినిమా, పక్కింటి ఆంజనేయులు, మామ అల్లుడు, జ్యోతిష్య ం, నోములు వ్రతాలు, కోపం, లవర్స్ పార్క్‌డైలీపేపర్, ఏడువారాలషాపింగ్ స్కిట్‌లను ప్రదర్శించి ప్రేక్షకులను నవ్వులలో ముంచిన కళాకారులు ఎంవి సుబ్రమణ్యం, జబర్ద స్త్ ప్రకాష్,దేవిద్రాజు, కుమారి,రావిగోపికృష్ణ, భానుప్రకాష్, శివజ్యోతి, ఇమంది ఈశ్వరరావు, రమా పాల్గొని ప్రేక్షకులను నవ్వులలో ముంచారు.ఈ కార్యక్రమానికి నందూరి రామకృష్ణ, తిలక్ పట్నాయక్, బాదంగీరుసాయి కళాకారులకు మెమెంటోలు అందచేసారు.పుస్తకావిష్కరణ కర్త శశిభూషణ్ మాట్లాడుతూ మరిన్ని ఇటువంటి ఎన్నో శతకాలు,పుస్తకాలు రచించడానికి ఆయన ఆరోగ్య ఐశ్వర్యం ప్రసాదించాలని భగవంతున్ని కోరారు.పై రెండు కార్యక్రమాలకు నటుడు ఎంవి సుబ్రహ్మణ్యం నిర్వహణ కార ్యక్రమం చేపట్టారు.నిర్వహణ కార్యక్రమం చేపట్టారు.

## అలరించిన 'సాజ్ ఔర్ అవాజ్'

జగదాంబ, ఆగస్టు 4, ప్రభాతవార్త

ఆదివారం సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన 'సాజ్ ఔర్ అవాజ్' హిందీ సినీ సంగీత విభావరి అందరిని ఆకట్టుకుంది. ముందుగా కార్యక్రమాన్ని మాజీ ఎడిసిపి మహమ్మద్‌ఖాన్,ఎంవిఆర్ నాగేశ్వరరావు, మెలోడి సత్యనారాయణ తదితరులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు పలు హిట్ హిందీసినిమాల్లోని హిట్‌సాంగ్స్ పాడి శ్రోతల మనసులకు హాయిని నింపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో సంగీత ప్రియులు హాజరయ్యారు.

## విశాఖలో అడుగంటిపోతున్న భూగర్భజలాలను పరిరక్షించాలి

### ఉపకార్ ఛారిటబుల్‌ట్రస్ట్ చైర్మన్ కంచర్లఅచ్యుతరావు


జగదాంబ, ఆగస్టు 4, ప్రభాతవార్త

విశాఖలో అడుగంటిపోతున్న భూగర్భజలాలను పరిరక్షించాలని ఉపకార్ ఛారిటబుల్‌ట్రస్ట్ చైర్మన్ డా.కంచర్ల అచ్యుతరావు ప్రభుత్వాన్ని కోరారు. విచక్షణారహితంగా వందల అడుగుల బోర్లు తవ్వేయడం వలన ముడసర్లోవ వంటి జలాశయాల్లోని భూమి అడుగుపొరల జలాలు కూడా ఎండిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. శనివారం ఉదయం విశాఖలోనొ ఓ హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆరిలోవ, ముడసర్లోవ వంటి ప్రాంతాల్లో వందలవేల అడుగులబావులు తవ్వేయడం వలన నీటి జలాలు ఆరిపోతున్నాయన్నారు. భూగరభజలాలు పూర్తిగా ఇంకిపోకుండా ఉండేదందుకు వీలుగా ఇంకుడు గుంతల ద్వారా భూమిఅడుగు పొరల జీవాలన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత అందరిపైనా ఉందన్నారు. జలాశయం వంటిరపాంతాల్లోకూడా నీరు భూమిలోకి ఇంకిపోవడం వలన విశాఖ నగరంలోని కొన్ని సందర్భాల్లో ప్రతీరోజు కుళాయి నీరు విడుదల చేయలేని పరిస్థితులు కూడా వస్తున్నాయన్నారు.దానికోసం ప్రభుత్వం పరిమితి తాటి తవ్విన బోరుబావులను నియంత్రించా లన్నారు. అదే సమయంలో ఆసుపత్రులు, కమర్షియల్ కాంప్లెక్సులు, ప్రతీ ఇంటివద్ద ఇంకుడు గుందలు ఏర్పాటు చేయడం ద్వారా భూగర్భ జలాలకు మళ్ళీ తిరిగి జీవం వస్తుందన్నారు. జలాశయాల ప్రాంతాల్లో పార్కులను అభివృద్ధి చేయడంతోపాటు చెట్టుకు కూడా పెద్ద సంఖ్యలో నాటాల్సిన అత్యవసర పరిస్థితి విశాఖలో వచ్చిందన్నారు. దానికోసం జివిఎంసి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఉపకార్ చారిటబుల్ ట్రస్టు ద్వారా భూగర్భజలాలు అడుగంటి పోతున్న పరిస్థితిపై ప్రజల్లో చైతన్యంతోపాటు అవగాహన కార్యమ్రాలుచేపడతామని జలాశయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి నిత్యం నీటితో కళకళలాడేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అందులో పేరుకు పోయిన పూడికను తొలగించాలన్నారు. అక్కడ పార్లుఉ అభివృద్ధి చేసి పెద్దఎత్తున మొక్కలను నాటి తద్వారా శివారు ప్రాంతాలను కాలుష్యం నుంచి కాపాడాలని కోరారు.

## వడ్డి గూడెంలో వరద తక్షణ సహాయం పంపిణీ

కూనవరం/విఆర్‌పురం, ఆగస్టు 4, (ప్రభాతవార్త) :

విఆర్‌పురం మండలం వడ్డిగూడెం పంచాయ తీ పరిధిలోని వరద బాధిత కుటుంబాలకు ఆదివారం ప్రభుత్వ తక్షణ సహాయం క్రింద మూడు వేల రూపాయలు, 25 కిలోల బియ్యా న్ని అధికారులు ప్రజా ప్రతినిధుల సమక్షంలో పంపిణీ చేశారు. వరద సహాయంలో సహాయం అందని సుమారు 100 కుటుంబాలకు ఈ పంపిణీ జరిగింది.కార్డులు లేని కుటుంబాలు మరియు ఒంటరి మహిళలకు ఈ వరద సహాయం అందని వారందరికీ ఈ తక్షణ సహాయాన్ని అందించారు.



### విఆర్ తహసీల్దార్‌కు సన్మానం..

ఈ పంపిణీ కార్యక్రమంలో భాగంగా వడ్డి గూడెం గ్రామస్థులు తహసీల్దార్ సయ్యద్ వెరౌలాను పూల మాలలతో సత్కరించారు. వరదల సమయంలో బాధితులకు విశేష సేవలందించినందుకు గానూ వారు తహసీ ల్దార్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమం బొర్రా నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకంలో ఇళ్ళు నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయించండి

### ఎంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు



రాజవొమ్మంగి, అగష్టు 4, ప్రభాతవార్త

పి.యం.ఏ.వై గ్రామీణ్, జన్‌మన్ పథకాల్లో మంజూరయిన ఇళ్ళు నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయించాలని రాజవొమ్మంగి మండల అభివృద్ధి అధికారి లోకుల యాదగిరేశ్వరరావు సచివాలయ ఇంజనీరింగ్ సిబ్బంది, గృహ నిర్మాణశాఖ అధికారులకు సూచించారు. శనివారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ పథకయిళ్ళ ప్రగతిపై సమావేశాన్ని నిర్వహించారు. ఎంపిడిఓ మాట్లాడుతూ 2021.22 సం.లో 272 యిళ్ళు మంజూరు కాగా, వాటిలో 146 పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు. 43 గృహాల నిర్మాణపను లు పూర్తి అయినట్లు వివ రించారు. 2023 ..24 సం.లో పియం జన్‌మన్ పథకంలో 512 యిళ్ళు కు 115 యిళ్ళ పనులను మొదలు పెట్టారన్నారు. ఈరెండు పథకాల్లో ఇళ్ళు నిర్మాణ పనులు వేగంగా నూరుశాతం పూర్తి అయ్యే లా పనిచేయాలని ఎంపి డిఓ అన్నారు. ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, హౌసింగ్ వర్క్‌ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, RYALI PUNYA VATI W/O RYALI PERUMALLASWAMY, previously called RYALI SRIPUNYA Resident of 12-2-122, HIG-3 HOUSING BOARD COLONY, AMALAPURAM, DR. B.R. AMBEDKAR KONASEEMA, now changed my name from RYALI SRIPUNYA to RYALI PUNYA VATI Henceforth I will be called as RYALI PUNYA VATI (New Name) for all purposes.

(Ro.No.18324)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## విమానాశ్రయం నుంచి ఆరు లైన్ల రోడ్డు, తొమ్మిది ఫ్లైఓవర్లు

- అనకాపల్లి ఎంపి సిఎం రమేష్
- రూ.1200 కోట్లతో రెండు వారాలలో టెండర్లు



9లో

## స్పీకర్ అయ్యన్నను కలిసిన ఆశవర్కర్ల యూనియన్



8లో

# విశాఖ రైల్వేస్టేషన్‌లో... అగ్నిప్రమాదం

- కాలి బూడిదైన కోర్బా రైలులోని మూడు బోగీలు - మంటలను అదుపు చేసిన రైల్వే అగ్నిమాపక సిబ్బంది





6లో

# దేశ చీరకట్టు సంప్రదాయం గొప్పది

- హోంమంత్రి వంగలపూడి అనిత - బీచ్ రోడ్డులో హ్యాండ్లూమ్ శారీ వాక్





6లో

## సిఎంని కలిసిన పంచాయతీ రాజ్ రాష్ట్ర నేత వినోద్‌రాజు



6లో

## పాడేరు మోదకొండమ్మను.. దర్శించుకున్న టిడిపి నేత సాయికృష్ణ



6లో

## జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్-24లో ఏపికి మొదటి స్థానం



6లో

## 7 కాపు ముఖ్య నేతల సమావేశం

- ఉమ్మడి విశాఖ జిల్లా ముఖ్య కాపు నాయకుల ఆత్మీయ కలయిక
- రాజకీయ ప్రాధాన్యం కాపులను ఏకతాటిపైకి తెస్తాం
- కాపు ముఖ్య నేతలందరూ పాల్గొనాలని కాపు సేన రాష్ట్ర అధ్యక్షుడు బిఎస్ మూర్తి పిలుపు



9లో

## నూకాంబిక అమ్మవారి ఆలయంలో సిఎం రమేష్ ప్రత్యేక పూజలు



8లో





మన సంస్కృతి సాంప్రదాయాన్ని ప్రతిబింబించే చీరకట్టు గురించి మన భావితరాలకు తెలియజేసే ముఖ్య ఉద్దేశంతో ఆగస్టు 7వ తేదీ చేనేత కార్మికుల దినోత్సవం పురస్కరించుకుని సీఎంఆర్ గ్రూప్ , ది స్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆగస్టు 4వ తేదీన సాంప్రదాయ వస్త్రాలను ధరించి బీచ్ రోడ్డులో విశ్వప్రియ ఫంక్షన్ హాల్ నుంచి 3కిలోమీటర్లు వరకు వాక్ నిర్వహించారు. ఈ శారీ వాక్‌కు విశాఖ నగర మహిళలు సుమారు 15వేల మంది పాల్గొన్నారు.

విశాఖపట్నం, ప్రభాతవార్త

వార్త 6లో

## మాయమర్మం తెలియని చెలిమి .. ఎప్పటికీ తరగని కలిమి



స్నేహ మాధుర్యంను ఆటపాటలతో పంచుకుంటూ ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహితులందరూ విశాఖ బీచ్‌కు చేరుకొని మహిళలు సందడి చేశారు. వివిధ ప్రాంతాలనుంచి వయస్సుతో సంబంధంలేకుండా అందరు బీచ్‌లో కలుసుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆటపాటలతో ఉల్లాసంగా కేరింతలు కొడుతూ కెరటాల మధ్య చిన్ని పిల్లల్లా ఆనందంతో గడిపారు. విశాఖపట్నం, ప్రభాతవార్త



8లో

## ఇళ్ల స్థలాల మంజూరు చేయాలని గంటాకు వినతి

అచ్చుతాపురంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్‌ను ఆదివారం ఎలమంచిలి మండల టైలర్స్ కో ఆపరేటర్ సొసైటీ అధ్యక్షుడు వియ్యపు సత్యనారాయణ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అతికినశెట్టి సత్యనారాయణ, దుప్పట్ల శేషుబాబు, మల్ల శ్రీనివాసరావు, కారుకొండ భద్రరావు, డోకుపర్తి వెంకట్రావు, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.
- ఎలమంచిలి, ప్రభాతవార్త



## మానవత్వం చాటుకున్న నగర సిపి

- ప్రమాదకర స్థితిలో ఉన్న యాచకుడ్ని కాపాడి వైద్యం అందజేత



8లో

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం

**బిజెపిరాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు:**



**పాడేరు, ఆగస్టు, 4, ప్రభాతవార్త**

ఈ నెల 9వ తేదీన జరగనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు బిజెపిరాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. విశాఖపట్నం జిల్లా బీజేపీ కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశం లో రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన జరగనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు తెలిపారు బ్రిటిష్, స్పెయిన్ యొక్క విస్తరవాదం వల్ల ఆరోజు అమెరికా యూరోప్, ఆఫ్రికా, ఆసియా దేశాల ఎంతోమంది అమాయక గిరిజనుల ఊచకోత జరిగిందనీ అంతేకాకుండా ఆదివాసీల సంస్కృతి మరియు జీవన శైలి ని బలవంతంగా నాశనం చేసినరోజని అయన అన్నారు అందువల్ల ఈనెల 9 న జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవా న్ని వ్యతిరేకిస్తూ భగవాన్ బిర్సా ముండా పుట్టినరోజు ని గౌరవర్ధంగా జన్ జాతీయ గౌరవ దివస్ గా భారతదేశ ఆదివాసీ కుటుంబం పాటిస్తుందని అయన స్పష్టం చేసారు.ఈ కార్యక్రమం లో బీజేపీ విశాఖపట్నం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం దానేష్, బొడ్డేటి రవికుమార్, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరాజా మురళీమోహన్ రాజు పాల్గొన్నారు

## ఘనంగా కరుణశ్రీ 112వ జయంతి వేడుక



**గాజువాక, ఆగస్టు, 4, ప్రభాతవార్త**

ప్రముఖ కవి కరుణ శ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి 142వ జయంతి మల్కాపురం శాఖ గ్రంథాలయంలో ఆదివారం జరిగింది. షిప్యార్డ్ రచయితల సంఘం (షిరసం) ప్రధాన కార్యదర్శి సుంకర చలపతిరావు ముఖ్య వక్త గా పాల్గొని కరుణశ్రీరచంచిన "తెలుగు బాల" లోని పద్యాల్ని విద్యార్థులకు భోధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు పుస్తకాలను బహుకరించారు. ఈ కార్యక్రమానికి గ్రంధాలయ అధికారి బి. అజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ



**అనకాపల్లి, ఆగస్టు, 4, ప్రభాతవార్త**

బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ అనకాపల్లి వారి ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ స్నేహ దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. రింగ్ రోడ్డు జంక్షన్ నుండి లాంగ్ వాక్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ట్రాఫిక్ సిఐ పైడపు నాయుడు పాల్గొని పోటీలను ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.ఎన్టీఆర్ వంద పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్లు బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పాలకవర్గ సభ్యులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో. క్లబ్బు గౌరవ అధ్యక్షులు పెంటకోట నర్సింగరావు, చైర్మన్ పిఎస్ అప్పారావు, అధ్యక్షులు బిఎస్ఎంకే జోగినాయుడు, కార్యదర్శి పెంటకోట ప్రభాకర్, కోశాధికారి బర్రికలు శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు



**అనకాపల్లి, ఆగస్టు, 4, ప్రభాతవార్త**

అనకాపల్లి, ఆగస్టు 4, ప్రభాత వార్త : కుల, మతాలకతీతంగా, అన్ని బంధాల కన్నా మధురమైన బంధం స్నేహబంధం అని జార్జి క్లబ్ పెద్దలు డాక్టర్ కే. విష్ణుమూర్తి , దంతులూరి దిలీప్ కుమార్, కొణతాల మురళీకృష్ణ,బుద్ధ శివ పేర్కొన్నారు. పట్టణంలోని జార్జ్ క్లబ్ షటిల్ హబ్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు ఒకరికొకరు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్ పెద్దలు మాట్లాడుతూ స్నేహ బంధానికి ప్రతీక శ్రీకృష్ణ, కుచేల స్నేహం అన్నారు. అదేవిధంగా, కర్ణ, దుర్యోధనుల స్నేహాన్ని మర్చిపోకూడదు అన్నారు. రక్త సంబంధాన్ని బంధువులను ఆ దేవుడు మనకు ఇస్తాడని, కానీ మంచి స్నేహితులను సంపాదించుకోవడం మన పని అన్నారు. ఈ వేడుకలలో క్లబ్ అధ్యక్షులు బిఎస్ఎంకే జోగినాయుడు, కార్యదర్శి బుద్ధ కాశి విశ్వనాథం మాస్టర్ కోశాధికారి వి. చంద్రశేఖర్, ఆళ్ళ రామచంద్రరావు, హావెల్స్ బాబు, కుమార్, దాడి ఈశ్వర రావు, పోలారపు త్రినాధరావు, ఆళ్ళ రామకృష్ణ , దొడ్డి రవి,పి. రవికుమార్, రవి పి సుబ్రహ్మణ్యం, కే కన్నబాబు,పి. రామకృష్ణ , ఎస్ .ఎం నాయుడు జి అప్పారావు, సుబ్బరాజు,. కొణతాల ఈశ్వరరావు, ఎం సుబ్బరాజు, ఆడారి శ్రీనివాసరావు, పి ప్రసాద్, కే ప్రసాద్, బి.దేవరాజ్, ఎం సూర్య ప్రకాష్,క్లబ్ మేనేజర్ సీతారాం , అధిక సంఖ్యలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పాడేరు ఘాట్ వంట్లమామిడి రోడ్డులో రోడ్డు ప్రమాదం

**గిరిజ యువకుడు మృతి: హుకుంపేట రాళ్లగెడ్డ మరో బైక్ ప్రమాదం ఒకరు మృతి**



**పాడేరు, ఆగస్టు, 4, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా,పాడేరు మండలం వంట్లమామిడి గ్రామంలో ఆదివారం ఉదయం పాల వ్యాన్ -ద్విచక్ర వాహనం ఢీ కొన్న ప్రమాదంలో గిరిజన యువకుడు దుర్మరణం చేసారు. పోలీసులు అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ( మరణించిన వ్యక్తి) పాడేరు మండలం కొత్త పాడేరు గ్రామానికి చెందిన పాంగి రాంబాబు కొత్త పాడేరు నుండి కిరాయి కోసం రెండు క్యాన్ల జీరుగు కల్లు అమ్మకానికి మైదాన ప్రాంతానికి ద్విచక్ర వాహనంలో(AP31 CV 1755) తీసుకు వెళ్తుండగా, వంట్లమామిడి గ్రామం మార్గం మధ్యలో పాల వ్యాను కూడా ఆ ద్విచక్ర వాహనం వెనకే వెళ్లింది.అయితే పాలు వ్యాన్ (AP16TF 5227) ఈ ద్విచక్ర వాహనాన్ని ఓవర్ టెక్ చేస్తున్న సమయంలో మలుపు రావడంతో మైదాన ప్రాంతం నుండి పాడేరు వస్తున్న ఒక వాహనం చూసి పాల వ్యాన్ డ్రైవర్ బి. కొండబాబు (మాడుగుల గ్రామానికి చెందిన వ్యక్తి) ఆ ద్విచక్ర వాహనాన్ని గట్టిగా వెనక నుండి ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనం లో ఉన్న పాంగి రాంబాబు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఈ ప్రమాదం పై పాడేరు స్టేషన్ ఎస్ఐ లక్ష్మణరావు కు సమాచారం ఇవ్వడం తో ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఆరా తీశారు. మృతి చెందిన రాంబాబు మృత దేహాన్ని అంబులెన్స్ లో పోస్ట్ మార్టం నిమిత్తం పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించారు.ప్రమాదానికి కారణమైన పాల వ్యాన్ పోలీస్ స్టేషన్ తరలించారు.ఈ ప్రమాదం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు.అలాగే హుకుంపేట మండలం రంగశీల పంచాయతీ రాళ్లగెడ్డ వద్ద ఆదివారం మధ్యాహ్నం ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి.ఈ ప్రమాదం లో కడప జిల్లాకు చెందిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరొక వ్యక్తికి తీవ్రగాయాలు తగలడంతో అత్యవసర చికిత్సలు నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదం పై హుకుంపేట పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## గంజాయి అక్రమ రవాణా

**నిర్మూలనకు డాగ్ స్క్వాడ్ సహాయంతో విస్తృత పోలీసు వాహన తనిఖీలు:**

**పాడేరు, ఆగస్టు, 4, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, పాడేరు అదనపుఎస్పీ ధీరజ్ ఆదేశాల మేరకు గంజాయి రవాణాను అరికట్టే ప్రక్రియలో భాగంగా ఆదివారం పాడేరు- కుందామిడి జంక్షన్ వద్ద పాడేరు నుండి చోడవరం వైపు వెళ్లే వాహనాలను డాగ్ స్క్వాడ్ సహాయంతో విస్తృతంగా తనిఖీ ఎస్ఐ లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతీ కారును.ఆటోను,జీపులను,ద్విచక్ర వాహనాలను సైతం తనిఖీలు చేస్తూ ప్రతీ క్యాంప్ బ్యాగులను,రవాణా సంచులను క్షుణ్ణంగా తనిఖీలు చేసి వాహనాలను విడిచి పెడుతున్నారు

## అల్లూరి నగర్ (ఒంటిబండ) - పేదవాడు ప్రాజెక్ట్ వరద బాధితులకు మహారాష్ట్ర - గోండ్వాన అస్మిత బహుదేశీయ్ సంస్థ, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి సహాయం

**పాడేరు, ఆగస్టు, 4, ప్రభాతవార్త**



అల్లూరి నగర్ (ఒంటిబండ) - వేలేరుపాడు, ఏలూరు. ఇటీవలే సంభవించిన పేదవాడు ప్రాజెక్ట్ ముంపు ప్రాంతం సర్వం కోల్పోయిన గ్రామాలలో గొటుల్ గోండ్వాన అసోసియేషన్ ఫౌండర్ మడవి నెహ్రూ, ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు తుష్టి జోగారావు నేతృత్వంలో సహాయ కార్యక్రమం సంయుక్తంగా నిర్వహించారు. మహారాష్ట్రకు చెందిన గోండ్వాన అస్మిత బహుదేశీయ సంస్థ ఫౌండర్ మెంబెర్ మడవి అశోక్ జరవండి,ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జె ఏ సి అల్లూరి జిల్లా చైర్మన్ రామారావు దొర, ఏలూరు జిల్లా చైర్మన్ మొడియం శ్రీనివాసరావు, రూరల్ డెవలప్మెంట్ సర్వీస్ సొసైటీ కన్వీనర్ సిరిది చిన్నారావు ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలకు వంట గిన్నెలు, దుప్పట్లు, బట్టలు అందజేసి అనంతరం మందులతో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసి నాయకులు రామారావు దొర, ఏలూరు జిల్లా చైర్మన్ మొడియం శ్రీనివాసరావులు మాట్లాడుతూ బాధిత కుటుంబాలన్నిటికీ యుద్ధ ప్రాతిపదికన సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమానికి gsu నాయకులు మాధవరావు, రవీంద్ర నవీన్ పాల్గొన్నారు.

## కసింకోటలో జగనన్న ఇల్లు కూల్చివేత



**కసింకోట ఆగస్టు, 4, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కసింకోటలోని స్థానిక వడ్డీ వీధిలో గల జగనన్న కాలనీలో బండారు కామేశ్వరి కి చెందిన ఇల్లును కసింకోటకు చెందిన కొంతమంది తమ ఇల్లును ఆదివారం ఉదయం కూల్చారని కసి కోట పోలీసులకు ఆమె పిర్యాదు చేశారు. వివరాలు ఎలా ఉన్నాయి. బండారు కామేశ్వరి భర్త గణేష్ కు వైసిపి ప్రభుత్వం లో కసింకోట వడ్డీ వీధిలో గల జగనన్న కాలనీలో స్థలం కేటాయించారు. ఆ స్థలంలో ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. అయితే మూడో తారీఖున సాయంత్రం కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి తమ ఇంటి కరెంటు మీటర్ను తీసివేశారని కామేశ్వరి ఫిర్యాదులో తెలిపారు. కరెంటు లేని కారణంగా తన భర్త గణేష్ తను వేరే ఇంట్లో తలదాచుకున్నామని ఆమె తెలిపారు. తెల్లవాతే ఆదివారం ఉదయం కసింకోటకు చెందిన వేగి పవన్ కుమార్, పెంటకోట నాయుడు, పెంట కూడా సత్యనారాయణ, గనిరెడ్డి కన్నా, ఆళ్ల దిలీప్, ఆళ్ల అశ్వ శ్రీనివాసరావు, దాడి రాము, పొలిమేర అప్పారావు, వేల రమేష్, కోయిలడ నాగు మరి కొందరు వ్యక్తులు తో రెండు జెసిబిలు తీసుకువచ్చి తమ ఇంటిని కూల్చివేసారని కామేశ్వరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరిలో రమేష్ అనే వ్యక్తి తనకు 15 లక్షలు ఇవ్వాలని లేకపోతే మీ ఇంటిని కూల్చేస్తామని పది రోజుల క్రితమే బెదిరించాలని పోలీసులు ఇచ్చిన ఫిర్యాదులు అని పేర్కొన్నారు. వారు అనుకున్నట్టుగానే తమ ఇంటిని కూల్చి వేశారని పోలీసులకు తెలియజేశారు. ఈ విషయమై కసింకోట పోలీసులు స్పందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**కసింకోట ఆగస్టు, 4, ప్రభాతవార్త**



కశింకోట మండలం తాళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03లో పదో తరగతి చదువుకున్న పూ ర్వవిద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమావే శం నిర్వహించారు. ప్రస్తుతం ఎక్కడెక్కడో ఉన్నత స్థాయిల్లో స్థిరపడ్డ వారంతా బడి ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాల ను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఒకరి యోగ క్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆనాటి గురువులు అమీర్ సాహెబ్,ఎస్.టీ.పీ చారి,పందరిభై,నాగేశ్వరరావు,సాయిబాబు,ఎల్.ఎస్.ఎన్ పాత్రుడు,లక్ష్మీ ఘనంగా సత్కరించి పాదపూజ చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు జట్ల రాజేష్,కుందేం గణేష్, మట్టా రమేష్,మల్లేపు గోపి, బత్తిన గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా సత్యసాయిబాబా సేవలు మరువలేనివి

**శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు.**



**నర్సీపట్నం ఆగస్టు, 4, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా సత్యసాయిబాబా సేవలు మరువలేనివి రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం ఉత్తరవాహిని వద్ద పాకలపాటి గురుదేవుల ఆశ్రమం వద్ద ఆదివారం సాయి యువసర్వం అనకాపల్లి జిల్లా యువ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన స్పీకర్ ముందుగా మొక్కలు నాటారు. అనంతరం జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయిబాబా ఆంధ్రప్రదేశ్లో 1008 గ్రామాలు దత్తత తీసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సత్య సాయి బాబా విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, వారి పేరు మీద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ద్వారా ఎంతో మందికి వైద్యం అందించినట్లు తెలిపారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లతో భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, వారు సరైన దారిలో నడిస్తే ఏదైనా సాధించగలరని స్పీకర్ అభిప్రాయపడ్డారు.

## సమస్యలపై స్పీకర్‌కు వినతిపత్రం అందజేసిన ఆశ వర్కర్ల యూనియన్

**నర్సీపట్నం ఆగస్టు, 4, ప్రభాతవార్త**



తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అనకాపల్లి జిల్లా కమిటి సభ్యులు ఆదివారం రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకు వినతిపత్రం. అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్స్ ని ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని, ఇతర సౌకర్యాలను కల్పించాలని వారు కోరారు. దీర్ఘకాలంగా పని చేస్తున్న ఆశా వర్కర్స్ కు కనీస వేతనాలు చెల్లించాలని, వారి సమస్యలు ప్రభుత్వ దఅష్టిలో పెట్టి పరిష్కరించాలని కోరారు. అలాగే ప్రభుత్వ సెలవులు, రిటైర్మెంట్, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, సంక్షేమ పథకాలు అమలుచేయాలని స్పీకర్ ను కోరారు.

## చౌడేశ్వరి అమ్మవారి పుట్టిన రోజు వేడుకలు



**నర్సీపట్నం ఆగస్టు, 4, ప్రభాతవార్త**

నర్సీపట్నం శ్రీగౌరీ శంకర దేవాంగ సంఘం ఆధ్వర్యంలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారి పుట్టినరోజు వేడుకలు ఆదివారం బలిఘట్టం ఉత్తరవాహిని వద్ద ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి విశేష పూజలు చేశారు. అనంతరం మహిళలు కుంకుమ పూజలు, లలిత సహస్రనామాలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ వెన్న నెహ్రూ, వైస్ ప్రెసిడెంట్ బూడిద గంగ బాబు, కార్యదర్శి జెట్టి శంకర్రావు, కోశాధికారి సాంబశివ మాస్టారు, చందన ఉమా, బాజ్జీ తదితరులు పాల్గొన్నారు.

## మాకు మూడు శాతం రిజర్వేషన్ కల్పించాలి

**నర్సీపట్నం ఆగస్టు, 4, ప్రభాతవార్త**



ఎస్సీ వర్గీకరణ అంశంపై వెనుకబాటుకు గురైన రెల్లి కులానికి మూడు శాతం రిజర్వేషన్ కల్పించాలని నర్సీపట్నం రెల్లి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక అబీద్ సెంటర్ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిధుల కోసం పోరాటంలో మాల మాదిగ రెల్లి సంఘాలు ఐక్యతతో ఉండాలి అని వివాదాలు చేశారు. గతంలో ఇచ్చినట్లు కాకుండా కొంత మార్పు రావాలని ఆశిన్నామన్నారు. ఈ విభజన విషయంలో గతంలో రెల్లి, దాని ఉ పకులాలకు చాలా అన్యాయం జరిగిందని చెప్పారు. కేంద్ర సంస్థలు నుండే వర్గీకరణ ప్రారంభం చేయాలన్నారు. చట్టాలు చేసేవారు, నిధులు కేటాయించేవారు. సెంట్రల్ యూనివర్సిటీలలో ఖాళీ పోస్టుల భర్తీకి ముందే మా డిమాండ్ పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి భగీరథ (అడ్వకేట్), చెన్నా శ్రీనివాసరావు (ఆంధ్ర యూనివర్సిటీ), మజ్జి దినేష్ (ఉ (సాధి హామీ), జిసీసీ మేనేజర్ భాస్కరరావు, ఉపాధ్యాయులు శివకేశవ, ప్రకాశ్, జిల్లా విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు ఎం.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారి ఆలయంలో ఎం.పీ సీ.ఎం రమేష్ ప్రత్యేక పూజలు




**అనకాపల్లి, ఆగస్టు, 4, ప్రభాతవార్త**

అనకాపల్లి శ్రీ నూకాలమ్మ ఆలయంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు కూటమి నాయకులు కూడా ఈ పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం లో దాడి రత్నాకర్ వారికి ఘనమైన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేద పండితులు ఆశీర్వచనలు అందజేశారు. అనంతరం దాడి రత్నాకర్ నాయకులను దుస్సాలువ తో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించి తీర్ధ ప్రసాదలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ ఆషాడ మాసం ఆదివారం నాడు అమావాస్య పుష్యమి నక్షత్రం రావడం ఎన్నో ఏళ్లకు ఒకసారి వచ్చే పర్వదినాన ఉత్తరాంధ్ర ఇలవేల్పు అమ్మ నూకాలమ్మ దర్శనం చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అనంతరం వేదపండితులకు ఆలయ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సెప్టెంబర్ 6 వరకు విశాఖ సిటీ పోలీస్ "ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

**- విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి**

**విశాఖ క్రైమ్, ఆగస్టు, 4, ప్రభాతవార్త**



ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలిలో విశాఖపట్నం స్థానిక సంస్థల నియోజకవర్గం ఉపఎన్నిక నిర్వహణ కోసం భారత ఎన్నికల కమిషన్ ఎన్నిక షెడ్యువల్ విడుదల చేయు కారణంగా నేడు ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేస్తునట్టు సీపీ శంఖబ్రత బాగ్చి ప్రకటనలో పేర్కొన్నారు.. సదరు షెడ్యూల్ ప్రకారం ఎన్నికల ప్రవర్తన నియమావళి తేది: 30.07.2024 నుండి 06.09.2024 వరకు అమలులో ఉండునని పేర్కొన్నారు.. కావున ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ప్రతి సోమవారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించే "ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)" కార్యక్రమం నిర్వహించబడదని పేర్కొన్నారు

## చాపరాయిలో పర్యాటకులు సందడి



**దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 4, ప్రభాతవార్త**

ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం వద్ద మైదానా ప్రాంతం నుంచి పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతం వద్ద వాతావరణం అనుకూలమించడంతో పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆదివారం చాప రైలు సందడి నెలకొంది. కుటుంబ సమేతంగా వచ్చిన జలపాతం వద్ద సందడి చేశారు. వారం రోజులకు మూతబడిన పర్యాటక ప్రాంతం తుఫాను ప్రభావం తగు ముఖం పట్టడంతో ప్రవేశాలు ప్రారంభమైంది. ఏది ఏమైనా పర్యటకులు ఎంతో సందడి చేశారు.

## రావులమ్మ తల్లిని దర్శించుకున్న వైకాపా రాష్ట్ర నేత "వీసం"

**నక్కపల్లి, ఆగస్టు, 4, ప్రభాతవార్త**



మండలంలోని ఉద్దండ పురం నెల్లిపూడి రహదారి మార్గంలో లో ఉన్న రాలమ్మ తల్లిని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ,వైఎస్ఆర్సిపి రాష్ట్ర నేత వీసం రామకృష్ణ ఆదివారం దర్శించుకున్నారు. రాళ్లమ్మ తల్లి పండుగను భక్తిశ్రద్ధలతో భక్తులు జరుపుకున్నారు. రామకృష్ణ తో పాటు పొడగట్ల పాపారావు తదితరులు దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## నేడు జీవీఎంసీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు



**జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్**

**విశాఖపట్నం, ఆగస్టు, 4, ప్రభాతవార్త**

: ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలిలో విశాఖపట్నం స్థానిక సంస్థల నియోజకవర్గం ఉపఎన్నిక నిర్వహణ కోసం భారత ఎన్నికల కమిషన్ గత నెల 30న షెడ్యూల్ ను ప్రకటించినదని, సదరు షెడ్యూల్ ప్రకారం ఎన్నికల ప్రవర్తనా నియమావళి తేది: 30.7.2024 నుండి 6.9.2024 వరకు అమలులో ఉండునని కావున సదరు ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ప్రతి సోమవారం నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం నేడు అనగా 5-8-2024 వ తేదీ నుండి 6.9.2024 తేదీ వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోనూ, జోనల్ కార్యాలయాల నందు నిర్వహించబడదని ,కావున ఈ విషయమును ప్రజలు , అధికారులు గమనించవలసినదిగా జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## ఇళ్ల స్థలాలు మంజూరు వేయాలని ఎమ్మెల్యే గంటాకు వినతి

**ఆనందపురం, ఆగస్టు, 4, ప్రభాతవార్త**



గ్రామంలో అర్హులైన అందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ మండలంలోని వేములవలస గ్రామస్తులు ఆదివారం భీమిలి ఎంఎల్ఏ గంటా శ్రీనివాసరావును కలిసి వినతి పత్రం సమర్పించారు.A సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవలస పంచాయితీలో అర్హులైన సుమారు 200 మంది వరకు ఇళ్ల స్థలాలు కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో కొంత మందికే కాలనీ స్థలాలను అందించారని వివరించారు. గ్రామంలో సర్వే నిర్వహించి అర్హులను గుర్తించి ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుని కోరారు. టిడిపి పార్టీ ప్రెసిడెంట్ అట్టాడ బంగారు నాయుడు, కోరాడ దామోదర్ రావు, బోధ రాజు తదితరులు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుని కలిసిన వారిలో ఉన్నారు.

## ఘనంగా నూకాలమ్మ అమ్మవారి పండగ

**రెల్లి..పుల్లేటికుర్తి వారి ఆధ్వర్యంలో అమ్మవారికి మొక్కలు సమర్పణ**



**గొలుగొండ ఆగస్టు, 4, ప్రభాతవార్త**

శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈనెల రెండవ తేదీ నుండి ప్రారంమైన అమ్మవారి జాతర మహోత్సవం ఆదివారంతో ఘనంగా ముగిసింది. పండగ ఉత్సవం లా సాగింది. గొలుగొండ కాలనీలో వెలసి ఉన్న శ్రీ నూకాలమ్మ అమ్మవారికి రెల్లి కులస్తులు తోపాటు కుల్లేటికుర్తి వారి మూడు రోజులు పాటు జాతర జరిపించారు. ఆదివారం ఉదయం పుల్లేటికుర్తి వారి ఆధ్వర్యంలో మహిళలు మొక్కులతో భారీ సంబరంగా ఊరంతా ఊరేగుతూ గుడికి చేరుకున్నారు. అనంతరం సాయంత్రం రెల్లి వారి ఆధ్వర్యంలో అమ్మవారికి భారీ సంబరం ప్రారంభమై గ్రామంలో డప్పుల మోతతో ఊరేగింపుగా వెళ్లి మొక్కులు అందజేశారు. శక్తి వేషాలు సంబరంలో ఆకర్షణగా నిలిచాయి. కుటుంబాల సమేతంగా తరలివెల్లి అమ్మవారికి తమ మొక్కలను అందజేశారు. గ్రామ ప్రజల ఆధ్వర్యంలో రెండు కులస్తులు ఘనంగా నిర్వహించారు.

## వరద బాధితులకు విరాళాల సేకరణ



**నక్కపల్లి, ఆగస్టు, 4, ప్రభాతవార్త**

వాయునాడు వరదబాదితులకు నక్కపల్లిలో సిపిఎం విరాళాలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సేకరించారు.. లిఇటీవల కేరళా రాష్ట్రం వాయు నాడు లో సంభవించిన భారీ వరదలు కారణంగా కొండచరియలు విరిగి పడి, అనేక మంది మరణించారు, అనేక మంది గల్లంతు అయిన విషయం తెలిసినదే .!. సంభవించిన నష్టం నుండి వాయునాడు ప్రజలను ఆదుకునేందుకు నక్కపల్లిలో వసూళ్లు చేసిన 4,830 రూపాయలు విరాళాలు కేరళా ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపుతామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.సత్యనారాయణ, ఎం.రాజేష్,బి.రాము,వై.నవీన్,డి.కొండ, ఎం.అప్పలరాజు,జీ.రాము,ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2024 పోటీల్లో ఆంధ్ర రాష్ట్రం మొదటి స్థానం కైవసం




**గాజువాక, ఆగస్టు, 4, ప్రభాతవార్త**

గాజువాక బానోజీతోట అగ్నికుల క్షత్రియ కళ్యాణమండపంలో అమర పిన్ని యాన్షెంట్ సోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో అమర పిన్ని శ్రీనివాసరావు 3వ జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్బి2024 పోటీలు విజయవంతంగా జరిగాయి. కటా, కుమ్మేటే, టీమ్ కటా క్యాటగిరిలో బాల ,బాలికలకు వేరువేరుగా వివిధ వయస్సు విభాగాలలో జరిగిన ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒరిస్సా, కర్ణాటక ,వెస్ట్ బెంగాల్, చత్తీస్గఢ్, తదితర 9 రాష్ట్రాల నుంచి సుమారు 900 మంది కరాటే క్రీడాకారులు ఈ పోటీలలో తలపడ్డారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఆంధ్ర షోటో ఖాన్ ప్రథమ స్థానం దక్కించుకోగా తెలంగాణ నుంచి డ్రాగన్ ఫోటోకాన్ కరాటే దూ స్పోర్ట్స్ ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కిక్ బాక్సింగ్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు చేతులమీదుగా గెలుపొందిన రాష్ట్ర క్రీడాకారులకు ట్రోఫీలను అందజేసి అభినందించారు. మొదట గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, 65వ వార్డు మాజీ కార్పొరేటర్ నరసింహ పాత్రుడు ( కేబుల్ మూర్తి) గాజువాక కోర్టు ఏ పీ పి వాణి తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా స్వర్గీయ అమర పిన్ని శ్రీనివాసరావు, మార్షల్ ఆర్ట్స్ పితామహులు మల్ల సూర్యారావుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ మనుగడ ఉన్నంతవరకు స్వర్గీయ అమర పిన్ని శ్రీనివాస్ చిరస్మరణీయులని పలువురు వక్తలు కీర్తించారు. మార్షల్ ఆర్ట్స్ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తు చేశారు. అమర పిన్ని తనయులు నరేంద్ర (నాని), అమర పిన్ని మనోహర్ సాయి లు తండ్రి జ్ఞాపకార్థం చేపడుతున్న కార్యక్రమాలు కీర్తించదగ్గవి అన్నారు. అనంతరం ముఖ్య అతిధుల చేతుల మీదుగా విజేతలకు మెడల్స్ జ్ఞాపికలు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోటీల నిర్వాహకులు అమర పిన్ని నాని, అమర పిన్ని వెంకట్రావు , విశాఖ జనబేరి ఎడిటర్ సునీల్ , రైట్ ఛాయిస్ ఎడిటర్ గిరిబాబు, జర్నలిస్ట్ అండ్ టైక్వాండో కోచ్ బి ఆనంద్ రావు , కాయ్ రాష్ట్ర కార్యదర్శి ఆనందభాలు , మజ్జి సోమేష్ , పోలరావు,ప్రేమ్ , సలీం తదితరులు పాల్గొన్నారు.


## సర్పంచ్‌ల సంఘం అధ్యక్షునిగా కాండ్రేగుల

**అనకాపల్లి, ఆగస్టు, 4, ప్రభాతవార్త**



మునగపాక మండలం సర్పంచ్ సంఘం అధ్యక్షులుగా వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు ఎన్నిక అయ్యారు. ఆదివారం మునగపాకలో జరిగిన సమావేశంలో మండల సర్పంచ్ లు అంతా పాల్గొన్నారు. అధ్యక్షులు కాండ్రేగుల నూకరాజు, ఉపాధ్యక్షులుగా చదరం గణేష్ నాయుడు, ప్రధానకార్యదర్శి గా సుందరపుతాతాజీ, కార్యదర్శిగా అయినంపూడి భాస్కరరాజు, సహాయ కార్యదర్శిగా కొరుకొండ వెంకటి, కోశాధికారిగా దిమ్మల అప్పారావు, సహాయ కార్యదర్శిలు భీశెట్టి గంగ ప్పలనాయుడు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పాలిపిని రమణమ్మ, ఇందుల హేమలత ఎన్నికయ్యారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీతపై విస్తృత ప్రచారం



**ఆనందపురం, ఆగస్టు, 4, ప్రభాతవార్త**

ఆనందపురం మండలంలోని దుక్కవానిపాలెం గ్రామంలో ఆదివారం త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథము పై హిందూ ధర్మ ప్రచార కమిటీ ప్రచార కార్యక్రమం నిర్వహించింది. దేవుడే మనిషిగా అవతరించి జన్మిస్తే ఆయననే భగవంతుడు అంటారని అలాంటి వారే శ్రీకృష్ణుడని ఆయనను మాత్రమే దైవంగా గుర్తించాలి అని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక విజయరాంపురం కమిటీ అధ్యక్షుడు, కె.త్రినాథ రావు చెప్పారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రచారం నిర్వహించి గ్రంథాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సభ్యులు జి.కృష్ణ సురప్పడు, ఎస్.శ్రీనివాస్, డి.పైడన్న, కే.రాజు, కే.సంతోష్, లక్ష్మి, బి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ , సస్పెక్ట్ షీటర్స్ కదలికలపై దృష్టి పెట్టండి

**హార్బర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ శంఖబ్రత బాగ్చి**

విశాఖ క్రైమ్, ఆగస్టు, 4, ప్రభాతవార్త






రౌడీ , సస్పెక్ట్ షీటర్స్ కదలికలపై ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. ఆదివారం ఆయన హార్బర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ మొత్తం నిశితంగా పరిశీలించారు, స్టేషన్ ఆనుకొని ఉన్న ప్రాంతాలను వ్యర్థాలతో నింపకుండా, ఆయా ఖాళీ ప్రాంతాలను శుభ్రము చేయించి, మొక్కలు నాటాలని ఆదేశించారు, స్టేషన్ తో పాటుగా, మరుగుదొడ్లను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు, స్టేషన్ లో ఎల్లవేళలా తగు సిబ్బంది అందుబాటులో ఉండాలనీ ఆదేశించారు. పెండింగ్ కేసులు తక్షణం పరిష్కరించాలని తెలిపారు. అన్ని రిజిస్టర్లు ఎల్లవేళలా అప్డేట్ గా ఉండాలని ఆదేశించారు.సిబ్బందితో మాట్లాడుతూ వారికి సమస్యలు ఏమైనా ఉంటే తెలుపమని అడిగారు . సిబ్బంది తెలిపిన కొన్ని సమస్యలను తక్షణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకున్నారు, అలాగే సిబ్బందికి కుటుంబం , ఉద్యోగం పరమైన సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపరచమని తెలిపారు, అనంతరం స్టేషనుకు ఫిర్యాదులకు వచ్చే ఫిర్యాదుదారులతో స్పందిస్తున్న తీరు తెలుసుకొన్నారు. కేసులను పారదర్శకముగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కారించాలని తెలిపారు. క్రైమ్ పోలీస్ స్టేషన్ అవరణలోగల సీజ్ చేయబడిన , వినియోగం లో లేని వాహనాలను పాడవకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్టేషన్ లో పలు విభాగాలలో పనిచేస్తున్న అధికారులు , సిబ్బందితో వారి విధి విధానాలు నిర్వహిస్తున్న తీరు పరిశీలించి పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన ఆయన స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ ఉన్న పూర్ణా మార్కెట్ వంటి ప్రాంతాలపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. బ్లూ కోట్స్, ట్రాకోట్స్ పని తీరు పరిశీలించారు. ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమాలను నిత్యం చేపట్టాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించి, తగు ఆదేశాలు జారీచేశారు.ఫిషింగ్ హార్బర్, పోర్టు ప్రాంతములు గల స్టేషన్ పరిధిలో దొంగతనాలు, అసాంఘిక చర్యలూ జరగకుండా క్రైమ్ పోలీసులు పోలీసింగ్ చేయాలన్నారు. క్రైమ్ ప్రివెన్షన్, డిటెక్షన్, ప్రాసీక్యూషన్ కు ఎంతో ఉపయోగపడే సీసీటీవీ కెమెరాలు మరిన్ని వినియోగించు విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు, , గంజాయి రవాణాదారులను అరెస్టు చేయాలనీ, స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు, విధులలో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతాయనీ కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భముగా తెలియ జేశారు .

## అమ్మవారి పండుగలు భక్తులకు అన్న సమారాధన

నక్కపల్లి, ఆగస్టు, 4, ప్రభాతవార్త



మండలం లోని ఉద్దండపురం గ్రామంలో ఆషాధ అమావాస్య సందర్భంగా పిల్లేలమ్మ అమ్మవారి పండుగను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం అమ్మవారి ఆలయం వద్ద మండల జనసేన పార్టీ యూత్ అధ్యక్షులు పొడగట్ల వీరబాబు ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ అన్న సమారాధనకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర నేత వీసం రామకృష్ణ, జనసేన పార్టీ నక్కపల్లి మండల ఉపాధ్యక్షులు నల్లల రత్నాజి, తమ్మల శ్యామ్, పొడగట్ల రమణ, హరి ,తుమ్మల రమణ తదితరులు పాల్గొన్నారు.

## భారీ రికవరీ మేళా

**రూ.45,63,715 లు చోరీ సొత్తును స్వాధీనం - 72 కేసుల్లో 104 మంది నేరస్తులు అరెస్ట్**

**చాట్‌బాట్, సీఈఐఆర్ ల ద్వారా 252 సెల్ ఫోన్లను రికవరీ**

**విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చిలి**

విశాఖ క్రైమ్, ఆగస్టు, 4, ప్రభాతవార్త











నగరంలో గత జూలై నెలలో నమోదైన డెకాయిటీ ,దోపిడీ ,ఇళ్ల చోరీలు ,స్నాచింగ్స్ ,వాహనాల దొంగతనాలను ఛేదించడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి నేరస్తులను జల్లెడేసి పట్టుకున్నట్టు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు.. ఆదివారం పోలీస్ సమావేశ మందిరంలో భారీ రికవరీ మేళాను నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ మీడియాకు వివరాలను వెల్లడించారు. ఈ ఏడాది జూలైలో నగరంలో మొత్తం 97 ఆస్తి నేరాలు నమోదైనట్టు సీపీ తెలిపారు . ఈ నేరాల్లో సుమారు రూ.59,24,906ల విలువైన సొత్తు దొంగిలించబడిందని చెప్పారు. సాంకేతిక పద్ధతులను ఉపయోగించి కేసులను అన్ని కోణాల్లో దర్యాప్తు చేశామన్నారు. ఈ మేరకు 104 మంది నేరస్తులను అరెస్టు చేసి వారి నుండి రూ.45,63,715ల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఛేదించిన 72 కేసుల్లో 54 కేసులు జూలైలో నమోదు కాగా, మిగిలిన 18 కేసులు పాతవిగా పేర్కొన్నారు. వీటిలో 2 డెకాయిటీ కేసులు,1 దోపిడీ కేసు, 1 పగటిపూట ఇల్లు బద్దలు కొట్టడం, 21 రాత్రి హౌస్‌లు పగులగొట్టడం, 6 స్నాచింగ్‌లు, 12 ద్విచక్ర వాహనాల దొంగతనం, 2 ఆటో దొంగతనం , 27 సాధారణ దొంగతనాలనుగా తెలిపారు. ప్రత్యేక బృందాల కృషి కారణంగా నేరస్తులను అరెస్టు చేయగలిగామని చెప్పారు. అలాగే నగరంలో దొంగతనాల నివారణకు అనేక చర్యలను చేపడుతున్నట్టు తెలిపారు. నివారణ చర్యల్లో భాగంగా, గత నెలలో నగరంలో వివిధ ప్రదేశాలలో 355 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే క్రైమ్ పోలీసులు 168 అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారన్నారు. నేరాలు జరిగే ప్రాంతాల్లో రాత్రి సమయంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో క్రైమ్ బృందాలతో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించామని తెలిపారు. అలాగే చాట్‌బాట్, సీఈఐఆర్ ల ద్వారా దొంగిలించబడిన కోల్పోయిన మొబైల్స్ ను రికవరీ చేసినట్టు చెప్పారు. ఈ నెలలో రూ.37. 80 లక్షలు విలువజేసే 252 సెల్ ఫోన్లను రికవరీ చేశామన్నారు. ఇప్పటి వరకు రికవరీ రూ.4.49 కోట్లు విలువజేసే 2999 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్టు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి

**- ప్రమాదకర స్థితిలో ఉన్న యాచకుడిని కాపాడి వైద్యం అందజేసిన వైనం**






విశాఖ క్రైమ్, ఆగస్టు, 4, ప్రభాతవార్త

ప్రమాదకర స్థితిలో ఉన్న యాచకుడిని కాపాడి విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి మానవత్వం చాటుకున్నారు. ఆదివారం మిషనరీస్ పరిధిలో సీపీ పోలిసింగ్ ను తనిఖీ చేస్తూ రైల్వే స్టేషన్ సమీపంలో ఒక యాచకుడు ప్రమాదకర స్థితిలో రోడ్డు డివైడర్ పై పడి ఉండడాన్ని గుర్తించారు. దీంతో తన వాహనం ఆపి సదరు యాచకుడిని ఎస్కార్ట్ వాహనంలో కే.జీ.హెచ్ ఆసుపత్రికి తీసుకువెళ్లి, వైద్యులతో మాట్లాడి అవసరమైన చికిత్స అందజేశారు. దీంతో స్థానికులతోపాటు సంఘటనలో ఉన్న ప్రజలు సీపీ మానవత్వానికి కృతజ్ఞతలు తెలిపారు

## పాత్రికేయుడుకి ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు

## డాక్టర్ జమాల్ ఖాన్ ఆర్థిక సాయం...

ఎటపాక, ఆగస్టు, 4, ప్రభాతవార్త



మండల పరిధిలోని గుండాల గ్రామానికి చెందిన పాత్రికేయులు సూర్య రిపోర్టర్ ఏసుపాక రాంబాబు తండ్రి ఏసుపాక సత్యం గురువారం స్వర్గస్తులైనారు. సూర్య రిపోర్టర్ ఏసుపాక రాంబాబు మిత్రుడు రాచూరి చంద్ర శేఖర్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకొని ,ఆయన స్థితి గతులు తెలుసుకొని ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ జమాల్ ఖాన్ ఆదివారం ఆయనను పరామర్శించి ఆర్థిక సాయం చేయడం జరిగింది.నిరుపేద కుటుంబానికి చెందిన ఏసుపాక రాంబాబు కుటుంబానికి అండగా ఉంటానని ఆయనకు భరోసా ఇవ్వడం జరిగింది. ఆయన కు సూర్య రిపోర్టర్ ఏసుపాక రాంబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గంభీరం రిజర్వాయర్ లో పడి గీతం విద్యార్థి మృతి

**స్నేహితులు దినోత్సవం రోజు విషాదం**

ఆనందపురం, ఆగస్టు, 4, ప్రభాతవార్త





స్నేహితులు దినోత్సవం రోజున అనందంగా గడుపుదామని వెళ్లిన ఇంజినీరింగ్ విద్యార్థులలో ఒకరు మృత్యువాత పడడంతో విషాద ఛాయలు అలముకున్నాయి. ఆనందపురం సీఐ టీవీ తిరుపతిరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖలోని గీతం ఇంజినీరింగ్ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న శ్రీకాకుళం జిల్లా పలాసకు చెందిన డోకి నిరంజన్ (20), విశాఖకు చెందిన జి.యశ్వంత్, బి. అశీష్, హైదారాబాద్ కు చెందిన రోహన్, తాడేపల్లిగూడేనికి చెందిన లలిత్ లు ఆనందపురం మండలం లోని గంభీరం రిజర్వాయర్ వద్దకు చేరుకున్నారు. అక్కడ అనందగా గడిపిన వారు తిరుగు ప్రయాణ మవుతూ రిజర్వాయర్ ఒడ్డున ఉండి సెల్ఫీ తీసుకుంటున్నారు. ఈ లోగా నిరంజన్ కాలుజారి రిజర్వాయర్ లో పడిపోయాడు. అది గమనించిన యశ్వంత్, ఆశీష్ లు నిరంజన్ ను రక్షించడానికని రిజర్వాయర్ లోకి దూకారు. ముగ్గురుకు ఈత రాక పోవడంతో మునిగి పోయారు. అది గమనించిన అక్కడ ఉన్న జాలర్లు వెళ్లి గాలించి యశ్వంత్, ఆశీష్‌లను ఒడ్డుకు చేర్చారు. నిరంజన్ అడుగుకు వెళ్లి పోవడంతో దొరక లేదు. దీంతో జాలర్లు ఆనందపురం పోలీసులకు సమాచారం అందించారు. సిఐ టీవీ తిరుపతిరావు, ఎస్ఐ జి. సంతోష్ వారి సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ జరిపారు. మునిగి పోయిన నిరంజన్ ను వెలికి తీయగా అప్పటికే మృతి చెందాడు. ప్రమాదం నుంచి బయట పడిన ఇద్దరిని చికిత్స కోసం తగరపువలస ఆస్పత్రికి తరలించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ఆస్పత్రికి తరలించి సిఐ తిరుపతిరావు ఆధ్వర్యంలో ఎస్సై సంతోష్ కేసుని దర్యాప్తు చేస్తున్నారు.

## స్నేహమేరా జీవితం

**-దినోత్సవం సందర్బంగా సందడి చేసిన పూర్వ విద్యార్థులు**

విశాఖపట్నం, ఆగస్టు, 4, ప్రభాతవార్త





ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగిన వారంతా.. చదువులమ్మ ఒడిలో స్నేహబంధంతో ఒక్కటయ్యారు. కష్టమొచ్చినా.. కన్నీరొచ్చినా ఒకరికొకరు ఓదార్చుకుంటూ రక్త సంబంధాన్ని మించిన అనుబంధంతో ప్రాణమిత్రులుగా మారారు. తమ లక్ష్యాలను చేరటమే కాదు..ఆపదలో ఉన్న స్నేహితులను ఆదుకోవడానికి ఒక అసోసియేషన్ ను ప్రారంభించి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు . మధురవాడ చంద్రంపాలెం జడ్పి హైస్కూల్ 1996 బ్యాచ్ పూర్వ విద్యార్థులందరూ కలిసి డైనమిక్ హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ గా ఏర్పడి సేవా కార్యక్రమాలతో పాటుగా ఆపదలో ఉన్న స్నేహితులకు అండగా నిలుస్తున్నారు.. ఈ మేరకు ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పురష్కరించుకొని మిథిలాపురి ఉడా కోలనీ రోడ్ లో ఓ రెస్టారెంట్ లో సందడి చేసారు.. మిత్రులందరూ ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు.. . అనంతరం కేక్ కట్ చేసి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేసుకొన్నారు. ఆ జ్ఞాపకాలు గుర్తుండిపోయేలా ఫోటోలలను దిగారు .

## ఘోషా ఆసుపత్రిలో జనప్రియ వేణు ఉచిత భోజనాల పంపిణి

జగదాంబ,ఆగస్టు 4,ప్రభాతవార్త



జనప్రియ అధినేత వేణుగోపాల్ సహకారంతో, వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రి (ఘోషా ఆసుపత్రి)లో దూరప్రాంతాల నుండి వస్తున్న పేషెంట్ల సహాయకులకు ఉచితంగా భోనాలను పంపిణి చేస్తున్నారు. ఈ సందర్భంగా జనప్రియ వేణు మాట్లాడుతూ దూరప్రాంతాల నుండి వస్తున్న పేషెంట్ల సహాయకుల ఇబ్బందులను గమనించి ఈ కార్యక్రమంలో మేము కూడా భాగస్వామి అయి నెలలో 7 రోజులపాటు ప్రతినెల ఉచితంగా భోజనాలు పంపిణీ చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జనప్రియ వేణుగోపాల్ వారి మిత్రమండలి సభ్యులు వివేకానంద సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సంస్థ సభ్యులు భోజనం ప్యాకెట్లు అందచేసారు.

## ధర్మానగర్ కంచరపాలెం ప్రాంతంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు

విశాఖపట్నం, ఆగస్టు, 4, ప్రభాతవార్త




శ్రీదుర్గా మహిళా చైతన్య సంక్షేమ సేవ సంఘం వారు ఆధ్వర్యంలో ధర్మానగర్ కంచరపాలెం ప్రాంతంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క మెడికల్ క్యాంపు ఎస్ఆర్ హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమానికి ధర్మానగర్ ప్రజలు వినియోగించుకున్నారు ఉచిత బ్లడ్ పరీక్షలు మరియు మెడిసిన్స్ ఇవ్వడం జరిగినది ఈ యొక్క కార్యక్రమానికి సుమారు 200 నుంచి 300 మంది సేవలు వినియోగించుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సార్ హాస్పిటల్ అధినేత ఈ సత్యానంద కుమార్ గారు, హాస్పిటల్ మేనేజర్ మధుబాబు గారు, డాక్టర్ కె.వి కృష్ణారావు గారు, డాక్టర్ బాల శంకర్ గారు, మరియు హాస్పిటల్స్ సిబ్బంది. శ్రీ దుర్గా మహిళా చైతన్య సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపన అధ్యక్షులు పి.ఆదినారాయణ గారు మహిళా సంఘ అధ్యక్షురాలు బి. లత గారు ఉప అధ్యక్షురాలు పి. నాగలక్ష్మి గారు ఏ రాజేశ్వరి గారు. గౌరవ అధ్యక్షులు ఎన్ తిరుమలేష్ గారు.ముఖ్య సలహాదారి ఖాన్ గారు.మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## బాలుడి ప్రాణం తీసిన స్నేహితుల దినోత్సవం

**- సముద్రంలో ఈతకెళ్లి మృత్యువాత**

విశాఖ క్రైమ్, ఆగస్టు, 4, ప్రభాతవార్త



స్నేహితుల దినోత్సవం రోజున విస?లో తీవ్ర విషాదం చోటుచేసుకొంది .. నలుగురు స్నేహితులు సరదాగా బీచ్ లో స్నానానికి దిగగా అలల్లో చిక్కుకొన్నా నలుగురిలో ఒకరు మృత్యువాత చెందాడు .. వివరాలూయి వెళ్తే స్నేహితుల దినోత్సవాన్నీ సరదాగా గడిపేందుకు మాధవధార నుండి నలుగురు స్నేహితులు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు బీచ్ వచ్చారు .. ఈ క్రమంలో బీచ్ రోడ్ లో గల అంబికా సే గ్రీన్ హెూటల్ కు ఎదురుగా ఉన్న బీచ్ లో నలుగురు స్నేహితులుస్నానానికి దిగారు ... ఈ క్రమంలో సాయంత్రం 5. 30 సమయంలో స్నానం చేస్తున్న నలుగురిలో ఒకడైన బొంతల ప్రవీణ్ కుమార్ (10) అలల ఉధృతికి, ఎగసిపడుతున్న కెరటాల్లో చిక్కుకున్నాడు .. అక్కడే ఉన్న గజ ఈతగాళ్లు గమనించి కోన ఊపిరితో ఉన్న ప్రవీణ్ కుమార్ ను ఒడ్డుకు చేర్చి కేజీహెచ్ కు తరలించారు. ఈ మేరకు చికిత్స పొందుతూ బాలుడు ప్రవీణ్ కుమార్ మృతి చెందాడు ..మృతుడు మాధవధార ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు .. మూడవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. కేసు నమోదు చెసి దర్యాప్తు చేస్తున్నారు. స్నేహితుల దినోత్సవం రోజున విశాఖ బీచ్ లో జరిగిన ఈ ఘటన తో విషాద ఛాయలు అలుముకున్నాయి ..


## ఈ నెల 7న కాపు ముఖ్య నేతల సమావేశం

**- ఉమ్మడి విశాఖ జిల్లా ముఖ్య కాపు నాయకులకు ఆత్మీయ కలయిక**

**- రాజకీయ ప్రాధాన్యం కోసం ,కాపులను ఏక తాటిపైకి తెస్తాం.**

**- కాపు ముఖ్య నేత లందరూ పాల్గొనాలని కాపు సేన రాష్ట్ర అధ్యక్షులు బి.ఎన్.మూర్తి పిలుపు**

విశాఖపట్నం, ఆగస్టు, 4, ప్రభాతవార్త



(విశాఖపట్నం – ప్రభాత వార్త): ఈ నెల 7వ తేదీన పెద్ద ఎత్తున ఉమ్మడి విశాఖ జిల్లా కాపు నాయకులకు ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కాపు సేన రాష్ట్ర అధ్యక్షులు బి.ఎన్ మూర్తి ఒక ప్రకటనలో వెల్లడించారు. రాజకీయ ప్రాధాన్యం కోసం కాపులను ఏక తాటిపైకి తీసుకురావడానికి పార్టీలకు చెందిన కాపు జాతికి చెందిన ముఖ్య నాయకులతో విశాఖలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. జనాభా పరంగా కాపులు అధిక సంఖ్యలో ఉన్నా, దామాషా పద్ధతిలో న్యాయం జరగడం లేదన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో గల కాపు నాయకులు, కాపు ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు అందరూ కలిసి ఒకే వేదికపై ఆత్మీయ కలయిక నిర్వహిస్తున్నామని, అలాగే ఈ కార్యక్రమంలో ఆత్మీయ సత్కార కార్యక్రమం కూడా నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్రలో గల కాపు ముఖ్య నాయకులు, కాపు ప్రజాప్రతినిధులు, అన్ని కాపు సంఘ నాయకులు పార్టీలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని బి.ఎన్ మూర్తి కోరారు. కాపుల ఐక్యతను చాటుకునేందుకు ఇదొక మంచి వేదికని తెలిపారు. కాపుల సామాజిక వర్గ ప్రజలు అభివృద్ధి అనే అంశంపై కాపు ప్రజా ప్రతినిధులు, మాజీలు, వివిధ హెూదాల్లో ఉన్న కాపు నాయకుల అభిప్రాయాలు తీసుకుని భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని కాపుసేన రాష్ట్ర అధ్యక్షులు బి. ఎన్ మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు.

## విశాఖ విమానాశ్రయం నుంచి అనకాపల్లి వరకు 6 లైన్ల రోడ్

అనకాపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త

విశాఖ విమానాశ్రయం నుంచి అనకాపల్లి వరకు 6 లైన్ల రహదారి, 9 ఫ్లైఓవర్‌లు నిర్మించడానికి నివేదిక తయారు అయ్యిందని అనకాపల్లి ఎంపి సిఎం రమేష్ తెలిపారు. ఎంపి క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ-విజయవాడ హైవేలో అనకాపల్లి నుంచి రాజమండ్రి వరకు ఆరు లైన్ల రహదారి కూడా మంజూరైనట్టు తెలిపారు. అలాగే తుని నుండి నర్సీపట్నం చోడవరం మాడుగుల మీదుగా కొత్తవలస వరకు రహదారి కొరకు కేంద్రమంత్రి నితిన్ గడ్కారా సర్వేకోసం ఆదేశించినట్టు చెప్పారు.చోడవరం, మాడుగుల ప్రాంతాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అనువైన స్థలాలను అధికారులు పరిశీలిస్తున్నట్టు చెప్పారు. అనకాపల్లి రైల్వేస్టేషన్లు మోడ్రన్ రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి చేస్తున్నట్టు పలు అంశాలు మరియు అభివృద్ధిపై పార్లమెంట్లో చర్చించినట్టు చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, ప్రధాని చొరవతో ఎన్నికల ముందు చెప్పినట్టుగా సాధ్యమయ్యిందని ఆలస్యమైన న్యాయమే గెలుస్తుందని దీని కోసం పోరాటం చకేసిన ఎమ్మార్పీఎస్‌కు, గతంలోచంద్రబాబు ప్రయత్నం. ప్రధాని మాట.సుప్రీంకోర్టు తీర్పు ఇవన్నీ జరగడం మంచి పరిణామం అన్నారు. అనకాపల్లి నుండి రాజమండ్రి వరకు ఆరు లైన్ల రహదారి మంజూరు అయ్యిందని ఈ నెలాఖరులోనే టెండర్లకు ఆహ్వానం పలుకుతామన్నారు. ఆర్లైన్ల రహదారిలో ఎక్కడ డైవర్షన్స్ లేకుండా సెకండ్ ఆలస్యం కాకుండా పట్టణాలు దగ్గర సర్వీస్ రోడ్డులతో అత్యాధునికంగా ఏర్పాటు చేస్తామని చెప్పారరు. అలాగే తుని నుండి నర్సీపట్నం, చోడవరం మాడుగుల మీదుగా కొత్తవలస మరకు నేషనల్ హైవేకు సమాంతరంగా మరో కొత్తరోడ్డుప్రతిపిదనకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ఆదేశించారని చెప్పారు. ఈ రహదారి ఏర్పాటు అయితే పారిశ్రామికంగా అనకాపల్లి జిల్లా ఎంతో అభివృద్ధిచెందుతుందన, ఈ ఆర్థిక సంవత్సరంలో అవ్వకపోయినా వ్చే ఆర్థిక సంవత్సరం లోపు నిధులు మంజూరు చేయించేలాగా కీషిచేస్తామని మంత్రి హామ ఇచ్చిరని తెలిపారు.న ఇప్పటికే కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో రోడ్లు విస్తరణ కొత్త గ్రీన్ ఫుల్ రోడ్లు కనెక్టివిటీ రోడ్లు మీద పూర్తిగా దృష్టి సారించిందని అన్నారు. పార్లమెంట్లో రైల్వే మినిస్టర్‌ని స్వయంగా కలవడం జరిగిందన్నారు. అనకాపల్లి, ఎలమంచిలి, తుని రైల్వేస్టేషన్‌లో హాల్ట్ గురించి వారిని కోరడం జరిగిందన్నారు. ముఖ్యంగా పాయకరా వుపేట నియోజకవర్గంలో పండే తమలపాకులు వివిధ రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయని వారి అవసరాల నిమిత్తం కొన్ని దూరప్రాంతం వెళ్ళే రైలు స్థానికంగా ఆగేలా స్టాపులు కేంద్రమంత్రిని కోరగా సానుకూలంగా స్పందించారన్నారు. ముఖ్యంగా అనకాపల్లి రైల్వేస్టేషన్ గురించి పార్లమెంట్‌లోనే అడగడం జరిగిందని దానికి బదులుగా మంత్రి సమాధానం చెబుతు అనకాపల్లి రైల్వేస్టేష్‌ని మెడారన్ రైల్వేస్టేషన్ల మారుస్తామని, కేంద్ర మంత్రి నన్ను స్వయంగా పిలిచి జిల్లా పరిధిలో ఉన్నటువంటి రైల్వేస్టేషన్లో సదుపాయాల నిమితం వివరాలు కోరగా నేను సొంతంగా ఒక న్సల్టెన్సీ వారిని నియమించి ప్రణాళికలు సిద్దంచేసే పూర్తి నివేదిక సిద్దంచేసి అందచేయాలని వారికి తెలియచేసామన్నారు. గత పర్యటనలో అనకాపల్లిజిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి చోడవరం, మాడుగుల నియోజకవర్గంలో సెజ్‌లు ఏర్పాటు కోసం దాదాపు 5000 ఎకరాల వరకుప్రభుత్వ భూములు ఉండేలా చూడాలని దానికి అనుగుణంఆ స్థలాలు పరిశీలన జరుగుతుందని తెలిపారు. సెజ్ ఏర్పాటు జరిగితే విశాఖ చైన్నై కారిడార్‌తో సమాంతరంగా ప్రాంతం అంతా అభివృద్ధి చెందుతుందన్నారు. మరికొన్ని రోజుల్లో అనకాపల్లి వరకు పోలవరం నీళ్ళు తీసుకువచ్చేలా ప్రణాళికలు రూపొందించాలి అనే టెండర్లు పిలుపునకు సిద్ధం చేయాలని ఆదేశించా మని చెప్పారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కొరకు కేంద్రం నుండి గాని లేక వివిధ శాఖల ద్వారా నిధులు సమీకరించి వచ్చే రెండు మూడు ఏళ్ళలోపూర్తిచేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తచెప్పా రు. ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు చేశానని, వారు ఇక్కడ పెట్టు డులు పెట్టేందుకు సుముఖంగా ఉన్నారని ముఖంగా హైడ్రోజన్‌గ్రీన్ అమోనియా పర్శిమలు తీసుకువచ్చే లా చర్చలు జరుపుతున్నామని పరిశ్రమలకు అనుకూలమైన ప్రాంతం. దానికి తోడుగా ఎక్కువ మంది ఉపాధి పొందవచ్చు అని అన్నారు. చైనా దేశంలో ఒక ప్రాంతమంతా ఫర్నిచర్ హబ్‌గా ఎలా అయితే ఉందో అధేవిధంగా అనకాపల్లి ప్రాంతంఒ ఫర్ న్చర్ జోన్ క్లస్టర్ ఏర్పాటు చేస్తే అనేకమంది యువతకు ఉద్యోగావకాశం కల్పించే అవకాశం ఉంటుందన్నారు. గత కొన్ని రోజులుగా వర్షాలు కారణంగా ఇజల్లాలో పలు రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయని తక్షణమే రోడ్లు బాగుకోసం డిజాస్టర్ మేనేజ్మెంట్ ద్వారా నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. రోడ్లు అభివృద్ధి కోసం గత ప్రభుత్వం న్యూ డెవలప్మెట్ ద్వారా 4 వేల కోట్లకు గాను వారు మొదటి విడతగా ప్రభుత్వానికి 400 కోట్ల రూపాయలు ఇస్తే కాంట్రా క్టర్లకు చెల్లించకుండా నిధులన్నీ దారి మళ్ళించారన్నారు. గత నాలుగేళ్ళు పనులు చేయకుండా ఉండటం వల్ల మరింత అద్వాన్నంగా రోడ్లన్నీ తయారయ్యాయని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చంద్రబాబు న్యూ డెలప్మెంట్ వారితో రెన్యువల్ గురించి కోరగా సాధ్యాసాధ్యాలను పరిశీలించి అధికారులతో చర్చించి తెలియచేస్తామని అని న్యూడెవలప్మెంట్ వారు తెలిపార న్నారు. ఢిల్లీలో స్వయంగా న్యూ డెలప్‌మెంట్ వారితో నేను చర్చించానని వారు సానుకూలంగా స్పందించార న్నారు. ప్రస్తుత రోడ్డు మరమ్మతులు నిమిత్తం, వర్షాలు కారణంగా వివిధ రోడ్లు అధ్వాన్నంగా తయారైన నేపథ్యంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ ద్వారా నిధులు కేటాయించాలని కలెక్టకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. ప్లామెంట్లో జరిగిన రెండు సమావేవాలు మన అనకాపల్లి జిల్లాకు ఎంతగానో తోడ్పడ్డాయని తెలియచేసారు.

### స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గురించి మాట్లాడుతూ...

కూటమి తరుపున తెలుగుదేశం నుండి అభ్యర్థి బరిలో ఉంటారని, ఇప్పటికే కూటమి నాయకులతో చర్చలు జరిపామని, రేపటిలోగా ముఖ్యమంత్రి చంద్రబాబు అభ్యర్థిపేరు ప్రకటిస్తారని తెలియచేసారు.

## హష్పటలో మౌలికవతులు కల్పింనకు నిధులు..

**నూకాలమ్మ..మరిడమ్మను దర్శించుకున్న స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**





గొలుగొండ అగస్టు 4, ప్రభాతవార్త

అంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అదివారం మండలానికి విచ్చేసారు. ముందుగా గొలుగొండలో నిర్వహిస్తున్న నూకాలమ్మ అమ్మవారి సండగలో పాల్గొని అమ్మవానికి దర్శించుకోని మెక్కులు సమర్పించారు. అనతరం మాజీ జెడ్పిటీసి చిటికెల తాకరవేణుగొపాల్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన టిడిపి విజయెత్సవం సందర్భంగా ఎఎల్‌పురంలో మరిడమ్మకు మొక్కులు కార్యక్రమంలో స్పీకర్ పాల్గొని అమ్మవానికి దర్శించుకున్నారు. లైఫ్ ఫైర్,మెడికవర్,వెట్రో కంటి అసుపత్రి వారు ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాపులో డ్డాక్టర్లుతో మాట్లాడి రోగులను పరామర్శించారు. అనతరం స్థానికిక ప్రాధమిక అరోగ్యకేంద్రం లో మెడికల్ క్యాంపులో గుండెకు సంబదించి వ్యాధులను పరిక్షీస్తున్న వార్డును సందర్శించారు. అసుపత్రిలో పలు సమస్యలను డ్యాక్టర్ గాయిత్రి స్పీకర్ దృష్టిటికి తీసుకోచ్చారు. ప్రాహరీ నిర్మాణం,మరామత్తులు చేయించాని స్పీకర్‌కు తెలిపారు. ప్రసుత్తం ఐదు పడకల అసుపత్రిగా ఉందని,ఏజెన్సీ మైదాన ప్రాంతాకలు అనుసందాన లంగా ఉన్న అసుపత్రిలో మరిన్ని మెడ్‌లు పెంచితే రోగులకు సౌకర్యగంగా ఉంటుదని మాజీ జెడ్పిటీసి తెలిపా రు. అలాగే స్థానికనాయుకులు, ప్రజలతో మమేకమై ప్రతీఒక్కరిని పలకరించారు. అసుపత్రికి తగిన వసతులు కల్పింస్తామని అన్నారు. ఉపాధి కూలీ డబ్బులు రాలేదని స్పీకర్ వద్ద కూలీలు మెరపెట్టుకు న్నారు. అక్కడే ఏర్పాటు చేసిన భారీ అన్న సంత్పనలో ప్రజలు పాల్గోన్నారు. గొలుగొండలో నూకాలమ్మ అమ్మవారి అలయం నిర్మాణంకు నిదులు ఇవ్వాని మాజీ సర్పంచ్ పారేపల్లి నాగేశ్వరావు, టిట్టబాబు,గ్రామ పార్టీ అద్యక్షడు కేల్లేటికుర్తి రమేష్,రెల్లి,పాయిబ్రాహ్మణ కులస్తులు స్పీకర్‌ను కోరారు. సీనియర్ నాయుకులు చిటికెల సాంభమూర్తి నిపిలి చిచ తగిన ఇస్టిమేట్ మేసి తీసుకురావలని అన్నారు. స్థానికి నాయుకులు గ్రామ పార్టీ అధ్యక్షు డు బోడ్డు జెమీ లు,ఉపాధ్యక్షుడు చిటికెల చిట్టిబాబు,లగుడు రమేష్,సన్నిబాబు,రాయపురెడ్డి రాము,గండేపల్లి రాము,మండల యూత్ ఉపాధ్యక్షుడు గెద్దం అనంద్,టిడిపి,జనసేన,బిజేసి నాయుకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## కూనవరం మండలంలో..

**కొండరెడ్ల గ్రామాల్లో నిర్వహించిన వైద్య శిబిరాలు విజయవంతం**

కూనవరం, ఆగష్టు 4, (ప్రభాతవార్త) :



అల్లూరి జిల్లా కూనవరం మండలంలోని కొండరెడ్ల గ్రామాల్లో ఆదివారం వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించిన వైద్య శిబిరాలు విజయవంతమయ్యాయి. మండలంలోని కారుమాను కొండ, పాతకారు మానుకొండ, గబ్బిలాల గొంది, చింతగండి తదితర గ్రామాల్లో గుట్టపై నివసిస్తున్న కొండరెడ్లకు ప్రతీ ఒక్కరికి వైద్య పరీక్షలను నిర్వహించారు. రక్త నమూనాలు సేకరించి వ్యాధులన్నింటికి మందులను అందజేశారు. ఈ గ్రామాల్లో నిర్వహించిన వైద్య శిబిరాల్లో 135 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగింది. డిప్యూటీ డిఎంహెచ్ఓ మరియు డిఎంఓ ఆదేశాలతో కొండలపై వైద్య శిబిరాలను నిర్వహించినట్లు వైద్యాధికారులు తెలిపారు. కూటూరు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస మూర్తి, ఎఎంఓ శ్రీనివాసరాజు, సూపర్‌వైజర్లు, హెచ్ఎడబ్ల్యూలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కూనవరం, రేఖపల్లి గ్రామాల్లో పరివర్తన ర్యాలీ

కూనవరం, ఆగష్టు 4, (ప్రభాతవార్త) :




అల్లూరి జిల్లా కూనవరం, విఆర్‌పురం మండలం రేఖపల్లి గ్రామంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పరివర్తన ర్యాలీ నిర్వహించారు. యువత గంజాయి, డ్రగ్స్ వంటి మారక ద్రవ్యాల బారిన పడకుండా ఉండాలని, యువతను చైతన్య పరిచి వారిలో అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎస్సై శ్రీనివాస్‌తో పాటు పోలీస్ సిబ్బంది, ఆయా గ్రామాలలోని యువకులు పాల్గొన్నారు.

## డ్రాపరీస్ ఫ్యాషన్ అండ్ ఆర్ట్ స్టూడియో వార్షికోత్సవ వేడుకలు

అల్లిపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త

ముగువలతో పాటు నేటి యువ మహిళల అబిరుచికి తగ్గట్టుగా అధునాతన డిజైన్లతో ఫ్యాషన్ రంగంలో తనకుంటూ ఓ ప్రత్యేకతను ఏర్పరచుకున్న డ్రాపరీస్ ఫ్యాషన్ అండ్ ఆర్ట్ స్టూడియో రెడీమేడ్ వస్త్రాలను అందుబాటులో ఉంచిందని ఎన్ఐఎఫ్‌టి మాస్టర్ అండ్ డిజైనర్ శాలిని నిరంజన్ తెలిపారు. బీచ్‌రోడ్డు పాండురంగాపురంలోగల స్టూడియో మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రాపరీస్ ఫ్యాషన్ అండ్ ఆర్ట్ స్టూడియో ఎక్స్క్లూజివ్ డిజైనర్ వేర్ అన్నారు. ప్రస్తుత ఫ్యాషన్ రంగంలో సరికొత్త డిజైన్లకు ఆకర్షితులవుతున్న మహిళల అబిరుచిచి తగ్గట్టుగా ఇంటర్నేషనల్ డిజైనర్ వేర్స్ తయారు చేయడం తమ ప్రత్యేకతగా చెప్పారు. సామాన్యుల నుంచి అందరికీ అందుబాటులో ధరల్లో 500రూపాయలు మొదలు 5వేల రూపాయల వరకు లెహంగా చుడీదార్స్ డిజైన్ బ్లౌజెస్ డిజైన్ చీరలు వంటి అనేక ఫ్యాషన్ డిజైనర్ వస్త్రాలు తమ వద్ద లభిస్తాయన్నారు. చిన్నవారి నుంచి పెద్దవారి వరకు మహిళలంతా తమ స్టూడియో సందర్శించి సహకరించాలని కోరారు.

## ఘనంగా విజయరామరాజు పుట్టిన రోజు వేడుకలు



కురుపాం, ఆగస్టు 4 ప్రభాతవార్త :

మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామ రాజు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఆదివారం చిన్న మేరంగి కోటలో పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్నారు. కురుపాం, పార్వతీపురం, బొబ్బిలి నియోజకవర్గం నాయకులు ప్రజల మధ్యలో కేక్‌కట్ చేశారు. మొదటగా కురుపాం ఎమ్మెల్యేతో ఇక జగదీశ్వరి కేక్‌కట్ చేసి విజయరామరాజుకు తినిపించారు. ఈ కార్యక్రమానికి బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన, పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్‌చంద్ర, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, మాజీ కురుపాం మార్కెట్ కమిటీ ఛైర్మన్‌లు డొంకాడ రామకృష్ణ, కోలా రంజిత్‌కుమార్, కురుపాం నియోజకవర్గ ఐదు మండలాల పార్టీ కన్వీనర్‌లు కలిశెట్టి కొండయ్య, పాడి సుధారర్, పల్లా రాంబాబు, మధుసూధనరావు, శేఖర్ పాత్రుడు, నాయకులు లంక గోపాలం, వెంకటనాయుడు, చందన రామకృష్ణ, కర్రి శ్రీనివాసరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## షటిల్ బ్యాడ్మంటన్ విన్నర్స్ గురునాయుడు టీం



గజపతినగరం, ఆగస్టు 4 ప్రభాతవార్త :

స్థానిక బొండపల్లి పోలీస్టేషన్ ప్రాంగణంలో ఆదివారం జరిగిన షటిల్ బాడ్మంటన్ నియోజకవర్గ స్థాయి పోటీల్లో దత్తిరాజేరు మండల గడసాంకు చెందిన గద్ద గురు నాయుడు జట్టు విన్నర్స్ నిలిచింది. యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలను జిల్లా ప్రధాన కార్య దర్శి జి.ఎ.వి.ఆర్కే ఈశ్వరరావు ప్రారంభించారు. ఈశ్వరరావు మాట్లాడుతూ యుటిఎఫ్ స్వర్ణోత్స వాల సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో వివిధ పోటీలు నిర్వహిస్తున్నామని, గెలిపొందినవారిని జిల్లారాష్ట్రస్థాయి పోటీలకు తెలిపారు.

ఈ పోటీలలో మొత్తం 36 మంది ఉపాధ్యాయులు 18 జట్లుగా పాల్గొన్నారు. విన్నర్స్‌గా గురునాయుడు (గడసాం) టీం, రన్నర్‌గా శ్రీహరి టీం (చౌదంతివలస), తృతీయ స్థానంలో జి.వెంకటరమణ (తాడెందొరవలస) టీమ్ విజేతలుగా నిలిచారు. విజేతలను యుటిఎఫ్ మండలశాఖ అభినందనలు తెలియజేస్తూ దత్తిరాజేరు మండల మహాసభ నందు బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందని తెలియజేశారు. ఈ పోటీలకు రిఫరీగా జిల్లా పరషత్ ఉన్నత పాఠశాల మెంటాడ పిడి శ్రీనివాసరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి చింత బాస్కరరావు, రాష్ట్ర కౌన్సిలర్ కిల్లాడ అప్పారావు, జిల్లా ఆడట్ కమిటీ కన్వీనర్ అల్లు శంకరరావు, జిల్లా సిపిఎం సబ్ కమిటీ కన్వీనర్ పి.రాంప్రసాద్ పాల్గొన్నారు.

## ఆటపాటలతో ఆదివాసీ వేడుకలు : మంత్రి సంధ్యారాణి



సాలూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :

ప్రపంచ ఆదవాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకలలో మహిళా శిశు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి పాల్గొని గిరిజన చిన్నారులు మహిళలతో సాంప్రదాయ దింసా నృత్యాలు చేసి అందరిని అలరించారు. ఆదివారం ఉదయం అందులో భాగంగా పట్టణ తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న రహదారి గుండా నియోజకవర్గంలో ఉన్న గిరిజన ఉద్యోగస్తులు, పార్టీ నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు మహిళలు చిన్నారులతో కలిసి మంత్రి సంద్యారాణి ర్యాలీగా బయలుదేరి ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర ఉన్న లూథరన్ సెంటినరీ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడవితల్లి చిత్రపటానికి సంద్యారాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇప్పుడు మంత్రి అయినా నేను మీ గిరిజన ఆడపడుచునని అలాగే గిరిజన బిడ్డలు బాగా చదువుకుని అభివృద్ధిలోకి రావాలని, ఎవరికి ఏ సమస్య వచ్చిన అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. అంతేకాకుండా గిరిజన గ్రామాలలో తాగునీటి కోసం 31 గ్రామాలలో వాటర్ గ్రావిటీ స్కీం కోసం మూడు కోట్లు సీఎం చంద్రబాబుతో మాట్లాడి మంజూరు చేశామన్నారు. డోలీ మోతలు లేకుండా పీడర్ అంబులెన్స్‌లు అలాగే అనేక సమస్యలు పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్

## త్రీమేన్ కమిటీలో సుజయ్‌కృష్ణ రంగారావు




బొబ్బిలి, ఆగస్టు 4 ప్రభాతవార్త :

విజయవాడలో ఓ ప్రైవేటు హోటల్లో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ జనరల్ బాడీ ప్రత్యే సమావేశం జరిగింది. ప్రస్తుతం అద్యక్షుడు శరత్‌చంద్రారెడ్డి, కార్యదర్శి గోపి నాద్‌తో పాటు ఇతర సభ్యులు రాజీ నామాలు సమర్పించారు. వెంటనే త్రీ మేన్ కమిటీ అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. మాజీ మంత్రి సుజయ్‌కృష్ణ రంగరావు ఈ కమిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. విజయ నగరం జిల్లాకు చెందిన మాజీ మంత్రి సుజయ్‌తో పాటు అనంతపురానికి చెందిన మాంచవ్, గుంటూరుకి చెందిన మురళి కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఎన్నికల జరిగేంతవరకు త్రీమేన్ కమిటీ ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నిర్వహణ బాధ్యతలు కొనసాగిస్తుంది.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## అశోక్ గజపతిరాజుని కలిసిన ఎంపీ కలిశెట్టి



విజయనగరం, ఆగస్టు 4 ప్రభాతవార్త ప్రతినిధి :

విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు ఆదివారం కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజుని కలిశారు. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు, జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించి పార్లమెంటు సమావేశాల్లో చర్చించే విషయమై కలిశెట్టి ఈ సందర్భంగా అశోక్ గజపతి రాజు వద్ద ప్రస్తావించారు. ఇదే సందర్భంలో ఉత్తరాంధ్ర ప్రాంతం, విజయనగరం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలు, అంశాలను అశోక్ గజపతి రాజు ఎంపీ కలిశెట్టికి సూచించారు.

## కుక్కలు బాబోయ్ కుక్కలు

మక్కువ, ఆగస్టు 4 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ప్రజలకు కుక్కలతో బెడద తప్పడం లేదు. ప్రదాన కూడలిలో వీధులలో కుక్కల సంఖ్య అదికంగా ఉండటం వల్ల ప్రజలు అవి ఎప్పుడు ఎవరిపైన దాడి చేస్తాయో అన్న భయంతో ఉన్నారు. పగలంతా కుక్కలు గుంపు గుంపులుగా కనబడనప్పటికీ రాత్రి సమయంలో కుక్కలంతా సమూహంగా ప్రదాన రోడ్డు గుండా వెళ్ళి వాహనదారులకు కూడా అవి ఎప్పుడు దాడి చేస్తాయోనన్న భయాందోళనలో గురవుతున్నారు. మండల కేంద్రంలో ఉన్న హోటళ్లు, చికెన్ సెంటర్లు నుంచి వెలువడే వ్యర్థాలు తిని వీటి సంఖ్య గణనీయంగా పెరిగిపోతుంది. అధికారుల దృష్టిసారించి ఎవరిపైన దాడి జరగక ముందే ముందుజాగ్రత్తగా వీటి నుంచి ప్రజలకు రక్షణ కల్పించాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

ఇండియన్ బ్యాంక్
శ్రీకాకుళం మెయిన్ బ్రాంచ్, డోర్ నెం.2-2-25, ముద్దాడ చిన్నబాబు హాస్పిటల్, వన్ వే ట్రాఫిక్ రోడ్డు, శ్రీకాకుళం - 532001. ఫోన్ : 08942-224600,222495, ఇ-మెయిల్ : s070@indianbank.co.in

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన
"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, శ్రీకాకుళం మెయిన్ శాఖ యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.21-08-2024న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, శ్రీకాకుళం మెయిన్ శాఖకు బకాయి మొత్తం ది.02-08-2024 నాటికి రూ.38,64,361/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల అరవై నాలుగు వేల మూడు వందల అరవై ఒక్క రూపాయలు మాత్రము) మరియు తేది.03.08.2024 నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత /తనఖాదారు(లు): మెస్సర్స్ నాయుడు HDPE పైప్స్ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్ : శ్రీ వల్లె రమణ, తండ్రి : తావడు (ఋణగ్రహీత), డి.నెం'2-31, మెయిన్ వీధి, పెద్ద లింగాలవలస గ్రామం, లావేరు మండలం, శ్రీకాకుళం జిల్లా & శ్రీ లూకాలపు అప్పల నాయుడు, తండ్రి : శ్రీ లక్ష్మణరావు (హామీదారు), డోర్ నెం.1-19బి, బిసి కాలనీ, పెద్ద లింగాలవలస గ్రామం, వెంకటాపురం పోస్ట్, లావేరు మండలం, శ్రీకాకుళం జిల్లా.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| ఆస్తి-1: ఆంధ్రప్రదేశ్, విజయనగరం జిల్లా, చీపురుపల్లి సబ్ డిస్ట్రిక్ట్, పి.కె. పాలవలస గ్రామ పంచాయితీ, భూలోకపతి వరకట్టు గ్రామం వద్ద సర్వే నెం.12 భాగం లోని 0.08 సెంట్ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం (యజమాని-లూకాలపు అప్పలనాయుడు, తండ్రి : లక్ష్మణరావు లూకాలపు, పెద్ద లింగాలవలస గ్రామం). హద్దులు : తూర్పు : హక్కుదారుని మెట్ట భూమి, దక్షిణం : దారి, పడమర : లూకాలపు యశోద కంపెనీ, ఉత్తరం : హక్కుదారుని మెట్ట భూమి. ఆస్తి-2: ఆంధ్రప్రదేశ్, విజయనగరం జిల్లా, చీపురుపల్లి సబ్ డిస్ట్రిక్ట్, పి.కె. పాలవలస గ్రామ పంచాయితీ, భూలోకపతి వరకట్టు గ్రామం వద్ద సర్వే నెం.12 భాగం లోని HDP యూనిట్ సెటప్‌తో గల 0.20 సెంట్ల విస్తీర్ణం గల స్థలం శ్రీ వల్లె రమణ (మెస్సర్స్ నాయుడు HDPE పైప్స్ యొక్క ప్రొప్రయిటర్) గారికి లీజుకు ఇవ్వబడినది. (యజమాని-లూకాలపు అప్పలనాయుడు, తండ్రి : లక్ష్మణరావు లూకాలపు, పెద్ద లింగాలవలస గ్రామం). హద్దులు : తూర్పు : ఎల్. అప్పలనాయుడు గారి కుటుంబం యొక్క మెట్ట భూమి, దక్షిణం : బండి దారి, పడమర : ఎల్. అప్పలనాయుడు గారి కుటుంబం యొక్క మెట్ట భూమి, ఉత్తరం : లూకాలపు పాపాయమ్మ మరియు ఇతరుల మెట్ట భూమి. | రూ. 47,04,000/- (అక్షరాల నలభై ఏడు లక్షల నాలుగు వేల రూపాయలు మాత్రమే) | రూ. 4,70,400/- (అక్షరాల నాలుగు లక్షల డెబ్బై వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే) | 21-08-2024 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.1 : IDIB3179582630 & ఆస్తి ఐడి నెం.2 : IDIB3179582630 A | | | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.20.08.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance వారి వెబ్‌సైట్ (www.psballiance.com) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు M/s PSB Alliance హెల్ప్‌డెస్క్ నెం. 8291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. M/s PSB Alliance. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి psba@psballiance.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి https://ebkray.in/eauction-psb/bidder-registration సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ebkray.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220 నందు సంప్రదించండి. https://ebkray.in/eauction-psb/bidder-registration లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : శ్రీకాకుళం
తేది : 02-08-2024
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

Scan For E-Auction Website | Scan For Indian Bank Tenders | Scan For Image of Property - 1 | Scan For Image of Property - 2 | Scan For Video of Property

## విశాఖ కెజిహెచ్‌కు వెళ్లి పింఛన్ సొమ్ము అందజేత



నెల్లిమర్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త :

మండలంలోని బొప్పడాం గ్రామానికి చెందిన ఓ వితంతువు గేదెల సరస్వతి అనా రోగ్య కారణంగా విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆసుపత్రిలో కిడ్నీ శస్త్ర చికిత్స చేయించుకుని ప్రస్తుతం చికిత్స పొందుతుండగా ఆమె పింఛను సొమ్మును సచివాలయ ఉద్యోగి,గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు బొంతు వెంకట రమణ కలిసి నేరుగా విశాఖ వెళ్లి ఆసుపత్రిలోనే ఆమెకు అందజేశారు.పింఛనుదారు సరస్వతి, ఆమె కుటుంబీకులు వీరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### నెల్లిమర్లలో చురుగ్గా సాగుతున్న జనసేన సభ్యత్వ నమోదు

నెల్లిమర్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త :

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆ పార్టీ క్రియా శీలకసభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ నాయకులు,కార్యకర్తలు నెల్లిమర్ల మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో కూడా చురుగ్గా నిర్వహిస్తున్నారు. పారీ నాయకుడు రవ్వా నాని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ప్రత్యేక టెంట్ హౌస్ వేసి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అలాగే పలువురు కార్యకర్తలు స్తానిక రామతీర్థం జంక్షన్‌లో మరో టెంట్ వేసి ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఎల్ఎ లోకం నాగ మాధవి ఆదేశాల మేరకు తాము సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేసినట్లు చెప్పారు. నెల్లిమర్లలోజరిగిన కార్యక్రమంలో రవ్వా నానితో పాటు సిరుగుడు వాసు, జామి కుమార్, ఆవాల పూడిరాజు,పక్కి నాగరాజు,చందక సంతోష్, నేతల గరీష్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళా సాధికారతే

## చంద్రన్న లక్ష్యం : అరతి సాహూ

చీపురుపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త :

రాష్ట్రంలో మహిళా సాధికారతే లక్ష్యంగా చంద్ర బాబునాయుడు పాలనలో పరిపాలన కొనసాగుతుందని విజయనగరం పార్లమెంటరీ మహిళా కార్యనిర్వాహ కార్యదర్శి అరతి సాహూ అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆమె విలేకర్లతో మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండటానికి చంద్రన్న పథకాలు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఎన్నో విధాలుగా కష్టాలు ఎదుర్కొన్న మహిళలకు చంద్రన్న పాలనలో ఊరట కలుగుతుందన్నారు. సూపర్‌సిక్స్ పథకాలలో భాగంగా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్‌తో పాటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం చంద్రన్న పాలనకు నిదర్శనమన్నారు. కేంద్ర బడ్జెట్లో సైతం మహిళలకు రాయితీలు కల్పించడం హర్షణీయమన్నారు. గత పాలనలో మహిళలు వేదింపు లకు గురికావడం అప్పట పాలకులు పట్టించుకోకపోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం హోం మంత్రి తానేటి వనిత మహిళా సంరక్షణ పట్ల ప్రత్యేక దృష్టి సారించడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలో చంద్రన్నతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాన్, కేంద్రంలో మోడీ ప్రభుత్వం సైతం మహిళా సంక్షేమం అభివృద్ధి పట్ల దృష్టి సారిస్తున్నారని ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

### పాఠశాల క్రీడా మైదానానికి

## ఎమ్మెల్యే హామీ.. ఎంపిటిసి వెల్లడి

బలిజిపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త :

ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో మండలంలోని అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం లేదని ఎమ్మెల్యేకు తెలిపామని ఎంపిటిసి గుల్లా ప్రభావతి తెలిపారు. దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామన్నాని హామీ ఇచ్చారన్నారు.

ఇండియన్ బ్యాంక్
గాజువాక శాఖ
2-1-16, వి.వి. కృష్ణ ప్లాజా, ఎన్‌హెచ్-5, బిహెచ్‌పివి ఎదురుగా, రామ్‌నగర్, మింది రోడ్డు, విశాఖపట్నం. ఫోన్ : 0891-2700200

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన
"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, గాజువాక శాఖ, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.21-08-2024న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, గాజువాక శాఖ, విశాఖపట్నంకు బకాయి మొత్తం తేది.02-08-2024 నాటికి రూ.48,63,050/- (అక్షరాల నలభై ఎనిమిది లక్షల అరవై మూడు వేల యాభై రూపాయలు మాత్రము) మరియు తేది.03.08.2024 నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత /తనఖాదారు(లు): 1. శ్రీ గొంపా వెంకటరావు (ప్రొప్రయిటర్), మెస్సర్స్ శ్రీ వెంకట సత్య సాయి ట్రేడర్స్, డోర్ నెం.2-23ఎ, నిమ్మలపాలెం గ్రామం, కొత్తవలస మండలం, విజయనగరం జిల్లా - 535183. 2. శ్రీ గొంపా పోతు నాయుడు (హామీదారు), డి.నెం.2-5, వీరభద్రాపురం, నిమ్మలపాలెం గ్రామం, కొత్తవలస మండలం, విజయనగరం జిల్లా - 535183.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| రైస్‌మిల్‌తో గల ఆస్తి : ఆంధ్రప్రదేశ్, విజయనగరం జిల్లా, కొత్తవలస మండలం, అప్పన్నపాలెం పంచాయితీ, దత్తి గ్రామ సర్వే నెం.3/4 లోని 871.2 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి హద్దులు మరియు కొలతలు : తూర్పు : విశాఖపట్నం నుండి అరకు పోవు రోడ్డు, దక్షిణం : జి. సూరిబాబు గారి భూమి, పడమర : జి. సూరిబాబు గారి భూమి, ఉత్తరం : ఎమ్. మల్లేశ్వరరావు గారి భూమి. | రూ. 43,77,000/- (అక్షరాల నలభై మూడు లక్షల డెబ్బై ఏడు వేల రూపాయలు మాత్రమే) | రూ. 4,37,700/- (అక్షరాల నాలుగు లక్షల ముప్పై ఏడు వేల ఏడు వందల రూపాయలు మాత్రమే) | 21-08-2024 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIB3226387230 | | | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.20.08.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance వారి వెబ్‌సైట్ (www.psballiance.com) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు M/s PSB Alliance హెల్ప్‌డెస్క్ నెం. 8291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. M/s PSB Alliance. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి psba@psballiance.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి https://ebkray.in/eauction-psb/bidder-registration సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ebkray.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220 నందు సంప్రదించండి. https://ebkray.in/eauction-psb/bidder-registration లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : గాజువాక
తేది : 03-08-2024
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

Scan For E-Auction Website | Scan For Image of Property | Scan For Indian Bank Tenders | Scan For Video of Property

ఇండియన్ బ్యాంక్
గాజువాక శాఖ
2-1-16, వి.వి. కృష్ణ ప్లాజా, ఎన్‌హెచ్-5, బిహెచ్‌పివి ఎదురుగా, రామ్‌నగర్, మింది రోడ్డు, విశాఖపట్నం. ఫోన్ : 0891-2700200

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన
"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, గాజువాక శాఖ, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.21-08-2024న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, గాజువాక శాఖ, విశాఖపట్నంకు బకాయి మొత్తం తేది.03-08-2024 నాటికి రూ.53,28,006/- (అక్షరాల యాభై మూడు లక్షల ఇరవై ఎనిమిది వేల ఆరు రూపాయలు మాత్రము) మరియు తేది.04.08.2024 నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత /తనఖాదారు(లు): 1. మెస్సర్స్ శివ శంకర్ ఇన్‌కార్పొరేషన్, డోర్ నెం.7-5-111, మైత్రేయి నగర్, పాండురంగాపురం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. 2. శ్రీమతి కోడులాల గౌతమి, తండ్రి : కెవివిఎస్ఎస్ దత్తు, డి.నెం.8-18-65సి, శ్రీరామ్ నగర్ కాలనీ, బాలాజీ నగర్, శ్రీనివాస జూనియర్ కాలేజ్ దగ్గర, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535002. 3. శ్రీ సాకాల సూర్యారావు, తండ్రి : శ్రీ సాకాల సూర్యనారాయణ, డి.నెం.26-14-371ఎ, వుడ్ యార్డ్ వీధి, టౌన్ కొత్త రోడ్డు, విశాఖపట్నం - 530001.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో, విశాఖపట్నం జాయింట్ ఎస్ఆర్ఓ, మార్కెట్ యార్డు, టి.ఎస్.నెం.526, బ్లాక్ నెం.17, వుడ్ యార్డ్ వీధి తూర్పు వైపున, అసెస్మెంట్ నెం.2170ఎ, డి.నెం.26-14-371/ఎ లోని 168 చ॥గ॥లు లేదా 140.448 చ॥మీ॥ల విస్తీర్ణంలో ఇంటితో గల యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : పి. వెంకటేశ్వరరావు గారి ఆస్తి, దక్షిణం : ఎస్. శంకరరావు గారి ఆస్తి, పడమర : వుడ్ యార్డ్ వీధి, ఉత్తరం : వి. చిన్నయ్య గారి ఆస్తి. | రూ. 58,53,000/- (అక్షరాల యాభై ఎనిమిది లక్షల యాభై మూడు వేల రూపాయలు మాత్రమే) | రూ. 5,85,000/- (అక్షరాల ఐదు లక్షల ఎనభై ఐదు వేల రూపాయలు మాత్రమే) | 21-08-2024 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIBG065SS101 | | | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.20.08.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance వారి వెబ్‌సైట్ (www.psballiance.com) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు M/s PSB Alliance హెల్ప్‌డెస్క్ నెం. 8291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. M/s PSB Alliance. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి psba@psballiance.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి https://ebkray.in/eauction-psb/bidder-registration సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ebkray.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220 నందు సంప్రదించండి. https://ebkray.in/eauction-psb/bidder-registration లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : గాజువాక
తేది : 03-08-2024
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

Scan For Document | Scan For E-Auction Website | Scan For Property Location | Scan For Image of Property | Scan For Indian Bank Tenders | Scan For Video of Property

ఇండియన్ బ్యాంక్
గాజువాక శాఖ
2-1-16, వి.వి. కృష్ణ ప్లాజా, ఎన్‌హెచ్-5, బిహెచ్‌పివి ఎదురుగా, రామ్‌నగర్, మింది రోడ్డు, విశాఖపట్నం. ఫోన్ : 0891-2700200

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన
"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, గాజువాక శాఖ, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.21-08-2024న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, గాజువాక శాఖ, విశాఖపట్నంకు బకాయి మొత్తం తేది.03-08-2024 నాటికి రూ.53,28,006/- (అక్షరాల యాభై మూడు లక్షల ఇరవై ఎనిమిది వేల ఆరు రూపాయలు మాత్రము) మరియు తేది.04.08.2024 నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత /తనఖాదారు(లు): 1. మెస్సర్స్ శివ శంకర్ ఇన్‌కార్పొరేషన్, డోర్ నెం.7-5-111, మైత్రేయి నగర్, పాండురంగాపురం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. 2. శ్రీమతి కోడులాల గౌతమి, తండ్రి : కెవివిఎస్ఎస్ దత్తు, డి.నెం.8-18-65సి, శ్రీరామ్ నగర్ కాలనీ, బాలాజీ నగర్, శ్రీనివాస జూనియర్ కాలేజ్ దగ్గర, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535002. 3. శ్రీ సాకాల సూర్యారావు, తండ్రి : శ్రీ సాకాల సూర్యనారాయణ, డి.నెం.26-14-371ఎ, వుడ్ యార్డ్ వీధి, టౌన్ కొత్త రోడ్డు, విశాఖపట్నం - 530001.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో, విశాఖపట్నం జాయింట్ ఎస్ఆర్ఓ, మార్కెట్ యార్డు, టి.ఎస్.నెం.526, బ్లాక్ నెం.17, వుడ్ యార్డ్ వీధి తూర్పు వైపున, అసెస్మెంట్ నెం.2170ఎ, డి.నెం.26-14-371/ఎ లోని 168 చ॥గ॥లు లేదా 140.448 చ॥మీ॥ల విస్తీర్ణంలో ఇంటితో గల యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : పి. వెంకటేశ్వరరావు గారి ఆస్తి, దక్షిణం : ఎస్. శంకరరావు గారి ఆస్తి, పడమర : వుడ్ యార్డ్ వీధి, ఉత్తరం : వి. చిన్నయ్య గారి ఆస్తి. | రూ. 58,53,000/- (అక్షరాల యాభై ఎనిమిది లక్షల యాభై మూడు వేల రూపాయలు మాత్రమే) | రూ. 5,85,000/- (అక్షరాల ఐదు లక్షల ఎనభై ఐదు వేల రూపాయలు మాత్రమే) | 21-08-2024 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIBG065SS101 | | | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.20.08.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance వారి వెబ్‌సైట్ (www.psballiance.com) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు M/s PSB Alliance హెల్ప్‌డెస్క్ నెం. 8291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. M/s PSB Alliance. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి psba@psballiance.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి https://ebkray.in/eauction-psb/bidder-registration సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ebkray.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220 నందు సంప్రదించండి. https://ebkray.in/eauction-psb/bidder-registration లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : గాజువాక
తేది : 03-08-2024
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

Scan For Document | Scan For E-Auction Website | Scan For Property Location | Scan For Image of Property | Scan For Indian Bank Tenders | Scan For Video of Property

## రక్షణగోడ నిర్మాణం పరిశీలించిన డీఎస్పీ



వీరఘట్టం, ఆగస్టు 4 ప్రభాతవార్త : మండలంలోని చిదిమి జంక్షన్ వద్ద డిఎస్పీ ఆదేశాలతో పోలీస్‌శాఖ ప్రమాదాల నివారణలో భాగంగా త్వరితగతిన ప్రజా సహకారంతో రక్షణ గోడను నిర్మించారు. నిర్మాణం పూర్తి కావడంతో డిఎస్పీ జి.వి.కృష్ణారావు ఆదివారం కల్వర్టును స్వయంగా చూసి అభినందించారు. గత నెల 21వ తేదీన పాలకొండ నుంచి వీరఘట్టం వస్తున్న లారీ ఢీకొట్టడంతో ఈ కల్వర్టు కూలిపోయింది. అయితే ఈ కల్వర్టు నిర్మించాలని ఆర్అండ్‌బి శాఖ అధికారులను సంప్రదించినప్పటికీ తమ శాఖ వద్ద నిధులు లేవని వారు చేతులెత్తేయడంతో ప్రజల సహకారంతో 50 అడుగుల పొడవు, నాలుగు అడుగులు ఎత్తుతో ఈ కల్వర్టును నిర్మించారు. అప్పటి నుంచి ఈ మలుపు వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పోలీస్‌శాఖ స్టాపర్లు, డ్రమ్ములు ఏర్పాటు చేసి జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రజల భాగస్వామ్యాన్ని స్వాగతిస్తూ ఈ సందర్భంగా సీఐ చంద్రమౌళి, ఎస్సై ఫక్రుద్దీన్, హెచ్‌సి కృష్ణంనాయుడులను ప్రత్యేకంగా డిఎస్పీ అభినందించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి ప్రత్యేక సూచనలను జారీ చేశారు. ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపడుతున్న డిఎస్పీని ఈ ప్రాంత ప్రజలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

## రాజాం ప్రాంతంలో ఎట్టకేలకు రైల్వే లైన్




రాజాం, ఆగస్టు 4 ప్రభాతవార్త : విజయనగరం జిల్లాకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. విజయనగరం నుంచి రాజాం మీదుగా పలాసను కలుపుతూ రైల్వే లైన్ నిర్మాణ సర్వేకు డిపిఆర్‌ను ఆమోదించింది. విజయనగరం నుంచి రాజాం, పాలకొండ, కొత్తూరు, పర్లాకిమిడి, మెళియాపుట్టి మీదుగా పలాసకు 142 కిలోమీటర్లు రైల్వేలైన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా సర్వేకు సంబంధించి డిపార్‌ను ఆమోదించింది. ఈ రైల్వేలైన్‌తో ఉత్తరాంధ్రతో పాటు ఒడిశాలోని ఒక జిల్లాకు ప్రయోజనం చేకూరనుంది. ప్రజా రవాణాతో పాటు పారిశ్రామిక అభివృద్ధి, గిరిజన ఉత్పత్తులు, రవాణా మార్కెటింగ్‌కు మరింత ప్రయోజనం చేయగలనుంది. పర్యాటకంగానూ కూడా మరింత అభివృద్ధికి అవకాశం కలుగుతుంది. ఇప్పటి వరకు రాజాం, పాలకొండ ప్రాంతీయులకు రైల్వే రవాణా అంటేనే గగనం. ఇటు చీపురుపల్లి, అటు శ్రీకాకుళం రోడ్డు వెళ్లి రైళ్లను ఎక్కవల్సి వచ్చేది. దీంతో సుధీర ప్రాంతాలకు వెళ్లవల్సిన వారు ప్రైవేటు బస్సులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. చీపురుపల్లిలో రైల్వే వంతెన నిర్మాణ పనులు నేపథ్యంలో రాజాం, పాలకొండ నియోజకవర్గ ప్రజలు అపసోపాలు పడవల్సిన పరిస్థితి. రాజాం పట్టణానికి రైల్వేలైన్ విస్తరించాలన్నది దశాబ్దాల కల, ఇదిగో అదిగో అంటూ కాలయాపనే తప్ప ఇంత వరకు కార్యరూపం దాల్చలేదు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉన్నప్పుడు రాజాం ప్రాంతం పారిశ్రామికంగా ఎంతో వృద్ధి సాధించింది. ఆ సమయంలో పొందూరు నుంచి రాజాం మీదుగా బొబ్బిలికి ప్రత్యేక రైల్వే లైన్ నిర్మించింది. కానీ ప్రతి రైల్వబడ్జెట్‌లో సర్వేకు సంబంధించి డిపిఆర్‌కు ఆమోదం తెలుపుతారని ఆశించడం, భంగపడడం పరిపాటిగా మారింది. రాజాంలో గతంలో 20 పరిశ్రమలు ఉండేవి. జూట్, సిమెంట్, ప్లాస్టిక్, సింథటిక్, విద్యుత్ వైర్లు, తదితర పరిశ్రమలు ఉండేవి. గిరిజన అభివృద్ధికి సైతం కొత్తగా రైల్వేలైన్ ఎంతగానో దోహదపడనుంది. పాలకొండ నియోజకవర్గంతో పాటు శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గంలో గిరిజన ప్రాంతాలు అధికం. అటవీ ఉత్పత్తిల సేకరణతో పాటు గిరిజనులు పోడు వ్యవసాయం చేస్తుంటారు. జీడి, మామిడి, ఫైనాపిల్‌తో పాటు చిరుధాన్యాలు సాగు చేస్తుంటారు. గిరిజన సహకార సంస్థ వీటిని కొనుగోలు చేస్తుంటుంది. అయితే గిరిజనులకు అంతంత మాత్రమే. ముఖ్యంగా రవాణా సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురువతున్నాయి. అటు సీతంపేటలో ఎన్నో పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి. రాజాంకు ప్రత్యేక రైల్వేలైన్ ఏర్పాటు చేయడంలో ముందుకు రావడం శుభ పరిణామం. రైల్వే లైన్ నిర్మాణానికి ముందు అడుగు పడినట్లే. వీలైనంత త్వరగా ఈ ప్రాజెక్టు పట్టాలెక్కడం ఖాయం. ప్రజలు ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు రావడం శుభ పరిణామంగా ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## కేన్సర్ బాలునికి ఆపరేషన్ ఖర్చులకు ఆర్థిక సహాయం



కంచిలి, ఆగస్టు 4 ప్రభాతవార్త : కంచిలి మండలం కర్తలి గ్రామానికి చెందిన పైల తాతయ్య, ధనలక్ష్మిల కుమారుడు పైల రుషికేశవ్‌కు బ్లడ్ క్యాన్సర్ రావడంతో తన ఆపరేషన్ ఖర్చులకు చాలా డబ్బులు అవసరమని, దీన్ని తెలుసుకున్న జాడుపూడి గ్రామస్తులు, జాడుపూడిలో ఉన్న శ్రీకాళీ దుర్గామాత సేవా సంస్థ మరియు బాబు యొక్క తల్లి బంధువులు కొంత మంది కలిపి సుమారు మూడు లక్షల రూపాయలకు పైగా నగదును కలెక్షన్ చేసి ఆదివారం ఆ బాలుని కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళీ దుర్గామాత సేవా సంస్థ సభ్యులు, జాడుపూడి గ్రామస్తులు, జాడుపూడి పెద్దలు, సర్పంచ్, మాజీ సర్పంచ్, కర్తలి యువత, పెద్దలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి



కోటబొమ్మాళి, ఆగస్టు 4 ప్రభాతవార్త : హర్ ఘర్ తిరంగా ప్రచారంలో భాగంగా ఈ నెల 9వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు మండల ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఆయన ఆదివారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేయడమే గాక త్రివర్ణపతాకంతో సెల్ఫీలను తీసుకుని హర్ ఘర్ తిరంగా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆయన కోరారు. ప్రధాన మంత్రి మోదీ ప్రారంభించిన హర్ ఘర్ తిరంగా ప్రచారం రెండేళ్లలో జాతీయ ఉద్యమంగా మారిందని తిరుమలరావు పేర్కొన్నారు.

## వితంతు పెన్షన్‌కు అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరణ



కాశీబుగ్గ, ఆగస్టు 4 ప్రభాతవార్త : పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లో వితంతువులు ఎవరైనా అర్హత ఉండి వితంతు పెన్షన్ అందకపోయినట్లయితే 5వ తేదీ సోమవారం సాయంత్రం 4 గంటలకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో తమకు ధరఖాస్తును (ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, రెండు ఫోటోలు) అందించవల్సిందిగా పలాస జూనియర్ సివిల్ జడ్జి మరియు మండల లీగల్ సర్వీస్ ఆథారిటీ చైర్మన్ యు.మాధురి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ వారి ఆదేశాల మేరకు జరుగుతున్న ఈ కార్యక్రమం అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. ఈ ధరఖాస్తులు జిల్లా కోర్టు నుంచి నేరుగా ఏపీ స్టేట్ లీటల్ సర్వీస్ ఆథారిటీ వారికి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ జిఎంఎస్ అనిల్‌రాజు పాల్గొన్నారు.

## స్నేహితులతో కలిసి జె.ఆర్.పురం కోనేరును సందర్శించిన ఎంపీ



రణస్థలం, ఆగస్టు 4, ప్రభాతవార్త : స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల కేంద్రం జెఆర్‌పురంలోని పురాతన కోనేరును విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు స్నేహితులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1992లో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించేందుకు తొలిసారిగా రణస్థలం వచ్చినప్పటి నుంచి పురాతన కోనేరులో స్నేహితులతో కలిసి స్నానమాచరించే వారమని తెలిపారు. కార్తీకమాసంలో భక్తులు విరివిగా తరలివచ్చి ఇదే పురాతన కోనేరులో స్నానమాచరించి అరటి డొప్పలపై దీపాలను విడిచి పెట్టేవారని తెలిపారు. ఆరోజుల్లో ఇదే కోనేరులో నీటిని తాగేందుకు కూడా వినియోగించేవారన్నారు. కోనేరులో మంచినీటిని నింపేందుకు అవసరమైన బోరును తవ్వించేందుకు ఉపాధిహామీ పథకం ద్వారా నిధులు సమకూర్చేందుకు సంబంధిత అధికారులతో ఎంపీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీజీఎం శ్రీనివాసరావు, మన్నెల శ్రీనివాసయాదవ్, పిన్నింటి సత్యంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి కోసం అన్నదాతకు అండగా..

### - సొంత నిధులతో కాలువ పనులు
### - ఆదర్శంగా నిలిచిన టీడీపీ అధ్యక్షులు ఉదయ భాస్కర్



వీరఘట్టం, ఆగస్టు 4 ప్రభాతవార్త : ఏ పని చేసినా అందులో తనకెంత లాభం ఉంటుందోనని ఆలోచించే ప్రస్తుత రోజుల్లో అవేమి లెక్క చేయకుండా గత నాలుగు సంవత్సరాలుగా సాగునీటి కోసం అన్నదాతలకు అండగా ఉండి వారి శ్రమను తమ శ్రమగా మలచుకున్నారు. వీరఘట్టం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ భాస్కర్. తాజాగా ఆదివారం మండలంలోని కడకెల్ల గ్రామం నుంచి కొట్టుగుమ్మడ గ్రామం వరకు సుమారు 13 కిలోమీటర్ల పొడవున సాగునీటి కాలువల్లో పేరుకుపోయిన జంగిల్‌ను జెసిబి సాయంతో దగ్గరుండి తొలగించారు. ఒకటవ బ్రాంచి ఛానల్‌లో సుమారు 9వేల ఎకరాల ఆయకట్టు సాగవుతుంది. అయితే శివారు భూములు గడగమ్మకు సాగునీరు రావాలంటే అది ఎంతో గగనమే మరి. అటువంటి తరుణంలో గత నాలుగు సంవత్సరాలు నుంచి ఏమి ఆశించకుండా తన సొంత నిధులతో సాగునీటి కాలువను బాగు చేయించి రైతులకు సాగునీటిని అందించేందుకు కంకణం కట్టుకున్నారు ఉదయభాస్కర్. ఈ మేరకు కడకెల్ల, నడిమికెల్ల, చిట్టపపుడివలస, నడుకూరు, కిమ్మీ, కొట్టుగుమ్మడ, గడగమ్మ తదితర గ్రామాల సాగుకు ఆటంకం లేకుండా కొనసాగుతూ వస్తోంది. అయితే రైతుల బాగోగులు కోసం ప్రతి ఏడాది తన చేతి సొమ్మే పెట్టవల్సి వస్తోంది. ఈయన ఈ కాలువ బాగు చేయించాలనే దృష్టి పెట్టకపోతే ఈ ప్రాంతానికి తగినంతగా సాగునీరు అందుబాటులో ఉండేది కాదని రైతులు చెబుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే నాలుగేళ్లుగా ఖర్చు చేస్తున్న కాలువ మరమ్మతులకు సరిపడినంత నిధులు అందజేస్తే బాగుంటుందని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

## షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ రాజ్యాంగానికి వ్యతిరేకం

కోటబొమ్మాళి, ఆగస్టు 4 ప్రభాతవార్త : షెడ్యూల్డ్ కులాలను వర్గీకరణ చేయ డంపై సుప్రీంకోర్టు తీర్పు కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టడమేనని, దీనిని దళిత సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని మండల దళిత నాయకులు కరజాడ భాస్కరరావు, బోకర జడ్డెన్న, దువ్వారపు సింహాచలం, కూన మల్లేసు, సామసంజీవ రావులు అన్నారు. వీరు ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర శాసన సభలు, పార్లమెంటు, గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదం చేసి చట్టాలు చేయాలి తప్పా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు వర్గీకరణ చేయాలని చెప్పడం సరికాదని, ఇలా చేస్తే యావత్తు భారతదేశంలోని షెడ్యూల్డు కులాలలో వివాదాలు వస్తాయని దీనిని పునఃపరిశీలించాలని వీరు ప్రభుత్వాలను, సుప్రీంకోర్టు న్యాయమూర్తులను కోరారు. బీసీ, ఓసీలలో ఎస్టీలలో కూడా కులాలు ఉన్నాయని, మరి వాళ్లను వర్గీకరిస్తారా అని ఆవేదన చెందారు.



## జె.ఆర్.పురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా అవతారం

రణస్థలం, ఆగస్టు 4 ప్రభాతవార్త : జెఆర్‌పురం సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా మత్తల అవతారం బదిలీపై రానున్నారు. ఆయన ఒకట్రెండు రోజుల్లో బాధ్యతలు చేపట్టనున్నారు. ఈయన గతంలో శ్రీకాకుళం టౌన్ ట్రాఫిక్ సిఐగా విధుల నిర్వహించారు. ఇక్కడ విధులు నిర్వహించిన సిఐ జి.రామ చంద్రరావును విశాఖ విఆర్‌కు పంపించారు.

## శత్రుచర్ల పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న లోతుగెడ్డ




పాతపట్నం, ఆగస్టు 4 ప్రభాతవార్త : పాతపట్నం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో లోతు గెడ్డ తులసి వరప్రసాదరావు పాల్గొని శుత్రుచర్ల విజయరామరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేశారు. ఈ వేడుకల్లో ఆయనతో పాటు కోయిలాపు సంజీవరావు, చల్ల ధర్మారావు, దారపు రామకృష్ణ, లోతుగెడ్డ రాంబాబు, గండేమి వెంకటరావు తదితరులు ఉన్నారు.

## మహాయజ్ఞంగా జనసేన క్రియాశీలక సభ్యత్వం



ఆముదాలవలస, ఆగస్టు 4 ప్రభాతవార్త : మండలంలోని అన్ని గ్రామాల్లో జనసేన సభ్యత్వం యజ్ఞంగా సాగుతుందని జనసేన మండల నాయకులు వీరగొట్టపు బాలమురళి అన్నారు. ఆదివారం పట్టణంలోని వన్‌వే జంక్షన్ సమీపంలో 5వ రోజు క్రీయాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బాలమరళి మాట్లాడుతూ జనసేన సభ్యత్వం ఒక మహాయజ్ఞంలా సాగుతుందని వివరించారు. జనసేన సభ్యత్వం తీసుకున జనసైనికులు ఏదైనా ప్రమాదంలో మరణించినట్లయితే 5లక్షలు బీమా ఉంటుందని చెప్పారు. అలాగే ఏదైనా ప్రమాదంలో క్షతగాత్రులై ఆసుపత్రిలో చేరితే ఖర్చుల నిమిత్తం 10వేలు నుంచి 50వేలు వరకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అంతే కాకుండా పాక్షికంగా అంగవైకల్యం అయితే 2.5లక్షల రూపాయలు జనసేన పార్టీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని జనసైనికులు గ్రామాల్లో సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు గణేష్, హనుమంతు అనూష్‌కుమార్, పురుషోత్తం, రాధాకృష్ణ, మన్మధరావు, జనసైనికులు పాల్గొన్నారు.

## ఒడిశా సరిహద్దు గ్రామంలో రోటరీ వైద్య శిబిరం



ఇచ్ఛాపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త : సరిహద్దు ఒడిశా తీర ప్రాంత గ్రామం బాకి సున్నాపురం ఆధ్వర్యంలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా దంత వైద్య శిబిరం మరియు ఆయుర్వేదిక వైద్య శిబిరం నిర్వహించారు. గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లీనిక్ సౌజన్యంతో సుమారు 200 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వంద మంది రోగులకు దంత పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా రక్తపరీక్ష, షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు. 60వేల రూపాయలు విలువ గల మందులు పంపిణీ చేశారు. ప్రాజెక్ట్ చైర్మన్ డాక్టర్ యాదవ్యాస్, వైద్యులు ప్రేమ్‌కుమార్ జెన్నా సేవలందించారు. ఈ కార్యక్రమంలో దినేష్‌కుమార్, రోహిత్‌కుమార్, నవీన్‌కుమార్, తులసీ దాస్‌రెడ్డి, వి.కె.ప్రసాద్, జోగారావు, నవీన్‌చౌదరి, సురేష్‌కుమార్, ప్రపుల్‌పండా గోపి చౌదరి, ప్రదీప్, షన్ముఖరావు, డాక్టర్ లక్ష్మి, అమ్మా దయాగ్నోస్టిక్ సిబ్బంది సేవలందించారు.

## బ్లడ్ క్యాన్సర్ బాలునికి ఆర్థిక సహాయం




కంచిలి, ఆగస్టు 4 ప్రభాతవార్త : మండలం కర్తలి గ్రామానికి చెందిన పైల తాతయ్య ధనలక్ష్మిల కుమారుడు పైల రుషికేష్ బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతుండడంతో 25లక్షలు ఖర్చవతుందని తెలిసి హెల్పింగ్ హ్యాండ్స్ గంగాధరపురం యూత్, గ్రామప్రజలు 57వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. గంగాధరపురం గ్రామంలో మొగిలి అప్పలస్వామి కుమార్తె మొగిలి లక్ష్మి అనారోగ్యంతో విశాఖపట్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 10వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.

# శ్రీకాకుళం వార్త



## కాలుష్య నివారణకు పచ్చదనం పెంపొందించాలి

### - ఎమ్మెల్యే రవికుమార్




ఆముదాలవలస, ఆగస్టు 4 ప్రభాతవార్త : భూమిపై ఉన్న కాలుష్య నివారణకు వాతావరణ సమతుల్యతకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మెట్టిక్కివలస శ్రీసత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో అర్బన్ హెల్త్ సెంటర్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ వృక్ష సంపద ఏడు శాతం తగ్గిందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి పర్యావరణాన్ని కాపాడేందుకు ముందుకు రావాలన్నారు. సత్యసేవాసమితి వారు ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాగే కార్యక్రమాన్ని దత్తత తీసుకోవడం అభినందనీయమన్నారు. ఆముదాలవలసలో చెరువులు ఉన్నాయన సత్యసాయి సేవా సంస్థలు ముందుకు వచ్చినట్లయితే చెరువు గట్టులపై మొక్కలు నాటేందుకు అనుమతులు ఇస్తామని చెప్పారు. గడచిన ఐదేళ్ల కాలంలో వృక్ష సంపద తరిగిపోయిందని ప్రతి ఏటా ఉపాధిహామీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటినట్లు గత ప్రభుత్వం చెప్పినప్పటికీ రెండు శాతం మొక్కలే కనిపిస్తున్నాయన్నారు. ఆముదాలవలస జోనల్ కన్వీనర్ ఎం.జనార్ధనరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సూర రామచంద్రరావు మాట్లాడుతూ సాయి సంస్థలు జిల్లాలో చేపట్టిన నాలుగు ప్రధాన అంశాలు ప్రస్తావించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ వెంకటలక్ష్మి, స్థానిక వైద్యులు డాక్టర్ కిరణ్, కన్వీనర్ అవధానులు, రాష్ట్ర విద్యాజ్యోతి ఇన్‌చార్జ్ ఎస్.వి.గురుప్రసాద్, జిల్లా మెడికల్ ఇన్‌చార్జ్ డాక్టర్ తాతయ్య, జిల్లా గ్రామసేవ ఇన్‌చార్జ్ ఎం.రవీంద్రబాబు, కె.ప్రహ్లాదరావు, కృష్ణారావు మాస్టార్, మల్లేశ్వరరావు, కొండబాబు, అన్నెపు సత్యన్నారాయణ, మొదలవలస రమేష్, తమ్మినేని చంద్రశేఖర్, కూన భానోజీరావు, సనపల ఢిల్లీశ్వరరావు, నూకరాజు, ఎండ అప్పలనాయుడు, బొడ్డేపల్లి గౌరీపతిరావు, బోర గోవిందరావు, రాడా విజయ్‌కుమార్, నాగళ్ల మురళి, తోట రాము, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ భారతిలో ప్రెషర్స్ డే వేడుకలు



ఇచ్ఛాపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త : స్థానిక స్వర్ణభారతిలో ప్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు స్వాగతం పలికారు. విద్యా సంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్తమ మార్కులు సాధించిన శ్రేయ, అన్వేష, శ్రావణ్‌కుమార్, లావణ్య, అంకిత, నమిత, కావేరి తదితర విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి, ఏఓ చాట్ల రాముర్రెడ్డి, కోఆర్డినేటర్ నీలిమరెడ్డి, నవీన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జయప్రకాష్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మకు ఆషాడం సారె పంపించిన గ్రామస్థులు




కోటబొమ్మాళి, ఆగస్టు 4 ప్రభాతవార్త : ఆషాడం మాసం అమావాస్యతో ముగియడంతో మండలంలో గల చీపుర్లు పాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామానికి చెందిన మహిళ భక్తులు గ్రామంలో నెలకొన్న దుర్గమ్మతల్లికి ఆదివారం ఆషాడం సారె తీసుకువెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఇదే గ్రామంలో ఉన్న శ్రీరామ మందిరం నుంచి భక్తులంతా వారికి నచ్చిన వస్తువులు, పండ్లు, ముగ్రాటలతో వెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఇలా చేయడం వల్ల గ్రామంలో ఉన్న ఆడపడుచులతో పాటు గ్రామ కోడళ్లకు మంచి జరుగుతుందని గ్రామస్తులు నమ్మకం.

## పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలి



జలుమూరు/నరసన్నపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త : ఏపీ జీవశాస్త్ర ఉపాధ్యాయ ఫోరం ప్రాంతీయ సమావేశం నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా అధ్యక్షులు పుట్టా ఉదయ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ జీవశాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణకు జిల్లా విద్యాశాఖాధికారి చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో ఏపీ బిఎస్ టిఎఫ్ రాష్ట్ర నాయకులు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ జీవశాస్త్ర పాఠ్యపుస్తకాలను మరింత విస్తృత సమాచారంతో రూపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి గోవిందరావు మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో జీవశాస్త్ర ఉపాధ్యాయ ఫోరంను విస్తృత పర్చాలని కోరారు. జిల్లాలో ఉండే జీవశాస్త్ర ఉపాధ్యాయులు టెక్నాలజీని వినియోగించుకుని బోధన చేయాలని కోరారు. జీవశాస్త్ర ఉపాధ్యాయ ఫోరం నాయులు టి.లోకేశ్వరరావు మాట్లాడుతూ మూఢ నమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నరసన్నపేట, పోలాకి, జలుమూరు జీవశాస్త్ర ఉపాధ్యాయులు దంత లక్ష్మణరావు, వాన సింహాచలం, పరపతి వసంతరావు, బి.శ్రీనివాసరావు, తదితరులు చర్చల్లో పాల్గొంటూ జీవశాస్త్ర ఉపాధ్యాయ ఫోరం అభివృద్ధి కోసం సూచనలు చేశారు. జీవశాస్త్ర ఉపాధ్యాయ ఫోరం నరసన్నపేట మండలానికి దంత లక్ష్మణరావు, పోలాకి మండలానికి పి.వసంతరావు, జలుమూరు మండలంనకు వాన సింహాచలం బాధ్యత వహించాలని సమావేశం నిర్ణయించింది.

## ఎస్సీ వర్గీకరణపై రాజాంలో దద్దరిల్లిన దళితవాడ



రాజాం, ఆగస్టు 4 ప్రభాతవార్త : షెడ్యూల్ కులాల విభజన అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రద్దు చేయాలంటూ రాజాం పట్టణంలో జైభీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎస్సీవీధిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కళ్లకు గంతలు కట్టి నిరసన వ్యక్తం చేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహంకు నల్లబ్యాడ్జి ధరించి అక్కడ ఎస్సీవాడ, వాడల వారీగా వెళ్తూ నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సరైనది కాదని, ఎస్సీ కులాల మధ్య చిచ్చు పెట్టడానికి ఈ నిర్ణయం తీసుకున్నారంటూ సుప్రీంకోర్టు తీర్పుపై మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ జరగవల్సి వస్తే ముందుగా పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలి తప్పా సుప్రీంకోర్టు ఇచ్చిన ఏక నిర్ణయం సరైనది కాదంటూ చెప్పారు. ఇది ముమ్మాటికి రాజ్యాంగానికి విరుద్దం అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడిచినట్లేనని వ్యాఖ్యానించారు. బెహరా త్రివేది కమిషనర్ చెప్పిన మాదిరిగా కొనసాగించాలని గళం విప్పారు. కొందరు దళిత నాయకులు తప్పుడు నిర్ణయాలతో ప్రభుత్వాన్ని మభ్యపెట్టే ప్రయత్నంలో ఉన్నారు.

## నేడు సహిత విద్యా కేంద్రంలో న్యాయవిజ్ఞాన సదస్సు

టెక్కలి, ఆగస్టు 4 ప్రభాతవార్త : ఈ నెల 5 సోమవారం ఉదయం 9.30 గంటలకు మండల న్యాయసేవాధికార సంస్థ టెక్కలి ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌హెచ్‌ఆర్ తేజ చక్రవర్తి మల్ల అధ్యక్షతన పట్టణంలోని సహిత (భవిత) విద్యా కేంద్రంలో మానస అనారోగ్యులకు మరియు మానసిక వికలాంగులకు న్యాయసేవాధికార సంస్థలు అందిస్తున్న సేవలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు తెలిపారు.

5-8pg10exHMNWJQE.qxd:5-8pg10exHMNWJQE.qxd 1/1/02 5:45 AM Page 1



# సెమీస్‌కు భారత్ హాకీ టీమ్




## పతకం సాధించే దిశగా దూకుడు

### బ్యాడ్మింటన్ సెమీస్‌లో లక్ష్యసేన్ ఓటమి.. రేస్‌లో పోరాడి ఓడిన పారుల్

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో ఇప్పటి వరకూ ఎక్కువ మంది భారత్ అథ్లెట్లు మొక్కుబడి ప్రదర్శనే చేస్తున్నారు. ఒలింపిక్స్ ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకూ 10 రోజుల్లో కేవలం 3 కాంస్య పతకాలు మాత్రమే భారత్ ఖాతాలో జమ అయ్యాయి. పతకం గ్యారంటీ అనుకున్నఅథ్లెట్లు సైతం ఓటమి పాలవుతు న్నారు. మరోపక్క పారిస్ ఒలింపిక్స్‌లో భారత పురుషుల హాకీ జట్టు దూకుడు కొనసాగిస్తోంది. తాజాగా ప్రపంచ నంబర్-2 బ్రిటన్‌ను ఓడించి సెమీ ఫైనల్‌కు చేరింది. ఆదివారం ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోరులో నిర్ణీత సమయం ముగిసే సరికి ఇరు జట్లు చెరో గోల్ సాధించాయి. క్వార్టర్ ఫైనల్లో భారత్ 1 (4)-1 (2) తేడాతో విజయం సాధించింది. తొలుత మ్యాచ్ 1-1తో టై అయింది. పెనాల్టీ షూటౌట్‌లో గ్రేట్ బ్రిటన్‌పై 4-2 తేడాతో గెలుపొందింది. తొలి క్వార్టర్‌లో ఇరు జట్లు గోల్ చేయ లేదు. రెండో క్వార్టర్ ఆరంభమైన కాసేపటికే భారత్ డిఫెండర్ అమిత్ రోహిదాస్ మ్యాచ్‌కు దూరమయ్యాడు, హాకీ స్టిక్‌తో బ్రిటన్ ఆటగాడి తలపై ఉద్దేశ్య పూర్వకంగా కొట్టాడని భావించిన రిఫరీలు రోహిదాస్‌ను రెడ్ కార్డ్ ద్వారా బయటికి పంపారు. ఈ మ్యాచ్‌లో భారత్ 40 నిముషాలకు పైగా 10 మంది ప్లేయర్లతోనే ఆడింది. 22వ నిముషంలో కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్ ద్వారా గోల్ సాధించి భారత్‌ను ఆధిక్యంలో నిలిపాడు. 27వ నిముషంలో మోర్టన్ లీ గోల్ చేయడంతో స్కోర్ సమం అయింది. తర్వాతి రెండు క్వార్టర్స్‌లో ఇరు జట్లు గోల్ చేయలేకపోయాయి. దీతో మ్యాచ్ షూటౌట్‌కు దారితీసింది. మ్యాచ్ తొలి అర్ధ భాగంలో అమిత్ రోహిదాస్ రెడ్ కార్డ్‌కు గురయ్యాడు. ఒలింపిక్స్‌లో భారత్ సెమీస్‌కు చేరడం ఇది వరుసగా రెండో సారి టోక్యో ఒలింపిక్స్‌లో భారత్‌పురుషుల హాకీ జట్టు కాంస్య పతకం సాధించింది.

**బ్యాడ్మింటన్ సెమీ ఫైనల్‌లో తడపడిన లక్ష్యసేన్**

ఒలింపిక్స్‌లో సెమీ ఫైనల్ చేరుకుని చరిత్ర సృష్టించిన భారత్ స్టార్ షట్లర్ లక్ష్యసేన్ కీలక మ్యాచ్‌లో తడబడ్డాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీస్‌లో 20-22, 14-21 తేడాతో డెన్మార్క్‌కు చెందిన విక్టర్ అక్సెలెన్సన్ చేతిలో పరాజయం చవిచూశాడు. దీంతో ఫైనల్‌కు చేరి స్వర్ణం లేదా రజతం గెలుచుకునే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. లక్ష్యసేన్ ఇప్పుడు కాంస్య పతకం కోసం మరో మ్యాచ్ ఆడాల్సి ఉంటుంది. తొలి గేమ్ ఆరంభంలో వెనుకబడినట్లు కనిపించిన లక్ష్యసేన్ తర్వాత పుంజుకున్నాడు. ఒక దశలో 15-11 ఆధిక్యంలో నిలిచాడు. మరోవైపు అక్సెల్సెన్ క్రమంగా జోరు పెంచాడు. అయితే లక్ష్యసేన్ మూడు గేమ్ పాయింట్‌లు వృధా చేసుకున్నాడు. రెండో సెట్‌లో లక్ష్యసేన్ 7-0 భారీ ఆధిక్యం కనపరచినా తర్వాత తేలిపోయాడు. డెన్మార్క్ షట్లర్ జోరు పెంచి వరుసగా పాయింట్లు సాధించి తిరిగి పోటీలోకి వచ్చి గేమ్‌తో పాటు, మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. ఇక 5న కాంస్య పతక పోరులో లక్ష్యసేన్ మలేషియాకు చెందిన లీ జీ జియాతో తలపడనున్నాడు.

**ఫైనల్ రేస్ నుండి పారుల్ చైదరి ఔట్**

ఒలింపిక్స్‌లో ఫైనల్ రేస్ నుండి భారత్ అథ్లెట్ పారుల్ చౌదరి ఝుజ్ ఔటయింది. స్టీపుల్ ఛేజర్‌లో భారత్ అథ్లెట్ పారుల్ చౌదరి పోరాడి చివరకు ఓటమి పాలయింది. 3000 మీటర్ల రేస్‌లో 8వ స్థానం దక్కించుకున్న పారుల్ పతకాన్ని సాధింస్తుందనే నమ్మకంతో ఉన్నా అది నిలబెట్టుకోలేకపోయింది. 9:23.39 నిముషాల్లో రేస్ పూర్తి చేసింది. టాప్-6లో ఉన్న అథ్లెట్లు ఫైనల్‌కు క్వాలిఫై అయినా చివరకు పారుల్ ఔట్ అయింది. కాగా అంతకు ముందు మహిళల 5 వేల మీటర్ల విభాగంలో బరిలోకి దిగిన ఫారుల్ ఫైనల్‌కు ఫైనల్స్‌కు అర్హత సాధించ లేకపోయింది. హీట్-1లో పోటీపడ్డ పారుల్ 15:10.68 సెకన్ల టైమింగ్‌తో 14వ స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో తన పేరిట ఉన్న జాతీయ రికార్డు సవరించ లేక విఫలమైంది. కాగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన పరుల్ చౌదరి ఝుజ్ 5000 మీటర్లు, 3000 మీటర్ల స్టీపుల్ ఛేజ్‌లో నైపుణ్యం కలిగి ఉంది. మహిళల 3000 మీటర్లలో స్టీపుల్ ఛేజ్‌లో 9:15.31 సెకన్ల సమయంతో వ్యక్తిగత అత్యుత్తమ ప్రతిభ కనపచి జాతీయ రికార్డును నెలకొల్పిం మొదటి భారతీయ రన్నర్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఈ ప్రక్రియలో భాగంగానే ఈ పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. అయితే ప్రస్తుత ఒలింపిక్స్‌లో శాయశక్తులా పతకం కోసం పోరాడినా ఫలితం మాత్రం దక్కలేదు.

**బాక్సింగ్‌లో నిశాంత్ ఘోర పరాజయం**

ప్యారిస్ ఒలింపిక్స్-2024లో బాక్సింగ్ విభాగంలో పతకాన్ని కైవసం చేసుకొస్తారని ఆశించిన భారత్‌కు మరోసారి నిరాశే ఎదురైంది. పురుషుల 71 కేజీల విభాగం క్వార్టర్ ఫైనల్లో భారత్ బాక్సర్ నిశాంత్, లవ్లీనా బోర్గోహెయిన్ దేశ్ ఘోర పరాజయాన్ని చవి చూశారు. మెక్సికో బాక్సర్ మార్కో పెర్డే అల్వారెజ్ చేతిలో 1-4 తేడాతో నిశాంత్ దేశ్ ఓటమి పాలయ్యాడు. మొదటి రౌండ్‌లో నిశాంతన దూకుడు కనపరచినప్పటికీ తర్వాత మూడు రౌండ్లలో ప్రత్యర్థి పుంజుకుని అద్భుత విజయం సాధించాడు. అంతకు ముందు మహిళల విభాగంలో పతకం కొట్టుకొస్తుందని గట్టి నమ్మకంతో ఉన్న భారత్ స్టార్ బాక్సర్, హైదరాబాద్‌కు చెందిన నిఖత్ జరీన్ సైతం ఇప్పటిక ఇంటిముఖం పట్టింది. మహిళల 50 కేజీల ప్రీ క్వార్టర్స్‌లో చైనాకు చెందిన వు హు చేతిలో 0-5 తేడాతో జరీన్ ఓటమిపాలైంది. ఇప్పుడు నిశాంత్ కూడా తోడవడంతో వీరిద్దరి ఓటమితో బాక్సింగ్‌లో పతకంపై భారత్ సన్నగిల్లుతున్నాయి. ఇదే సమయంలో బాక్సింగ్‌పై పెట్టుకున్న మిగిలిన కొద్ది ఆశలు స్టార్ మహిళా బాక్సర్ లవ్లీనా బోర్గోహైన్ ప్రదర్శనపై ఆధారపడినా ఆమె కూడా ఓటమి చెందడంతో ఆవిరయ్యాయి. మహిళా బాక్సర్ బోర్గోహెయిన్ ఆదివారం జరిగిన కార్వర్ట ఫైనల్‌లో 1-4తో చైనాకు చెందిన క్వియాన్ చేతిలో ఓటమిపాలై సెమీస్‌కు చేనే అవకాశాన్ని చేజార్చుకుంది. ఈ మ్యాచ్‌లో లవ్లీనా నెగ్గినట్లయితే భారత్‌కు మరో పతకం ఖయమయ్యేది. కాగా టోక్యో ఒలింపిక్స్‌లో లవ్లీనా 69 కేజీల విభాగంలో కాంస్య పతకం సాధించినా ఈ ఒలింపిక్స్‌లో పేలవ ప్రదర్శనతో మిస్ చేసుకుంది.



# మనూకు అరుదైన గౌరవం

**ఢిల్లీ:** ప్యారిస్ ఒలింపిక్స్-2024లో రెండు పతకాలతో సత్తా చాటిన భారత్ స్టార్‌షూటర్ మను భాకర్‌కు అరుదైనగౌరవం దక్కింది. విశ్వ క్రీడల ముగింపు వేడుకల్లో భారత్ మహిళా పతాకధారిగా మనూ భాకర్ వ్యవహరించనుంది. ఈ మేరకు భారత్ ఒలింపిక్ సంఘం (ఐఓఏ) ఆదివారం ఒక ప్రటకనలో వెల్లడించింది. అయితే ఈ క్లోజింగ్ సెర్మనీలో భారత్ నుండి మెన్స్ ఫ్లాగ్ ఎవరన్నది ఇంకా ఖరారు చేయలేదు. ప్యారిస్ ఒలింపిక్స్ ముగింపు వేడుక అగస్టు 11న జరగనుంది. కాగా ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా మనూ చరిత్ర సృష్టించిన నేపథ్యతో భారత్ ఒలింపిక్ సంఘం ఈ నిర్ణయం తీసుకుంది.




# సిక్స్‌లతో కెప్టెన్స్ హిట్టింగ్ స్టైల్

## అత్యధిక సిక్స్‌లు బాది రోహిత్ రికార్డు

## టాప్-5 ర్యాంకర్లలో బ్యాటింగ్ సారథులు

**ఢిల్లీ:** కెప్టెన్స్‌గా రాణిస్తూనే సిక్సర్లతో తమ బ్యాట్స్‌ను ఝుళిపిస్తున్నారు. కొందరు కెప్టెన్లు తనదైన స్టైలిష్ షాట్లు, హిట్టింగ్‌లతో ఆకట్టుకుంటున్నారు. వీలుచిక్కినప్పుడల్లా బంతిని గ్రౌండ్ బయటకు పంపిస్తుంటారు. ఇటువంటి వారిలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన హిట్టింగ్ స్టైల్‌తో క్రికెట్‌లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. కెప్టెన్‌గా అత్యధిక సిక్సులు బాదిన బ్యాటర్‌గా రోహిత్ నిలిచాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కెప్టెన్‌గా వ్యవహరించి అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు. శ్రీలంకతో జరిగిన తొలి వన్డేతోనే రోహిత్ ఈ ఫీట్‌ను అందుకున్నాడు.

ఈ క్రమంలో కెప్టెన్స్‌గా అత్యధిక సిక్సులు కొట్టిన టాప్ 5 బ్యాటర్లలో రోహిత్ స్థానం సంపాదించాడు. శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మ 47 బంతుల్లో 58 పరుగులు చేశాడు. అందులో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు ఉన్నాయి. దీంతో రోహిత్ కెప్టెన్‌గా అత్యధిక సిక్స్‌లు కొట్టిన బ్యాటర్‌గా ఇంగ్లాండ్ బ్యాటర్ ఇయాన్ మోర్గాన్ రికార్డును బద్దలు కొట్టాడు. క్రికెట్ సారథిగా 134 ఇన్నింగ్‌ల్లోనే 234 సిక్సలు బాదాడు. ఇక ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్ ఇయాన్ మోర్గాన్ 11 ఏళ్ల పాటు ఆ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ సమయంలో ఈ లెఫ్ట్ హ్యాండర్ 180 ఇన్నింగ్స్‌లో 233 సిక్సర్లను బాదాడు. 2019 వన్డే ప్రపంచ కప్‌లో ఆఫ్గనిస్థాన్‌తో జరిగిన ఓ మ్యాచ్‌లో మోర్గాన్ ఏకంగ 17 సిక్సర్లు బాదడం విశేషం.

అలాగే భారత మాజీ కెప్టెన్ మిస్టర్ కూల్ మొత్తం 211 సిక్సర్లు కొట్టాడు. ధోనీ కెప్టెన్‌గా వ్యవహరించిన 2007-2018 మధ్య కాలంలో 330 ఇన్నింగ్స్‌లో ఈ బౌండరీలను కొట్టాడు. ఇక రికీ పాటింగ్ ఆస్ట్రేలియా మాజీ బ్యాటర్ తాను కెప్టెన్‌గా వ్యవహరించిన 10 ఏళ్ల కాలంలో 171 సిక్సర్లు కొట్టాడు. 236 ఇన్నింగ్స్‌లో ఈ ఫీట్‌ను నమోదు చేశాడు. అయితే పాటింగ్ తన కెరీర్‌లో ఎక్కువగా ఫోర్లు కొట్టాడు. టాప్-5లో న్యూజిలాండ్ మాజీ ప్లేయర్ బ్రెండన్ మెక్ కల్లమ్ కెప్టెన్‌గా 140 ఇన్నింగ్స్‌లో 170 సిక్సర్లు బాదాడు. దాదాపు ఏడేళ్ల పాటు బ్రెండన్ కివీస్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు.

# రంజీల్లో జార్ఖండ్ డైనమేట్

## వెనక్కి తగ్గిన ఇషాన్ కిషన్




**ఢిల్లీ:** భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఆగ్రహానికి గురైన టీమిండియా యువ వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ వెనక్కి తగ్గాడు. ఇషాన్ రాబోయే దేశవాళీ క్రికెట్ సీజన్‌లో జార్ఖండ్ తరపున ఆడేందుకు సిద్ధమవుతున్నాడు. రంజీ ట్రోఫీ 2024-25 సీజన్‌లో జార్ఖండ్ జట్టు కెప్టెన్‌గా కిషన్ వ్యవహరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే రంజీ ట్రోఫీ సీజన్‌కు సంబంధించి 25 మంది సభ్యులతో కూడిన జార్ఖండ్ జట్టులో కిషన్ పేరును ఆ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ చేర్చింది. గత ఏడాది డిసెంబరులో దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లిన ఇషాన్ కిషన్ వ్యక్తిగత కారణాలో సిరీస్ మధ్య లోనే స్వదేశానికి తిరిగి వచ్చే శాడు. అయితే జనవరిలో భారత్ జట్టు ఇంగ్లండ్‌తో ఆడిన ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ముందు సెలక్టర్లు ఇషాన్ పేరును పరిగణనలోకి తీసుకోవాలంటే దేశవాళీలు ఆడాల్సిందేననే కండిషన్ పెట్టారు. కానీ సెలక్టర్ల ఆదేశాలను కిషన్ పరిగణలోకి తీసుకోలేదు. దీంతో అతడి స్థానంలో ఆసీస్ సిరీస్‌కు ధ్రువ్ జురెల్‌ను సెలక్టర్లు ఎంపిక చేశారు. ఆ తర్వాత కూడా కిషన్ దేశవాళీ క్రికెట్ ఆడ లేదు. దేశవాళీ క్రికెట్ కాకుండా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 కోసం ప్రాక్టీస్ చేసుకోవడం వంటి అంశాలు భారత్ క్రికెట్ బోర్డుకు ఆగ్రహం తెప్పించాయి. దీంతో అతడిని సెంట్రల్ కాంట్రాక్ట్ నుండి క్రికెట్ బోర్డు తప్పించింది, అప్పటి నుండి జాతీయ జట్టు ఎంపికలో కిషన్‌ను సెలక్టర్లు పరిగణలోకి తీసుకోవడం లేదు. కిషన్ చివరిగా భారత్ తరపున 2023 వన్డే ప్రపంచ కప్‌లో ఆడాడు. ఇప్పుడు మళ్లీ భారత్ తరపున రీ ఎంట్రీ ఇవ్వాలంటే దేశీవాళీ క్రికెట్‌లో ఆడటమే కిషన్ ముందున్న ఏకైక ఆప్షన్. ఈ క్రమంలోనే కిషన్ రంజీల్లో ఆడాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. అయితే దులీప్ ట్రోఫీకి మాత్రం కిషన్ దూరంగా ఉండలని నిర్ణయించుకునట్లు తెలియవచ్చింది.

# రుణాల విషయంలో మెలుకువలు

**ముంబై, ఆగస్టు 4:** మన జీవితంలో వివిధ అవస రాలకు రుణం తీసుకుంటాం. ముఖ్యంగా బ్యాం కుల నుంచి ఇల్లు, స్థిరాస్థి, కారు, వ్యాపారం పెట్టడానికి రుణాలు తీసుకుంటాం. మన ఆర్థిక ప్రణాళిక సక్రమంగా ఉన్నప్పుడు నెలవారీ వాయి దాలు ఇబ్బందులు లేకుండా చెల్లించవచ్చు. కానీ మీరు నెలవారీ వాయిదాలు చెల్లించడానికి కూడా ఇబ్బందులు పడుతూ ఉంటే మాత్రం అప్పుల్లో కూరుకుపోతున్నట్లే. ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోతే అనేక అనర్థాలు జరుగుతాయి. రుణాలు తీసుకునే అవసరం ప్రతి ఒక్కరికీ కలుగుతుంది. అనుకోని అవసరాలు, విలాసాలు, వస్తువుల కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా అప్పు చేస్తాం. అయితే వాటిని చెల్లించడానికి మీరు ఇబ్బందులు పడుతుంటే మాత్రమే ఆలో చించాలి. ఒక అప్పు వాయిదా కట్టడానికి మరో అప్పు చేయడం, స్నేహితుల దగ్గర చేబదులు పుచ్చుకోవడం, వాటిని తీర్చడానికి మరొకరి వద్ద చేయి చాచడం చేస్తుంటే మీరు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నట్టే. ఇవి ప్రారంభంలో పెద్దగా ఇబ్బందులు పెట్టనప్పటికీ, కొంతకాలంగా భారీ నష్టాలకు దారితీస్తాయి. మిమ్మల్ని ఉచ్చులో బిగించేస్తాయి. ముఖ్యంగా అప్పుల ఊబిలో చిక్కుకోవడానికి ప్రధాన అంశాలను తెలు సుకుందాం. విలాసవంతమైన జీవి తానికి చాలా మంది అలవాటు పడుతున్నారు. పక్కవారితో సమానంగా ఉండా లని కోరుకుంటున్నారు. ఇలాంటి వారికి నో కాస్ట్ ఇఎంఐ,రాయితీలు, ఆఫర్లు అంటూ అనేక సంస్థ లు వివిధవస్తువులను అందజేస్తున్నాయి. వాటికి తీసుకున్న తర్వాత నెలవారీ ఇఎంఐలు చెల్లిం చాలి. మీకు ఆదాయం బాగా ఉంటే ఇబ్బంది లేదు. లేకపోతే అప్పులు చేసి చాలా ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ముఖ్యంగా మీ జీతంలో సగం ఈఎంఐలకు చెల్లిస్తుంటే మీరు అప్పుల ఊబిలో పడడానికి సిద్ధంగా ఉన్నారని గుర్తించుకోవాలి. ప్రతి నెలా మనకు కొన్ని ఖర్చులు స్థిరంగా ఉంటా యి. ఇవి మన ఆదాయంలో 50శాతా నికి మించకుండా ఉండాలి. కానీ ఈ ఖర్చు లు 70శాతం ఉన్నాయంటే అప్పులపాల వ్వకతప్పదు. ఎందు కంటే అనుకోకుండా ఆసుపత్రి ఖర్చులు ఎదురైతే అప్పులు చేయాల్సి ఉంటుంది. వాటిని తీర్చడానికి మరిన్ని ఇబ్బందులు పడాలి. వీటికి తోడు మీకు ఇఎంఐలు ఉంటే కష్టమే. మనకు వచ్చే ఆదాయాన్ని ముందుగా స్థిర ఖర్చులకు కేటాయించాలి. ఆ తర్వాత మిగిలిన వాటిని ప్లాన్ చేసుకోవాలి. అయితే స్థిర ఖర్చుల కు కూడా మీరు అప్పు చేస్తున్నారంటే మీ ఆర్థిక పరిస్థితి అస్సలు బాగా లేదని అర్థం. ప్రతి ఒక్కరికీ క్రెడిట్ కార్డుఉంది. దీనిని అత్యవసర సమయంలో ఉపయోగించుకోవాలి. అంతేకానీ విలాసాలకు వాడితే అప్పులపాలవుతాం. బ్యాంకులకు రుణం కోసం చేసుకున్న దరఖాస్తులను తిరస్క రిస్తుంటే మీరు ఆలోచించాలి. దరఖాస్తు దారుడి ఆర్థిక స్తోమతను పరిశీలించిన తర్వాతే బ్యాంకులు రుణం మంజూరు చేస్తాయి. అతడి పాన్,ఆధార్ వివరాలను ఆధారంగా ఇతర రుణా లు, క్రెడిట్ స్కోర్ తదితర వాటిని పరిశీలి స్తాయి.





# ఇపిఎఫ్‌ఒ కొత్త మార్గదర్శకాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** ఇపిఎఫ్ ఖాతాలో మీ పేరు, పుట్టిన తేదీ, ఏదైనా ఇతర వ్యక్తిగత సమాచారం తప్పుగా ఉంటే దాన్ని సరిదిద్దడానికి ఇపిఎఫ్‌ఒ కొత్త మార్గదర్శకాన్ని జారీచేసింది. దీని కింద ఇపిఎఫ్ సభ్యులు డిక్లరేషన్ ఇవ్వడం ద్వారా ఉమ్మడిగా కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే తప్పులను సరిదిద్దడానికి, వారు దానికి సంబంధించిన పత్రాలను జతచేయాలి.

కొత్త సూచనల ప్రకారం, ఇపిఎఫ్‌ఒ ప్రొఫైల్‌లోని మార్పులను చేసుకోవచ్చు. సర్క్యులర్ ప్రకారం, చిన్న మార్పులకోసం ఉమ్మడి డిక్లరేషన్ అభ్యర్థన తో పాటు కనీసం రెండు అవసరమైన పత్రాలను సమర్పించాలి. పెద్ద మార్పు కోసం కనీసం మూడు అవసరమైన పత్రాలను సమర్పించాలి. ప్రొఫైల్ అప్‌డేట్, దిద్దుబాటు కోసం సర్క్యులర్‌లో జారీచేసిన ఎస్‌ఒపి వెర్షన్ 3.0ని ఇపిఎఫ్‌ఒ ఆమోదించింది. ఇందులో సభ్యుల ప్రొఫైల్‌లను అప్‌డేట్ చేయడంలో మరింత జాగ్రత్తగా ఉండాలని, తద్వారా సభ్యుని ఖాతా దుర్వినియోగం కాకుండా చూడాలని ఫీల్డ్ ఆఫీసులను కూడా ఆదేశించారు. ఇపిఎఫ్‌ఒ కొత్త సర్క్యులర్ ప్రకారం, సభ్యుని ప్రొఫైల్‌లో ఆధార్‌కు సంబంధించిన ఏదైనా దిద్దుబాటు ఉంటే, అప్పుడు ఇ-ఆధార్ కార్డ్ సపోర్టింగ్ డాక్యుమెంట్‌గా చెల్లుబాటు అవుతుంది. మీరు యాక్టివ్‌కు లింక్‌చేసిన ఆధార్ కార్డ కాపీని, మొబైల్ నంబర్‌ను కూడా జత చేయవచ్చు. ఇపిఎఫ్‌ఒ ద్వారా కరెక్షన్ ప్రక్రియ నియమాలలో మార్పు వెనక అనేక కారణాలున్నాయి.

# డిపాజిట్ ఖాతాకు నలుగురు నామినీలు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల సమస్యకు చెక్ పెట్టేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఒక్కో డిపాజిట్ ఖాతాకు ఇకపై నలుగురు నామినీలను పెట్టుకునేందుకు అనుమతిం చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. నామినీల సంఖ్యను పెంచడంతో పాటు బ్యాంకింగ్ చట్టాల్లో అనేక మార్పులను ఆమోదించింది. ఈ చర్యతో క్లెయిమ్ చేయని డిపాజిట్ల సంఖ్య తగ్గే అవకాశం ఉందని కేంద్రం భావిస్తోం ది. ప్రస్తుతం బ్యాంకులు సేవింగ్, ఫిక్స్‌డ్ డిపాజిట్ల కోసం ఒక నామినీనే జత చేసేం దుకు అనుమతి ఉంది. కేంద్రం తీసుకు రాబోయే మార్పులతో ఈ సంఖ్య నాలుగు వరకు పెరగనుంది. ప్రస్తు తం కేంద్రం నిర్వహిస్తున్న పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్స్‌కు ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా చేర్చేందుకు వెసులుబాటు ఉంది. కొత్త మార్పులు అమల్లోకి వస్తే యజమాని మరణించిన తర్వాత జాయింట్ ఖాతాదారులకు, వారసులకు డబ్బులు అందించడం సులభంగా మార నుంది. దీనికి సంబంధించి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో త్వరలో బిల్లు ప్రవేశపెట్టను న్నారు. దేశంలో 2024మార్చి నాటికి క్లెయిమ్ చేయని డిపాజిట్లు మొత్తం రూ.78వేల కోట్లకు చేరినట్లు తెలి పారు. ఈ క్రమంలోనే నామినీల సంఖ్యను పెంచాలని కేంద్రం చూస్తోంది. దీంతో పాటు క్లెయిమ్‌చేయని డివిడెండ్‌లు, బాండ్లను కూడా ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ ప్రొటెక్షన్ ఫండ్‌కి చేరేలా బ్యాంకింగ్ చట్టాన్ని సవరించాలని కేంద్రం భావిస్తోంది.



# బంగారంపై పెట్టుబడికి 6 మార్గాలు!




**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** ప్రస్తుత కాలంలో బంగారాన్ని కేవలం నగలు, ఆభరణాలు గా మాత్రమే కాకుండా పెట్టుబడికి మంచి సాధనంగా చూస్తున్నారు. బంగారంపై పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతూ, మంచి ఆదాయవనరుగా మార్చుకుంటున్నారు. ఇటీవల బంగారం ధర తగ్గుముఖం పట్టడంతో ఇటు బంగారం ప్రియులకు, అటు పెట్టుబడిదారులకు మంచి సమయం అంటున్నారు నిపుణు లు. అయితేబంగారంపై పెట్టుబడి పెట్టేం దుకు 6 మార్గాలను సూచిస్తున్నారు. గడ చిన నాలుగైదు రోజుల్లో తులం బంగా రంపై 5నుంచి 6వేల వరకూ తగ్గింది. ఇప్పటికే 24 క్యారెట్ల ధర రూ.70వేల దిగువకు, 22 క్యారెట్ల రేటు రూ.63వేల దరిదాపుల్లోకి వచ్చింది. అయితే ధరలు ఇంకా తగ్గు తాయన్నఅంచనాల మధ్య ఇన్వెస్టర్లు అతిగా వేచి చూసే ధోరణిని అవలం భించవద్దని నిపుణులు సూచిస్తున్నారు. వీలు న్నంత మేర కొనుగోళ్లకు దిగడమే ఉత్తమమన్న అభిప్రాయాలనూ కొందరు వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమం లోనే వివిధ రకాల పెట్టుబడి సాధనాలను పరిశీలించాలని సలహా ఇస్తున్నారు. బంగారంపై పెట్టుబడి పెట్టాలనే కోరిక ఉన్నవారు ఆభరనాల కొనుగోళ్లతోనూ ముందుకెళ్లవ చ్చు. అయితే హాల్‌మార్క్‌తో పాటు తయా రీ, తరుగు, ఇతరత్రా ఖర్చులన్నింటినీ చూసు కొని కొనడం వల్ల లాభాలను పెంచుకోవచ్చు. అయితే నగ డిజైన్‌ను బట్టీ దాని ధర మారుతుందన్న విషయాన్ని మర్చిపోకూడదు. గోల్డ్ కాయిన్స్ కూడా పెట్టుబడికి అనువైనవే. నగల వర్తకు లు, బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు, చివర కు ఇ-కామర్స్ సంస్థలూ అమ్ముతున్నాయి. గోల్డ్ కాయిన్లు, కడ్డీలు 24క్యారెట్, 99.9 స్వచ్ఛతతో ఉంటాయి. అన్ని నాణేలు, కడ్డీలపై బిఐఎస్ ప్రమాణాలతో కూడిన హాల్‌మార్క్ ఉంటుంది. నకిలీ, మోసం, డ్యామేజీకి తావు లేకుండా ట్యాంపర్ ప్రూఫ్ ప్యాకేజింగ్‌తో ఉన్న నాణేలను కొనాలి. అర గ్రాము నుంచి 5 తులాల దాకా బరువున్న నాణేలు దొరుకుతాయి. మీ వీలును బట్టి కొనవచ్చు. అలాగే గత కొన్నేండ్లుగా చాలా మంది జ్యువెల్లర్స్ గోల్డ్ సేవింగ్స్ స్కీములను తెస్తున్నారు.

ప్రతీనెలా కొంత మేర నగదును మీరు సదరు వ్యాపారి వద్ద డిపాజిట్‌చేస్తే, నిర్ణీత కాలపరిమితి తర్వాత దానికి సమాన విలువైన బంగారాన్ని తీసుకోవచ్చు. పేరున్న సంస్థల్లో ఈ స్కీములను పరిశీలించి ఓ నిర్ణయం తీసు కోవచ్చు. గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌నే గోల్డ్ ఇటిఎఫ్ లుగా పిలుస్తున్నారు. ఈ లావాదేవీలు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల్లో ప్రధానంగా జరుగు తాయి. సిప్‌లు, స్టాక్ బ్రోకర్లు, డీమ్యాట్ ఖాతాల ద్వారా ట్రేడింగ్‌కు, పెట్టుబడులకు దిగవచ్చు. కనీసం ఒకగ్రాము పెట్టుబడిగా పెట్టాలి. అలాగే సావరిన్ గోల్డ్ బాండ్లను ప్రభుత్వం జారీ చేస్తుంది. కాబట్టి వీటిని సురక్షిత పెట్టుబడులుగానే పరిగణించవచ్చు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.